సంపుటి:78 సంచిక:08 పుటలు:52

జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు మార్గశిర బహుళ చవితి
08-14 డిసెంబర్ 2025
వెల:₹20/-

సాయిరామ్ నుంచి జైశ్రీరామ్ దాకా..

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

గోవాలో విరాట్ రాముడు

నవంబర్ 28న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గోవా రాష్ట్రం, శ్రీ సంస్థాన్ గోకర్ణ్ పార్తగలి జీవోత్తం మఠంలో ప్రపంచంలోనే అతి ఎత్తైన 77 అడుగుల శ్రీరాముడి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. రామాయణ థీమ్ పార్క్‌ను ప్రారంభించారు. మఠాధిపతి శ్రీమద్ విద్యాధీశ తీర్థ స్వామీ, గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్ర మంత్రి శ్రీపద్ నాయక్, తదితరులు హాజరయ్యారు.

జాగృతి చేదువుదాం.. చేదివిద్దాం..

ఆసక్తి కలిగించే విశ్లేషణలు..
జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు..
స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ
ముందుకు వస్తున్నది.

రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే
గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను
ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

సం.ర చందా మ్యాగ్జిన్ పోస్టు
వెల : రూ.1474/-
https://payit.cc/S32796

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్
(మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి
పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/-
+ మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/-)

విడి ప్రతి
రూ.20/-

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ : 040-2756 1453, 99599 97013

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

హిందూ సమాజం మీద పూర్తి స్థాయి మత యుద్ధాన్ని పున: ప్రారంభించాలని కొందరు ముస్లిం మతోన్మాదులు వెంపర్లాడుతున్నారు. అందుకోసం ఘర్షణ రగిలించాలని తహతహలాడుతున్నారు. భారతదేశంలో మైనారిటీల హక్కులను ప్రభుత్వాలే కాదు, న్యాయవ్యవస్థలు కూడా నిరాకరిస్తున్నాయి, ఎక్కడ అణచివేత ఉంటుందో అక్కడ జిహాద్ ఉంటుందని జమాయిత్ ఉలేమా ఇ హింద్ అధ్యక్షుడు మహమూద్ మదానీ తాజాగా పేలడం ఆ తహతహలో భాగమే. ఈ డిసెంబర్ 6వ తేదీన పశ్చిమ బెంగాల్‌లో బాబ్రీ మసీదు పునర్నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని తృణమూల్ కాంగ్రెస్ శాసనసభ్యుడు హుమాయూన్ కబీర్ ప్రకటించడమూ అలాంటి ఉన్మాదమే. బుజ్జగింపు రాజకీయాలకు గండి పడడం, బుజ్జగింపుతోనే సొమ్ము చేసుకుంటున్న రాజకీయ దుకాణాలు వెలవెలబోవడం, హిందూ చైతన్యం అనే పరిణామాలను, ఆ క్రమాన్ని సక్రమంగా అర్థం చేసుకోలేక ఇలాంటి తల తిరుగుడు ప్రకటనలకు, చర్యలకు కొందరు తెగబడుతున్నారు.

జమాయిత్ ఉలేమా దేశంలో అత్యధిక ముస్లింలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. అలాంటి సంస్థ అధ్యక్షుడు మదానీ ఇలా ప్రభుత్వం మీద, సుప్రీంకోర్టు మీద కూడా విజ్ఞత మరచి విషం చిమ్మారు. బాబ్రీ మసీదు, తలాక్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పులను విమర్శించారు. భారత రాజ్యాంగం మైనారిటీలకు ఇచ్చిన హక్కులను ఉల్లంఘించే విధంగా తీర్పులు ఉంటున్నాయని తేల్చేశారు. రాజ్యాంగాన్ని రక్షిస్తేనే సుప్రీంకోర్టును 'సుప్రీం' అనాలే తప్ప, ఆ అర్హత కోల్పోయినపుడు ఎందుకు అనాలని కుతర్కించారు. పెద్ద సర్వే చేసినట్టు ఆయన చాలా ధీమాగా కొన్ని గణాంకాలు పరిచారు. దేశంలో ముస్లింలకు మద్దతుగా నిలిచేవారు 10 శాతం ఉన్నారట. 30 శాతం వ్యతిరేకులట. కానీ 60 శాతం నిశ్శబ్దంగా ఉన్నారట. వీరితోనే ముస్లింలు తమ గోడు వెళ్లబోసుకోవచ్చునట. ఇక ఈ 60 శాతం కూడా ముస్లింల క్షోభను వినకుంటే దేశానికి పెనుముప్పు తప్పదని జోస్యం పేరుతో బెదిరింపునకు పాల్పడ్డారు. జిహాద్ నిజరూపం వెల్లడిస్తే ఆయన ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. అసలు జిహాద్ అంటేనే పరమ పవిత్రమైనదని అర్థమనీ, కానీ మీడియా, ప్రభుత్వం దానికి విపరీతార్థాలు తీశాయనీ చెప్పి నిఖిల జగతినీ నిబిడాశ్చర్యంలో ముంచెత్తారు. మదానీ

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు మార్గశిర బహుళ చవితి

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

సాయిరామ్ నుంచి జైశ్రీరామ్ దాకా
10 రోజుల ప్రబోధ యాత్ర

ధారావాహిక నవల

13 గణపతిదేవుడు

- మత్తి భానుమూర్తి

20లో

పర్యాటకం

శ్రీలంకకు 'రామాయణ' యాత్ర

32లో

జాగృతి

సంపాదకీయం

దృష్టిలో ఇదంతా అణచివేత. కాబట్టి ఎక్కడ అణచివేత ఉందునో అక్కడ జిహాద్ ఉండును అని సూత్రీకరించారు ఈ మతపెద్ద. మధ్యయుగాల వ్యూహాలతో, మతోన్మాదంతో మదానీ వంటి వారు హిందువుల మీద యుద్ధానికి ఉవ్విళ్లూరుతున్నారనీ, కాలు దువ్వుతున్నారనీ అనడానికి వందేమాతరం మీద, దానిని గౌరవించే సాటి ముస్లింల మీద మదానీ విసుర్లే నిదర్శనం. జాతీయ గీతాలాపనకు మృతప్రాయంగా మారిన ఒక సమూహం లొంగిపోయిందని ఆయన ఉవాచ. తాము, అంటే వందేమాతర గీతాన్ని వ్యతిరేకించే మూక, సజీవంగా ఉన్నారట. కాబట్టి ఏ పరిణామాలు ఎదురైనా ఎదుర్కొంటారట.

పాత యుద్ధం, కొత్తగా..

ఒకప్పుడు భారత్‌లో నిస్సహాయ హిందూ సమాజం మీద జిహాద్ జరిగింది. మరచిపోవద్దు, జిహాద్ భారతీయ ఆత్మను గాయపరిచిన ఆయుధం. బానిస వంశీయులు, మొగలులు చెలరేగిపోయిన కాలంలో వారి 'ముస్లిం సేన' సాగించింది అదే. కాబట్టి మీడియా, ప్రభుత్వం జిహాద్‌కు విపరీతార్థాలు కల్పించాయనడం, అణచివేతకు జిహాద్ ఓ జవాబు అని భాష్యం వినిపించడం ఓ దగా. బాధితులను ఇంకా వంచించాలన్న తెంపరితనం. మైనారిటీలనూ, మెజారిటీలనూ శాశ్వతంగా చేరువ కాకుండా ఉంచాలన్న దుర్బుద్ధి. బాబర్, ఔరంగజేబ్ స్పష్టమైన ఉద్దేశంతోనే జిహాద్ సాగించి, చరిత్రను రక్తపంకిలం చేశారు. ఆ నిర్వాకం ముస్లిం సేన ఘనతేనని బాబర్ నామా వంటి రచనలు ఎలుగెత్తిన సంగతి మదానీ స్థాయి మతపెద్దకి తెలియనిది కాదు. ముస్లింలంతా ఉగ్రవాదులు కాదు. కానీ ఎక్కడ ఉగ్రవాద ఘటన జరిగినా దాని వెనుక ముస్లింలు మాత్రమే ఉంటున్నారు. పాకిస్తాన్ పేరు ఉంటుంది. హైదరాబాద్ పాత నగరం జాడ ఉంటుంది. ముస్లిం మతోన్మాదం కొత్తగా సంతరించుకుంటున్న వెర్రితలలు గురించి చెప్పిన ఎర్రకోట పేలుడు ప్రపంచాన్ని నివ్వెరపరిచిన విషయం మదానీకి తెలియనిదా? ఒక వైద్య విశ్వవిద్యాలయాన్ని ఉగ్రవాదుల తయారీ కేంద్రంగా మార్చిన సంగతి ప్రపంచానికే వెల్లడైతే, మదానీ చెవిన పడదా? ఇక కశ్మీరీ ఉగ్రవాదులకు ప్రీతిపాత్రమైన నినాదమూ అదే, జిహాద్.

అసలే పశ్చిమ బెంగాల్, ఆపై తృణమూల్ ఎమ్మెల్యే. మతోన్మాదం సహజ లక్షణం కదా! డిసెంబర్ 6వ తేదీన ముర్షిదాబాద్ జిల్లా, బెల్దంగాలో బాబ్రీ మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నట్టు హుమాయూన్ కబీర్ అనే టీఎంసీ ఎమ్మెల్యే ప్రకటించారు. దీనికి దేశం నలుమూలలలోని ముస్లిం నేతలను పోగు చేసే పని పెట్టుకున్నారు కూడా. అయోధ్యలో కూలిన మసీదుకు అక్కడ పునర్జన్మనిస్తారట.

దీని వెనుక మమతా బెనర్జీ ఉన్నారన్న బీజేపీ విమర్శ అక్షరసత్యం. కానీ కాంగ్రెస్ నీళ్లు నమలకుండా ఖండించే ముచ్చటే రాదు, ఉండదు. మసీదు లేదా గుడి ఎవరైనా కట్టుకోవచ్చు. కానీ..కానీ ఎన్నికల ముందు ఇలా మసీదు కట్టడం కొద్దిగా బాగా లేదు అని సన్నాయి నొక్కులు నొక్కారు ఆ రాష్ట్ర కాంగ్రెస్ నేత అధీర్ రంజన్. నిజమేమిటి? వ్యక్తి పేరుతో మసీదు ఇస్లాంకు విరుద్ధం. ఆ పేరైనా ఎవరిది? మధ్య యుగాలనాటి విదేశీ దురాక్రమణ దారుడుది, రక్తపిపాసిది, మతోన్మాదిది. అతడి పేరిట 21వ శతాబ్దంలో ఈ నేల మీద మళ్లీ మసీదు నిర్మించడమంటే దేశాన్నీ, మెజారిటీ ప్రజలను ఘోరంగా అవమానించడం కాదా? అయోధ్యలో కొత్త మసీదు కోసం సుప్రీం తీర్పుతో కేటాయించిన స్థలం వదిలేసి బాంగ్లా సరిహద్దులలో ఈ మసీదు నిర్మాణమేమిటి? అయోధ్యలో బాబ్రీ కూలాక, మూడు దశాబ్దాల తరువాత, అసెంబ్లీ ఎన్నికల వేళ వేస్తున్న ఈ కుప్పిగంతులకు అర్థం ఏమిటి? మతోన్మాదులు కొత్తగా పాత యుద్ధం ఆరంభిస్తున్నారనే. కానీ పునరుజ్జీవనం పొందిన జాతి జిహాద్‌ను కొనసాగిస్తే సహించదని తెలుసుకోవాలి. ★

38లో

కథ

ఎవ్వనిచే జనించు..

- డా. కనుపూరు శ్రీనివాసులు రెడ్డి



రాజ్యాంగ విలువలు తెలిపే సంవిధాన్ దివస్ (జాతీయం) - 12
మూడు ఆర్థిక మండళ్లుగా రాష్ట్ర 'విజన్' (తెలంగాణ) - 14
రాష్ట్రంలో పాలనా సంస్కరణలు.. కొత్త జిల్లాలు (ఆంధ్రప్రదేశ్) - 16
'సర్' ను చూసి వణుకుతున్న కాంగ్రెస్ అండ్ కో (చర్చ) - 18
అస్సాంలో బహుభార్యాత్వం నిషేధం (జాతీయం-1) - 26
కవనకారిణి (మహిళ) - 28
సింహాసన ద్వాత్రింశిక.. (గళమెత్తిన గతం) - 30
దేశ పరివర్తనలో ఆర్ఎస్ఎస్ కీలకం (ఆర్ఎస్ఎస్-100) - 36
మహిళా ఐపీఎల్ వేలంలో రికార్డుల మోత...! (క్రీడ) - 43
కుడి ఎడమైన 'ఆంధ్ర కింగ్ తాలూకా' (సినిమా) - 50

పుట్టపర్తిలో..

నవంబర్ 19, పుట్టపర్తి

సత్యసాయిబాబా ఆధ్యాత్మిక ఆవాసంగా మారిన ఆంధ్రప్రదేశ్‌లో పుట్టపర్తి గ్రామం ప్రశాంత నిలయమైంది. సత్యం, ధర్మం, ప్రేమ, అహింస, సేవలే జీవనధారగా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిలో ఆధ్యాత్మిక భావనతో పాటుగా తోటివారి పట్ల సేవా భావాన్ని నెలకొల్పింది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు మంచినీళ్ల నుంచి ఉన్నతమైన చదువులను అందించడం, ఉచితంగా వైద్యం అందించడం వరకు వరకు సేవా కార్యక్రమాల్లో అంత ర్జాతీయ సమాజానికి ఒక నమూనాగా నిలిచింది. ఏప్రిల్ 24, 2011 యావత్ భక్తజన కోటిని విషాదంలో ముంచుతూ సత్యసాయిబాబా శివైక్యం చెందారు. అప్పటిదాకా వారి సుభాషితాలతో మానవత్వాన్ని మహోన్నత స్థానంలో నిలిపిన

సాయిరామ్ నుంచి 10 రోజుల

నవంబర్ మాసం భారత్‌కు అన్ని విధాలుగా కలిసి వచ్చిన మాసం. ముఖ్యంగా భారతీయ క్రీడారంగం వేర్వేరు క్రీడల్లో పతకాలు పంట పండించింది. కప్పులను సాధించింది. 2030లో కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని భారత్ ఇదే నెలలో దక్కించుకుంది. శాస్త్ర, సాంకేతిక రంగాల విషయానికి వస్తే.. ప్రతిభావంతులైన కొందరు యువకులు పూణేలో అంగారక గ్రహంలో ఎలాంటి వాతావరణ పరిస్థితులు ఉంటాయో అలాంటి పరిస్థితిని కృత్రిమంగా సృష్టించి అలాంటి ఒక వాతావరణంలో డ్రోన్లు ఎగురవేయడానికి ప్రయత్నించి చాలావరకు సఫలీకృతులయ్యారు. ఇదే మాసం చివరి ఆదివారం నాడు రేడియోలో ప్రసారమైన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ నుంచి ప్రశంసలందుకున్నారు. ఇది నాణేనికి ఒకవైపు అనుకుంటే ఇలా క్రీడాకారులను, శాస్త్ర, సాంకేతిక రంగ నిపుణులను స్వయంగా కొనియాడిన ప్రధాని నవంబర్ నాణేనికి మరోవైపున అన్నట్టుగా మన భారతీయ పరంపరను, సామాజిక, రాజకీయ, తాత్వికతను ఆధునిక జాతీయవాద దృక్పథానికి అద్దుతున్నట్టు కనిపించారు. పుట్టపర్తి నుంచి గోవా (అయోధ్య, ఉడుపి సహా) దాకా తన చేతల ద్వారా, ప్రసంగాల ద్వారా ఆయన పంచిన సామాజిక, ఆధ్యాత్మిక, సేవాతత్పరతా సుగంధాలు భావితరాలకు ప్రబోధాలై, మార్గదర్శకాలై నవభారత నిర్మాణంలో స్వదేశీ భావనకు కొత్త కోణాలను సంతరింప చేస్తున్నాయి. నవంబర్ 19న మొదలుపెట్టి నవంబర్ 28 వరకు సాయిరామ్ నుంచి జైశ్రీరామ్ దాకా ప్రధాని నరేంద్ర మోదీ సాగించిన 10 రోజుల ప్రబోధయాత్ర భారతీయ చరిత్రలో మహోన్నతమైన సందర్భంగా నిలిచిపోతుంది. ఆధ్యాత్మికత నుంచి అణ్వాయుధం దాకా జాతిని ముఖ్యంగా జెన్ జెడ్ అని పిలుచుకుంటున్న దేశ జనాభాలో సింహభాగంగా ఉన్న యువతను చైతన్యపరచడంలో గతంలో ఏ ప్రధాని పూనుకొనని కార్యాచరణను మోదీ నిర్విఘ్నంగా పూర్తి చేశారు. ఆయన కార్యాచరణ అతి త్వరలో ఫలవంతం అవుతుందనేందుకు ప్రధాని చేపట్టిన యాత్రకు ఆబాలగోపాలం స్పందించిన తీరు ప్రబలమైన సాక్ష్యంగా మిగిలింది. ఆధ్యాత్మిక ఐక్యత జాతీయ ఐక్యతకు అంతస్సూత్రమన్న వాస్తవాన్ని జాతికి ఆయన గుర్తు చేస్తున్నారు.

> "సత్యసాయిబాబా సంస్థలు వాటి కార్యకలాపాల ద్వారా ఆధ్యాత్మికత, సేవ వేరు కాదని, ఒకే సత్యానికి చెందిన వేర్వేరు వ్యక్తీకరణలు అని నిరూపిస్తున్నాయి. బాబా మన మధ్య భౌతికంగా లేకపోయినప్పటికీ వారు స్థాపించిన సంస్థల సేవా కార్యకలాపాలు నానాటికి ప్రవర్థమానమవుతుండటం దీనికి నిదర్శనం"

ప్రశాంతి నిలయం మూగబోయింది. ఆ తర్వాత 14 సంవత్సరాలకు సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవంలో ఆయన నడయాడిన ఆ పవిత్ర భూమిలో అదే తరహాలో ప్రజలను చైతన్యపరిచే సరికొత్త గళం వినిపించింది. అయితే ఈసారి బాబా తరహాలో మంచి విషయాలను చెప్పింది ఏ ఆధ్యాత్మికవేత్తో, సామాజికవేత్తనో, సమాజసేవకుడో కాదు. ఆ పాత్రను పోషించింది ప్రధాని నరేంద్ర మోదీ. ఆయన పలుకులతో ప్రశాంతి నిలయం పులకరించింది. విద్యార్థుల నుంచి సాధారణ భక్తుల వరకు వేలాదిగా ప్రజలు మోదీ ప్రసంగాన్ని ఆసాంతం ఆలకించారు. సాయిరామ్ అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన

ప్రధాని మానవ జీవితంలో సేవను అత్యున్నత స్థానంలో ఉంచారంటూ సత్యసాయిబాబాను స్మరించుకున్నారు. దశాబ్దాల కాలంగా ప్రజా జీవితంలో ఉన్న ప్రధానికి ప్రసంగాలు చేయడం కొత్తేమీ కాదు. కానీ పుట్టపర్తిలో వినిపించిన ఆయన వాణి ఆధునిక మానవుల్లో మానవసేవే మాధవ సేవ అన్న అనాదికాలపు నానుడిని శాశ్వతం చేసింది.

నవంబర్ 25, అయోధ్య

అయోధ్యలో తెలతెలవారుతోంది. సరయూ నదీ ప్రవాహపు గలగలల సవ్వడికి స్వరాన్ని అందిస్తున్నట్టుగా శ్రీరాముడిని నగరానికి తిరిగి స్వాగతించే గానంతో మహా నగరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సూర్యుడి తొలి కిరణాలు మందిర శిఖరాన్ని దేదీప్యమానం చేస్తున్నాయి. అక్కడే సాధారణమైన వస్త్రధారణలో నిలబడి ఉన్నారు

గోపాల్..

జైశ్రీరామ్ దాకా ప్రబోధ యాత్ర

"2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందాలంటే, సమాజం శక్తిమంతం కావాలంటే, మనలోని "రాముడిని" మేల్కొల్పాలి. మనలో రాముడిని స్థాపించాలి. దీనికి సంబంధించిన ఇలాంటి ఒక సంకల్పం తీసుకోవడానికి ఈ రోజును మించిన మంచి రోజు ఇంకేమి ఉంటుంది?"

ప్రధాని నరేంద్ర మోదీ. ఆయన కన్నుల్లో భారత జాతిని సమున్నత స్థానంలో ఉంచే సంకల్పం కనిపిస్తోంది. ఆయన చేతుల్లో 22 అడుగుల పొడవైన కాషాయ రంగు ధర్మధ్వజం ఉంది. సూర్యుడు, ఓంకారం, కోవిదార్ వృక్షం చిహ్నాలుగా కలిగి ఉంది. ఆ చిహ్నాలు రామచంద్రుడు ఆచరించిన న్యాయం, సత్యం, త్యాగానికి ప్రతీకలు. ధర్మధ్వజం గాలిలో రెపరెపలాడిన క్షణాన కోట్లాదిగా హిందూ బంధువుల హృదయాలు భక్తి భావనతో పులకించిపోయాయి. ఇది ఒక ఉత్సవం కాదు. బానిసత్వపు శృంఖలాలను ఛేదించిన ఒక మహోన్నతమైన, చరిత్రాత్మకమైన ఘట్టం. ఆ సమయంలో ప్రధాని మోదీ అత్యంత శాంతిపూర్వకమైన స్వరంతో ప్రసంగిస్తున్నప్పటికీ ఆయన మాటల్లో గర్జనలు వినపడుతున్నాయి. ఆకాశవీధిలో సమున్నతంగా కనిపిస్తున్న ధర్మధ్వజం దశాబ్దాలనాటి గాయాలను మాయం చేసింది. శతాబ్దాలుగా భారత్ అలవాటు చేసుకున్న బానిస మనస్తత్వాన్ని వచ్చే పదేళ్ల కాలంలో రూపుమాపాలనే వజ్ర సంకల్పాన్ని భారతీయులకు అందించింది. ఈ సంకల్పం కేవలం కాగితాలకు పరిమితమయ్యేది కాదు. అది ప్రతీ భారతీయుడి జీవన పర్యంతం చేసుకున్న లక్ష్యం. రామ మందిరం నెలకొన్న అయోధ్యా నగరం 45 కోట్ల మందికిపైగా భక్తజనుల పాదముద్రలతో నిండిన ఒక ఆధ్యాత్మిక ఉద్యమం. శ్రీరాముడు కేవలం మందిరంలో మాత్రమే కాదు ప్రతీ ఒక్కరి హృదయంలో కొలువై ఉన్నాడు.

బానిస మనస్తత్వం అంటే 1835లో లార్డ్ మెకాలే విద్యావిధానం పేరుతో భారతీయులకు నిర్బంధంగా అందించిన కంటికి కనిపించని గరళం. మన సంస్కృతీ సంప్రదాయాలను మనకు దూరం చేయాలి. మెకాలే విద్యావిధానం అంతిమ లక్ష్యం పాశ్చాత్య ఆలోచనా విధానానికి మనల్ని బానిసలను చేయడం. ఆ గరళం నేటికీ మన నరనరాన ప్రవహిస్తోంది. దాని కారణంగా మన సొంత భాషను

చిన్నచూపు చూస్తాం. పాశ్చాత్య సంస్కృతిని ఎంతో గొప్పదిగా భావిస్తాం. శ్రీరాముడిని కేవలం ఒక కావ్యంలో, కథలో పాత్రగా చూస్తాం. ఈ బానిసత్వ మనస్తత్వమే చాలా సంవత్సరాలుగా రామతత్వాన్ని దూరం చేసింది. రాముడు నిలువెత్తు విలువలకు ప్రతిరూపం. రాజు రాముడి నుండి రామేశ్వరం భక్త రాముడి వరకు, శబరి రాముడి నుండి మిథిలా అతిథి రాముడి వరకు, రాముడు భారతదేశంలోని ప్రతి ఇంట్లో, ప్రతి భారతీయుడి హృదయంలో, భారతదేశం లోని ప్రతి కణంలో ఉన్నాడు. కానీ బానిసత్వ మనస్తత్వం ఎంతగా ప్రబలిందంటే రాముడిని కూడా ఊహాత్మకంగా ప్రకటించడం ప్రారంభించారు. రాముడు కేవలం ఒక వ్యక్తి కాదు. రాముడు ఒక విలువ, గౌరవం, ఒక దిశ. 2047 నాటికి భారత దేశం అభివృద్ధి చెందాలంటే, సమాజం శక్తివంతం కావాలంటే, మనలోని "రాముడిని" మేల్కొల్పాలి. మనలో రాముడిని స్థాపించాలి. దీనికి సంబంధించిన ఇలాంటి ఒక సంకల్పం తీసుకోవడానికి ఈ రోజును మించిన మంచిరోజు ఇంకేమి ఉంటుంది? ప్రధాని ప్రబోధం ప్రతీ ఒక్కర్నీ సంకల్ప సిద్ధికి ఉపకరణంగా మారుస్తుంది.

ధ్వజారోహణంలో వేద జాతీయ గీతం

ధర్మధ్వజాన్ని ఆవిష్కరించినప్పుడు వినిపించిన మంత్రాన్ని వేద జాతీయ గీతంగా అభివర్ణిస్తారు. ఈ పవిత్ర శ్లోకం శుక్ల యజుర్వేదం (మంత్రం 22) లోని 22వ అధ్యాయం నుండి వచ్చింది. ఇది ఒక దేశం, దాని ప్రజల శ్రేయస్సు, సంక్షేమం, శక్తి కోసం చేసే ప్రార్థనగా పేర్కొంటారు.

దీని ప్రాధాన్యం వివరిస్తూ పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ధర్మధ్వజాన్ని ఆవిష్కరిస్తున్నప్పుడు వినిపించిన మంత్రం వైదిక రాష్ట్రగీతం– వేద జాతీయగీతం. ఇది శుక్ల యజుర్వేదం నుండి వచ్చింది. ఈ ప్రాచీన నాగరికతకు ఎల్లప్పుడూ రాష్ట్ర భావన ఉందని– మనది బ్రిటిష్ వారు సృష్టించిన ఇటీవలి పాతకాలపు కృత్రిమ రాజకీయ వ్యవస్థ కాదని ఇది మరోసారి మనకు గుర్తు చేస్తుంది" అని అందులో ఆయన పేర్కొన్నారు.

వేద జాతీయ గీతం అర్థం, ప్రాముఖ్యం

వేద జాతీయగీతం అనేది సామూహిక ఆధ్యాత్మిక, సామాజిక శ్రేయస్సు కోసం ఆశీర్వాదా లను కోరే సంప్రదాయ వేద శ్లోకం. ఇది సమాజం లోని భిన్న వర్గాలను ఈ విధంగా ప్రస్తావిస్తుంది:

విజ్ఞులైన పండితులు: వేదాలలో ప్రావీణ్యం ఉన్న పండితులు, దైవిక జ్ఞానం కలిగినవారు ఉండాలి.

శక్తిమంతమైన పాలకులు: నాయకులు ధైర్య వంతులు, నైపుణ్యం కలిగినవారు, న్యాయవంతులు కావాలి.

శ్రేయస్సు: ఆవులు సమృద్ధిగా పాలు ఇస్తాయి, ఎద్దులు భారీ భారాన్ని సమర్థవంతంగా మోస్తాయి. గుర్రాలు వేగంగా పరుగులు తీయాలి.

నవంబర్ 25, కురుక్షేత్ర

కురుక్షేత్ర సమరాంగణాన పార్థుడి రథసారథిగా శ్రీకృష్ణుడు పాంచజన్యం పూరిస్తే అతిరథ, మహారథులతో కూడిన కౌరవ సైన్యం కలవరపడి పోయింది. అలాంటి ఒక శంఖారావం కౌరవులు నేలమట్టం కావడానికి, పాండవులు పాలకులు కావడానికి దారి చూపింది. ఇదే కురుక్షేత్రంలో వైరిపక్షాన ఉన్న అయిన వారిని చంపలేను అంటూ నిర్బలుడైన పాండవ మధ్యముడిని ధీరుడిని చేయడానికి పురిగొల్పిన గీతను శ్రీకృష్ణుడు బోధించాడు. యావత్ మానవాళికి

కురుక్షేత్రలో..

"ఈ పవిత్ర స్థలంలోనే శ్రీకృష్ణుడు సత్యం, న్యాయం రక్షణను అత్యున్నత కర్తవ్యంగా ప్రకటించాడు. సత్య మార్గంలో, కర్తవ్య నిర్వహణలో అమరులు కావడానికి మించిన ఉత్తమమైన పని మానవులకు మరొకటి ఉండదు"

మహత్తరమైన మానవ వికాస బోధనలను ప్రపంచానికి అందించాడు. అలాంటి ఒక చోటును ప్రధాని మోదీ తన ప్రబోధయాత్రలో భాగం చేసుకున్నారు. శ్రీకృష్ణుని పవిత్ర శంఖం గౌరవార్థం కొత్తగా నిర్మించిన 'పాంచజన్య' స్మారకాన్ని ప్రారంభించారు. మహాభారత అనుభవ కేంద్రాన్ని సందర్శించారు. శ్రీమద్ భగవద్గీత దివ్య ఆవిష్కరణతో ముడిపడిన బ్రహ్మ సరోవర్‌ను దర్శించుకున్నారు. పూజలు నిర్వహించారు. ఈ పవిత్ర స్థలంలోనే శ్రీకృష్ణుడు సత్యం, న్యాయం, రక్షణను అత్యున్నత కర్తవ్యంగా ప్రకటించాడు. సత్యమార్గంలో, కర్తవ్య నిర్వహణలో అమరులు కావడానికి మించిన ఉత్తమమైన పని మానవులకు మరొకటి ఉండదని మోదీ చెప్పారు.

నవంబర్ 28, ఉడుపి

ప్రధాని మోదీ భగవద్గీత ఉద్భవించిన కురుక్షేత్రాన్ని సందర్శించిన మూడు రోజులకు ఉడుపిలో శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించుకున్నారు. మఠమంతా కలియదిరిగారు. మూలవిరాట్టును పూజించుకున్నారు. చిన్నారులు, పురుషులు, మహిళలు, పండితులు, పామరులు ఇలా అన్ని వర్గాలకు చెందిన వారితో కలిసి లక్ష గళ భగవద్గీత పారాయణంలో పాలుపంచుకున్నారు. గీతలో చివరి 10 శ్లోకాలను పఠించారు. పుట్టపర్తిలో సేవ గొప్పదనాన్ని, అయోధ్యలో మనలో రాముడ్ని మేల్కొల్పాలని, కురుక్షేత్రంలో సత్యమార్గంలో, కర్తవ్య నిర్వహణను మించిన మోక్షం మానవులకు ఏమి ఉంటుందని ప్రబోధించిన ప్రధాని మోదీకి ఉడుపిలో లక్ష మందితో కూడిన శ్రీకృష్ణ భక్త జనసందోహాన్ని చూసేసరికి వారితో యావత్ విశ్వం సంక్షేమానికి పనికి వచ్చే తొమ్మిది సంకల్పాలు చేయించాలనే సత్ సంకల్పం కలిగింది. ఆయన మాటల్లో చెప్పాలంటే..

మన మొదటి సంకల్పం నీటిని సంరక్షించడం, నదులను కాపాడటం. మన రెండవ సంకల్పం చెట్లను నాటడం. 'మాకే నామ్ ఏక్ పేడ్' ('తల్లి పేరు మీద ఒకే చెట్టు' అనే కార్యక్రమం దేశవ్యాప్తంగా ఊపందుకుంటోంది. అన్ని మతాల బలం ఈ కార్యక్రమంలో చేరితే, దాని ప్రభావం మరింత విస్తృతంగా ఉంటుంది. మూడవ సంకల్పం దేశంలో కనీసం ఒక పేదవాడి జీవితాన్ని మెరుగుపరచడానికి ప్రయత్నించాలి. నాల్గవ సంకల్పం స్వదేశీ ఆలోచనగా ఉండాలి. బాధ్యతాయుతమైన పౌరులుగా, మన మందరం స్వదేశీని స్వీకరించాలి. నేడు భారతదేశం ఆత్మనిర్భర్ భారత్, స్వదేశీ మంత్రంపై ముందుకు సాగుతోంది. మన ఆర్థిక వ్యవస్థలు, మన పరిశ్రమ, మన సాంకేతికత, అన్నీ తమ సొంత కాళ్లపై దృఢంగా నిలబడి ఉండాలి. కాబట్టి, మనం బిగ్గరగా వోకల్ ఫర్ లోకల్. వోకల్ ఫర్ లోకల్. వోకల్ ఫర్ లోకల్. వోకల్ ఫర్ లోకల్ అని చెప్పాలి

ఐదవ సంకల్పంగా, మనం సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఆరవ సంకల్పం ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం, చిరు ధాన్యాలు పండించడం, మన ఆహారంలో నూనె పరిమాణాన్ని తగ్గించడం. మన ఏడవ సంకల్పం ఏమిటంటే, యోగాను జీవితంలో భాగం చేసుకో వాలి. ఎనిమిదవ సంకల్పంలో భాగంగా పూర్వ గ్రంథాల రాతప్రతుల సంరక్షణలో సహకరించండి. మన దేశంలోని పురాతన జ్ఞానం చాలావరకు రాతప్రతులలో దాగి ఉంది. ఈ జ్ఞానాన్ని కాపాడు కోవడానికి, కేంద్ర ప్రభుత్వం జ్ఞాన భారతం మిషన్‌పై పనిచేస్తోంది. మీ మద్దతు ఈ అమూల్యమైన వారసత్వాన్ని కాపాడటానికి సహాయపడుతుంది. దేశంలోని మన వారసత్వానికి సంబంధించిన కనీసం 25 ప్రదేశాలను


ఉడుపిలో..

"ఎర్రకోట నుండి శ్రీ కృష్ణుడి కరుణ సందేశాన్ని తెలియజేస్తాము. అదే ప్రాకారాల నుండి, మేము "మిషన్ సుదర్శన్ చక్ర" ప్రకటిస్తాము. మిషన్ సుదర్శన్ చక్ర అంటే దేశంలోని కీలక ప్రదేశాలు, పారిశ్రామిక, ప్రభుత్వ రంగాల చుట్టూ శత్రువు చొచ్చుకుపోలేని భద్రతా గోడను నిర్మించడం. శత్రువు ధైర్యం చేస్తే, మన సుదర్శన చక్రం వారిని నాశనం చేస్తుంది."

సందర్శిస్తాము అనే విషయాన్ని తొమ్మిదవ సంకల్పంగా చేసుకోవాలి.

నవంబర్ 28, గోవా

సూర్యుడు, సముద్రం, ఇసుక, రాత్రి జీవితం ఆకర్షణగా విలసిల్లుతున్న గోవాలో 77 అడుగుల శ్రీరాముడి కాంస్య విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. ఇది చాలా మందికి అసాధారణంగా అనిపించవచ్చు, కానీ గోవాలోని రాముడి విగ్రహం శతాబ్దాల ద్వైత వైష్ణవ ధర్మం, 550 సంవత్సరాల పార్తగలి మఠం వారసత్వంలో పాతుకుపోయింది. ప్రధానమంత్రి చెప్పినట్లుగా, ఈ విగ్రహం విశ్వాసం, సాంస్కృతిక మార్పునకు చిహ్నం.

గోవా సాధారణంగా సూర్యకాంతితో నిండిన బీచ్‌లు, ట్రాన్స్‌క్లబ్‌లు, పోర్చుగీస్ విల్లాలు, ఫెని, నైట్ లైఫ్, ఎప్పుడైనా పార్టీ చేసుకునే స్ఫూర్తితో ముడిపడి ఉంటుంది. ప్రపంచంలోనే ఎత్తైన రాముడి విగ్రహం కేవలం రాష్ట్రంలో బైట వ్యక్తులకు మాత్రమే ముడిపడి ఉంటుందని చాలామంది అపోహపడ్డారు. అందుకనే దక్షిణ గోవాలోని పార్తగలిలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగలి జీవోత్తం మఠంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 77 అడుగుల భారీ రాముడి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించినప్పుడు చాలా మంది ఆశ్చర్యపోయారు.

గోవాను దాని పోర్చుగీస్ గతంతో, బలమైన క్రైస్తవ ప్రభావంతో ముడిపెట్టే చాలామందికి, రాష్ట్రంలోని ఎత్తైన రాముడి విగ్రహం ఇది ఎలా జరిగింది ఇక్కడే ఎందుకు జరిగింది? అనే స్పష్టమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నారు.

దీనికి సమాధానం గోవా ఆధ్యాత్మిక చరిత్రలో ఉంది. ఇది దాని వలస పాలనకు ముందు నుండి శతాబ్దాల మతపరమైన, సాంస్కృతిక సంక్షోభాన్ని ఎదుర్కొంది.

శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగలి జీవోత్తమ మఠం ఇది భారతదేశంలోని పురాతన, ప్రముఖ ద్వైత వైష్ణవ మఠాలలో ఒకటి. ఈ విగ్రహావిష్కరణ వేదుక గౌడ సారస్వత బ్రాహ్మణ సమాజానికి చెందినది. శతాబ్దాలుగా వైష్ణవ ఆధ్యాత్మికతకు కేంద్రంగా ఈ మఠానికి ఒక మైలురాయిగా నిలిచింది. ప్రధాని మోదీ విగ్రహంతో పాటు రామాయణ థీమ్ పార్క్‌ను ప్రారంభించారు, ప్రత్యేక పోస్టల్ స్టాంపు, స్మారక నాణెంను విడుదల చేశారు. ఆయన 15,000 మందికి పైగా హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు, భారతదేశంలోని పశ్చిమ కొంకణ్ తీరంలో హిందూ సంప్రదాయాలను పరిరక్షించడంలో మఠం గొప్ప పాత్రను ప్రధానంగా ప్రస్తావించారు. గోవా దేవాలయాలు, స్థానిక సంప్రదాయాలు విధ్వంసాన్ని ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయని సభికులకు గుర్తు చేశారు.

ఐక్యతా (గుజరాత్) విగ్రహాన్ని రూపొందించడంలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ శిల్పి రామ్ వి సుతార్ రూపొందించిన ఈ విగ్రహాన్ని ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రాముడి విగ్రహంగా ప్రదర్శించారు. దీనిని ఐక్యత, భక్తి, భారతదేశ సాంస్కృతిక కొనసాగింపునకు చిహ్నంగా మోదీ అభివర్ణించారు.

ద్వైత వైష్ణవులకు గోవా కీలకం

పైకి చూస్తే, గోవా రాముడి ఎత్తైన విగ్రహం కోసం అసంభవమైన ప్రదేశంగా అనిపించవచ్చు. కానీ గౌడ సారస్వత బ్రాహ్మణ సమాజం, ద్వైత వైష్ణవులకు, గోవా ఎల్లప్పుడూ ఆధ్యాత్మిక కేంద్రంగా ఉంది.

ద్వైత వైష్ణవం అనేది 13వ శతాబ్దపు ఆధ్యాత్మిక వేత్త మధ్వాచార్యుడు స్థాపించిన హిందూ తాత్విక సంప్రదాయం. ఇది దేవుడు, ఆత్మ రెండు వేర్వేరు వాస్తవాలు అని బోధిస్తుంది. ఈ సంప్రదాయంలో విష్ణువు సర్వోన్నత దేవుడు. రాముడు, కృష్ణుడు వంటి విష్ణువు అవతారాలు ఆరాధనకు కేంద్రంగా ఉన్నాయి.

రాముడిని విష్ణువు అవతారంగా పరిగణించి నందున, ద్వైత అనుచరులు రాముడి పట్ల భక్తిని పరమాత్మ పట్ల భక్తిగా చూస్తారు. అందుకే ద్వైత వైష్ణవ దేవాలయాలు, మఠం, ఆచారాలలో రాముడికి ప్రధాన స్థానం ఉంది.

550 సంవత్సరాల క్రితం వెలసిన పార్తగలి మఠం, గౌడ సరస్వత బ్రాహ్మణుల కోసం ఏర్పాటైన మొదటి వైష్ణవ మఠం. ఇది దక్షిణ గోవాలోని కనకోనా లోని కుషావతి నది ఒడ్డున, కర్ణాటక సరిహద్దుకు దగ్గరగా ఉంది. ఈ మఠం శతాబ్దాలుగా గోవా, తీరప్రాంత కర్ణాటక, మహారాష్ట్ర నుండి వచ్చిన సారస్వత హిందువులకు సాంస్కృతిక కేంద్రంగా ఉంది.

ఒక మఠం అనేది ధార్మిక బోధన, ఆరాధన, సమాజ మార్గదర్శకత్వానికి కేంద్రంగా పనిచేసే ఆధ్యాత్మిక మఠం.

1510 నుండి 1961 వరకు, గోవా పోర్చుగీస్ పాలనలో ఉంది. ఆ సమయంలో, అనేక హిందూ సంస్థల మాదిరిగానే, ఈ మఠం కూడా మిషనరీ ఒత్తిడి, ఆంక్షలు, ఆవర్తన స్థానభ్రంశాన్ని ఎదుర్కొంది. అయినప్పటికీ అవి మనుగడ సాగించాయి. పార్తగలి మఠం కూడా అలాగే ఉంది.

ఇది సారస్వత్ సమాజానికి చెందిన శ్రీరాముని పురాతన, గౌరవనీయమైన విగ్రహం అయిన శ్రీ వీర మూలరామ (అసలు రాముడు) దేవరుతో సహా పవిత్ర విగ్రహాలు, గ్రంథాలు, ఆచారాలను సంరక్షిం చింది.

పార్తగలి మఠం మొదట వలసరాజ్య పూర్వ కాలంలో, తరువాత వలసరాజ్యాల కాలంలో సాంస్కృ తిక పరివర్తన తరంగాల మధ్య ఒక ప్రాంతంలో హిందూ కొనసాగింపునకు బలమైన కోటగా మారింది.

గోవాలో నిండైన రామభక్తి

గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ అయోధ్యలో గోవా భవన్ కోసం భూమిని సేకరించే ప్రణాళికలను ప్రకటించడం ద్వారా, 77 అడుగుల కాంస్య విగ్రహానికి మద్దతు ఇవ్వడం ద్వారా రాముడి పట్ల తన ప్రభుత్వానికి ఉన్న భక్తిని పదేపదే నొక్కిచెప్పారు. ఫిబ్రవరి 2024లో, సావంత్ తన మంత్రివర్గ సహచరులు, ఎమ్మెల్యేలతో కలిసి కొత్తగా నిర్మించిన రాముడి ఆలయంలో ప్రార్థనలు చేయడా

ఉడుపిలో లక్ష గళ గీతాపారాయణం

"ఆధ్యాత్మికతను ఆధునిక సాంకేతికతతో అనుసంధానించే వ్యవస్థలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.."

దేశానికి, సమాజానికి మంచి జరగాలి

అయోధ్యలో డా. మోహన్ భాగవత్

భారతీయులందరికీ ఈరోజు ముఖ్యమైన రోజు. ఈ రోజు మన కలలు, మన త్యాగాలు, మన సంకల్పాలు నెరవేరిన రోజు. రామ మందిర నిర్మాణం కోసం శతాబ్దాల తరబడి పోరాడిన మన పూర్వులు, మన సాధువులు, మన కార్యకర్తలు, మన విద్యార్థులు-వారంతా ఈ రోజు మనతోనే ఉన్నారు. వారి ఆత్మలు ఈ క్షణంలో సంతోషంగా, శాంతిగా ఉంటాయి.

అనేక మంది కలలు కన్నారు. అనేక మంది ప్రయత్నాలు చేశారు. అనేక మంది త్యాగాలు చేశారు. మన పరమ పూజ్యులైన అశోక్ సింఘాల్‌జీ మహారాజ్, మహంత్ రామచంద్ర దాస్ మహారాజ్, దాల్మియాజీ, అనేకమంది సాధువులు, ప్రజలు, విద్యార్థులు ప్రాణత్యాగం చేశారు. వారు ఈ మందిరం కోసం ఎంతో కష్టపడ్డారు. వో జో స్వప్న దేకా తా ఉస్సే భీ అధిక్ భవ్య ఔర్ అధిక్ సుందర్ యే మందిర్ బన్ గయా హై(వారు మందిరానికి సంబంధించి ఎలాంటి స్వప్నాన్ని అయితే చూశారో అంతకు మించి భవ్యమైన, సుందరమైన మందిరం నిర్మితమైంది). ఇది మన అందరి సామూహిక సంకల్పం ఫలితం.

రామరాజ్య ధ్వజం – ఇది కేవలం ఒక చిహ్నం కాదు. ఇది మన ధర్మం, మన న్యాయం, మన శాంతి, మన సమృద్ధికి ప్రతీక. ఈ ధ్వజం ఒకప్పుడు అయోధ్యలో ఎగురవేసి, ప్రపంచానికి శాంతి, శ్రేయస్సును వ్యాపింపజేసేది. ఇప్పుడు అది మళ్లీ మన మందిర శిఖరంపై ఎగురుతోంది. మనం దీనిని చూస్తున్నాం. ఇది మన చరిత్రలో మహత్తర క్షణం. 500 సంవత్సరాల కల ఇన్నాళ్లకు నెరవేరింది. 500 సంవత్సరాలు పక్కన పెట్టినా, ఇది 30 సంవత్సరాల పోరాటం. ఇప్పుడు మందిరం నిర్మితమైంది. శాస్త్రీయ ప్రక్రియలు పూర్తయ్యాయి. ధ్వజారోహణం జరిగింది.

ఈ ధ్వజంలో కాషాయ వర్ణం ధర్మాన్ని సూచిస్తుంది. కోవిదార చెట్టు రూపం ఇది రఘుకుల వంశాన్ని, మన సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ ధ్వజం మనల్ని ఏకం చేస్తుంది. మనల్ని బలోపేతం చేస్తుంది. మన దేశాన్ని ప్రపంచానికి మార్గదర్శకుడిగా మార్చగలదు.

మనం అందరం కలిసి పని చేయాలి. మన దేశాన్ని బలమైనదిగా, సమృద్ధిగా, శాంతియుతంగా నిర్మించాలి. రామరాజ్య ఆదర్శాలను అమలు చేయాలి. సనాతన ధర్మానికి అనుసరించే అందరికీ, భారతీయులందరీ మనసుల్లో ఈ క్షణం తపస్సు, భక్తి సంకల్పాన్ని రేకెత్తించాలి. మన దేశానికి, మన సమాజానికి మంచి జరగాలి.

నికి అయోధ్యకు వెళ్లారు, దీనిని "రాష్ట్ర మందిర్" అని పిలిచారు.

జనవరి 22, 2024న, ప్రధాని మోదీ ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభించిన రోజున, గోవా రాష్ట్రవ్యాప్తంగా భారీ వేడుకలు జరిగాయి. కానకోనా, మార్గోవా వంటి పట్టణాల్లో ర్యాలీలు, ఊరేగింపులు, ప్రత్యేక పూజలు జరిగినట్లు పనాజీకి చెందిన హెరాల్డ్ గోవా నివేదించింది. ఈ ప్రాంతంలోని అనేక దేవాలయాలు మూడు రోజుల పాటు ధార్మికపరమైన కార్యక్రమాలను నిర్వహించాయి.

కర్ణాటకలోని ప్రసిద్ధ ద్వైత కేంద్రం ఉడుపి (250 కి.మీ. దక్షిణం) తరహాలో కాకుండా, పార్తగలి మఠం పశ్చిమ తీరంలోని స్థానిక సారస్వత్ సమాజంలో పాతుకుపోయిన ఒక ప్రత్యేకమైన వైష్ణవ సంప్రదాయాన్ని సూచిస్తుంది. అందువల్ల ఈ మఠం 550 సంవత్సరాల వేడుక రాముడికి పెద్ద ఎత్తున నివాళి అర్పించడానికి సరైన క్షణం, ప్రదేశం. ఆ క్రమంలో గోవాను పార్టీలకు స్వర్గధామం అని పిలవడం సరికాదు. ఇక్కడ కొలువైన ప్రపంచంలోనే ఎత్తైన రాముడి విగ్రహం గోవాలో బీచ్‌లు, రాత్రి జీవితం కింద చాలా పురాతనమైన ఆధ్యాత్మిక ప్రవాహం ప్రవహిస్తుందని గుర్తు చేస్తుంది.

ప్రధాని నరేంద్ర మోదీ ఇంతటి ఆధ్యాత్మిక ప్రాముఖ్యత సంతరించుకున్న గోవా ప్రజల చేత పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత సహా తొమ్మిది సంకల్పాలను చేయించారు. అదే సమయంలో గోవా పవిత్ర భూమికి దాని స్వంత ప్రత్యేకమైన ఆధ్యాత్మిక గుర్తింపు ఉంది. శతాబ్దాలుగా, భక్తి, సాధు సంప్రదాయాలు, సాంస్కృతిక క్రమశిక్షణ నిరంతర ప్రవాహం ఈ ప్రాంతాన్ని సుసంపన్నం చేసింది. గోవా దాని సహజ సౌందర్యంతో పాటు, ఈ భూమి 'దక్షిణ కాశీ' అనే గుర్తింపును కూడా కలిగి ఉంది అంటూ ఘనమైన భారతీయ ఆధ్యాత్మిక చరిత్రను యావత్ భారతీయులకు గుర్తు చేయడం ద్వారా ఇలా చరిత్ర అడుగున మరుగునపడిపోయిన అనేక ధార్మిక కేంద్రాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క భారతీయుడిది అని తన ప్రబోధ యాత్ర ముగింపులో ప్రధాని మోదీ పరోక్షంగా చెప్పారు.

మహేష్ ధూరిపాల్లి

Dr. G. Suryanarayana Raju
M.S. Mch, FRCS, FUICC
Chief of Surgical Oncology
40+ Years of Experience

Dr. D. Raghunadharao
MD, DM, FRCP (London), FACP
Chief of Medical Oncology
40+ Years of Experience

Asvins Specialty Hospitals

6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.
www.asvinshospitals.com Ph: +91 94404 45775

40+ Years of Oncology Expertise
Over 7,00,000 Patients Treated
75,000 Successful Surgeries
99% Success Rate

ASVINS
Specialty Hospitals
Care•Cure•Comfort

SERVICES

SURGICAL SPECIALTIES:	MEDICAL SPECIALTIES:
Anaesthesiology	Bone Marrow Transplant
Breast Surgery	Cardiology
Bone & Soft Tissue Tumors	Chest Medicine
Gynaecology & Gynaec Oncology	Endocrinology
Head & Neck Oncology	Gastroenterology
Minimal Access Surgery	Hematology & Hemato Oncology
Neurosurgery	Internal Medicine
Plastic & Reconstructive Surgery	Intensive Care
Surgical Oncology	Medical Genetics
Thoracic Oncology	Medical Oncology
Transplant Surgery	Nephrology & Dialysis
Urology, Andrology & Endo Urology	Neurology
Vascular Surgery	Orthopaedic & Rheumatology

Book Your Consultation Now +91 9440445775

We do all types of Radical, Organ Sparing and Laparoscopic Surgeries

We Expertise in Treating All Cancers **Expert Treatment At Affordable Prices**

SCAN ME

అశ్విన్ క్యాన్సర్ కేర్, భీమవరంలో

అశ్విన్స్
స్పెషలిటీ హాస్పిటల్స్

ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్
డా॥ జి. సూర్యనారాయణ రాజు
M.S. MCh, FRCS, FUICC సర్జికల్ ఆంకాలజీ అధినేత
వ్యవస్థాపక డైరెక్టర్, అశ్విన్స్ స్పెషలిటీ హాస్పిటల్స్
మాజీ సభ్యుడు, MARB, NMC, న్యూఢిల్లీ
మాజీ సహచరుడు. రీసెర్చ్ & ప్రాజెక్ట్స్ డీన్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్
మరియు సర్జికల్ ఆంకాలజీ వ్యవస్థాపక అధిపతి, నిమ్స్

ప్రముఖ గైనో ఆంకాలజిస్ట్
డా॥ రమణి GSV
MS, OBG
కన్సల్టెంట్ గైనకాలజీ, గైనక్ ఆంకాలజీ & ప్రివెంటివ్ ఆంకాలజీ

ప్రతి నెల మొదటి ఆదివారం

ప్రముఖ హేమాటో ఆంకాలజిస్ట్
డా॥ గెంటే. విక్రమ్ కుమార్
MBBS, MD ఇమ్యునో- హెమటాలజీ మరియు రక్త మార్పిడి (JIPMER),
పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ఇన్ క్లినికల్ హెమటాలజీ (CMC వెల్లూర్)
కన్సల్టెంట్ హెమటాలజీ మరియు
హెమటో- ఆంకాలజీ

ప్రతి నెల రెండవ ఆదివారం

ఈ దిగువ లక్షణాలు కలవారు డాక్టర్ గారిని సంప్రదించగలరు.

తెల్ల బట్ట, అధిక నెలసరి, PCOS లక్షణాలు, గర్భసంచి కాన్సర్, అండాశయ కాన్సర్, అండాశయపు గడ్డలు & నీటి గడ్డలు, గర్భ సంచి కణితులు, గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ (HPV), రుతువిరతి తర్వాత సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు, దగ్గేటప్పుడు రక్తం పడటం, మూత్రంలో రక్తం, ఆహారం మింగలేకపోవడం, నోటి పూతలు, మెడలో గడ్డలు, రొమ్ము లో గడ్డలు, వాంతులు, రక్తపు వాంతులు, కామెర్లు, దీర్ఘకాలిక అతిసారం, మలబద్ధకం, రక్తస్రావం, తెల్లబట్ట

బ్లడ్ కాన్సర్, అధిక రక్తస్రావం (Bleeding Problem), రక్తహీనత (Anaemia), ప్లేటిలెట్స్ కణాలు తగ్గడం, రక్త కణాలు సమస్య, రక్తం అధికంగా గడ్డకట్టడం, పసకలు (Jaundice), ప్లీహం పెద్దగా అవడం (Splenomegaly), బోన్ మ్యారో మార్పిడి

అభినవ్ డయగ్నోస్టిక్స్, జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు దగ్గర, భీమవరం
08816 224338

ఉదయం
గం॥ 10:30ల నుండి
గం॥ 2:00ల వరకు

లోటస్ డయగ్నోస్టిక్స్, జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు దగ్గర, భీమవరం
08816 230555

గమనిక పేషెంట్స్ తమ పాత రిపోర్టులతో సంప్రదించండి | అన్ని రకాల క్యాన్సర్ కు చికిత్స మరియు సలహాలు ఇవ్వబడును.

అపాయింట్మెంట్ కొరకు హాస్పిటల్: 9440445775, సీత: 9618161032 అచ్చయ్య: 9398573243

రాజ్యాంగ విలువలు తెలిపే సంవిధాన్ దివస్

భారత రాజ్యాంగం ఆవిర్భవించి సరిగ్గా 75 సంవత్సరాలు! రాజ్యాంగ దినోత్సవం లేదా సంవిధాన్ దివస్ లేదా నేషనల్ లా డేను ఏటా నవంబర్ 26న జరుపుకుంటున్నాం. ముఖ్యంగా రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును గుర్తు చేసుకుంటూ ఈ సంవిధాన్ దివస్‌ను జరుపుకోవడం కేంద్రంలో బిజెపీ నేతృత్వంలోని ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత 2015 నుంచి మొదలైంది. రాజ్యాంగ సభ దృష్టి కోణాన్ని, భారత ప్రజాస్వామ్యానికి ఒక రూపు కల్పించడంలో రాజ్యాంగ విలువల పాత్రను గౌరవిస్తూ ఈ రాజ్యాంగ దినోత్స వాన్ని జరుపుతున్నది.

క్రమం తప్పకుండా ఈ ఏడాది కూడా రాజ్యాంగ దివస్‌ను న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో నిర్వహించారు. ఈసారి రాజ్యాంగ దివస్ ఇతివృత్తం "హమారా సంవిధాన్–హమారా స్వాభిమాన్" (మన రాజ్యాంగం– మన ఆత్మగౌరవం). రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు. మన దేశ రాజ్యాంగాన్ని ఈ ఏడాది 9 భాషల్లో డిజిటల్‌లో ఆవిష్కరించడం ప్రత్యేక ఆకర్షణ. ఈ భాషలు వరుసగా మలయాళం, నేపాలీ, మరాఠీ, పంజాబీ, బోడో, తెలుగు, కశ్మీరీ, ఒడియా, అస్సామీ. ఈ సందర్భంగా "భారత్‌కీ సంవిధాన్ సే కలా ఔర్ క్యాలిగ్రఫీ" పేరుతో హిందీ భాషలో ఒక బుక్‌లెట్‌ను విడుదల చేశారు. "హమారా సంవిధాన్– హమారా స్వాభిమాన్" అనే అంశంపై ఆన్‌లైన్ క్విజ్, వ్యాసరచన పోటీలను కూడా నిర్వహించారు. కేంద్ర మంత్రిత్వశాఖలు/విభాగాలు/రాష్ట్ర–కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు పంచాయతీ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు చర్చా గోష్టులు, ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పోస్టర్/పెయింటింగ్, రంగోలీ పోటీలు వంటి రాజ్యాంగ–కేంద్రీకృత కార్యక్రమాలను నిర్వహించారు. భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, 56వ అంతర్జాతీయ భారత చలన చిత్రోత్సవం (ఐఎఫ్ఎఫ్ఐ) నిర్వహించారు. రాజ్యాంగ దివస్‌ను గౌహతి హైకోర్టు ఐజ్వాల్ బెంచ్ నిర్వహించింది. మిజోరం గవర్నర్ విజయ్ కుమార్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇదిలా వుండగా వివిధ రాష్ట్రాల్లో న్యాయసేవామేళాలు నిర్వహించారు. రాష్ట్ర స్థాయి న్యాయ సేవా ఉత్సవాలు, టెలి–లా కార్యక్రమాలతో ప్రాంతీయ భాషల్లో అవగాహన కల్పించాయి. నిర్దిష్ట జాతీయ లక్ష్యాలకు కట్టుబడి ఉండటానికి, బానిస మనస్తత్వాన్ని నిర్మూలించడానికి, బాధ్యతలను గుర్తెరగడానికి వీలుగా "పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ"లు నిర్వహించారు. దైనందిన జీవితంలో రాజ్యాంగ ప్రభావాన్ని వివరించేందుకు వీలుగా కామిక్ పుస్తకాలు, పాడ్‌కాస్ట్‌లు, మ్యాగజైన్‌లు (సంవిధాన్ కట్టా) వంటివాటిని విడుదల చేశారు. ఈ విధంగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు జరిగాయి.

రాజ్యాంగం నిర్మాణానికి గొప్ప చరిత్ర ఉంది. నవంబర్ 26, 1949న భారత రాజ్యాంగసభ, రాజ్యాంగాన్ని ఆమోదించింది. అయితే ఇది అమల్లోకి వచ్చింది జనవరి 26. 1950 నుంచి మాత్రమే. జనవరి 26, 1930న భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్యాన్ని, మొట్టమొదటి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రకటించింది. ఈ తేదీన గణతంత్ర దినోత్సవం జరుపుకోవడానికి ఇదీ కారణం! ప్రపంచంలో అత్యంత సుదీర్ఘ రాజ్యాంగం మనదే!! మనదేశ రాజ్యాంగ రచన సుదీర్ఘకాలం పాటు– 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు సాగింది. అంటే డిసెంబర్ 9, 1946 నుంచి నవంబర్ 26, 1949 వరకు కొనసాగింది. ఈ కాలంలో రాజ్యాంగ సభ 11 సార్లు సమావేశమైంది. ఈ సమావేశాలు 165 రోజులపాటు జరిగాయి. రాజ్యాంగ ముసాయిదాకు సభ్యులు సుమారు 7635 సవరణలు ప్రతిపాదించగా 2473 సవరణలను సభ ఆమోదించింది. ఎట్టకేలకు నవంబర్ 26, 1949న రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత రాజ్యాంగ సభ వాయిదా పడింది. అనంతరం అప్పటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ "అన్ని రాష్ట్రాలు ఈ రాజ్యాంగానికి ఆమోదం తెలిపాయి. ఈ నేపథ్యంలో దీన్ని ఆమోదించేందుకు ఈ సభ ఏర్పాటైంది" అని ఒక సంక్షిప్త ప్రకటన చేశారు. తర్వాత తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ సభ సభ్యులను అభినందిస్తూ ప్రసంగించారు. తన ప్రసంగంలో ప్రధానంగా అంబేద్కర్, జవాహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌లను ప్రత్యేకంగా ప్రశంసించారు.

రాజ్యాంగ సభ-కమిటీలు

కేబినెట్ మిషన్ ప్లాన్ ప్రకారం 1946లో రాజ్యాంగ సభ ఏర్పాటైంది. ఇందులో మొత్తం 389మంది సభ్యులు కాగా, దేశ విభజన తర్వాత వీరి సంఖ్య 299కి తగ్గింది. ఇందులో ముఖ్యంగా నాలుగు కమిటీలను ఏర్పాటు చేశారు. 1. డా॥ బి.ఆర్. అంబేద్కర్ చైర్మన్‌గా డ్రాఫ్టింగ్ కమిటీ, 2. జవాహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో కేంద్ర అధికారాల కమిటీ, 3. వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ప్రాథమిక హక్కులు, మైనారిటీల కమిటీ, 4. డా॥ రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో నిబంధనలు–విధివిధానాల కమిటీ. ప్రస్తుతం మనం పాటిస్తున్న సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం) సందర్భంగా ఈ నాలుగు కమిటీలకు నేతృత్వం వహించిన నాయకులను సంస్మరించుకుంటాం. వీరిలో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత కాగా, జవాహర్‌లాల్ నెహ్రూ ప్రజాస్వామ్యం, దేశ నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించారు. ఇక సర్దార్ పటేల్ దేశ ఏకీకరణ, సమాఖ్య నిర్మాణంలో కీలకంగా వ్యవహరించారు. చివరిగా డా॥ రాజేంద్రప్రసాద్‌ను రాజ్యాంగ సభ నాయకుడిగా గౌరవించుకుంటాం.

ముందుగా ఆగస్టు 29,1947న డా॥ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో ఏర్పాటైన రాజ్యాంగ రచనా కమిటీ (డ్రాఫ్టింగ్ కమిటీ), రాజ్యాంగానికి సంబంధించిన ప్రాథమిక పాఠ్యాంశాన్ని రూపొందించింది. నవంబర్ 4,1948న సవివరమైన చర్చ జరిపేందుకు వీలుగా పూర్తిస్థాయి రాజ్యాంగాన్ని రాజ్యాంగసభ ముందుంచారు. తర్వాత సుదీర్ఘ చర్చలు జరిపిన తర్వాత నవంబర్ 26, 1949న దీనికి ఆమోదం తెలుపగా, జనవరి 26, 1950 నుంచి అమల్లోకి వచ్చింది. అప్పటినుంచి ఏటా జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం. స్వాతంత్ర్యానంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26, 1949 వ తేదీని సంస్మరణ దినోత్సవంగా

జరుపుకోవడంపై దృష్టి పెట్టలేదు. 2014లో ప్రస్తుత ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం "సంవిధాన్ దివస్" పేరుతో దీన్ని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈమేరకు నంబవర్ 19, 2015న భారత ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా "నవంబర్ 26"ను రాజ్యాంగ దివస్‌గా ప్రకటించింది.

లీగల్ డే

అధికారికంగా ప్రకటించకముందు రాజ్యాంగ దివస్‌ను కేవలం న్యాయసంస్థలు "లీగల్ డే"గా జరుపుకునేవి. అయితే కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో దీని నిర్వహణ సామాజిక-రాజకీయ రంగాలకు విస్తరించిందనే చెప్పాలి. ముఖ్యంగా ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వాల పట్ల భారత్ నిబద్ధతను ఈ రాజ్యాంగ దివస్ వెల్లడిస్తుంది. అంతేకాదు రాజ్యాంగం అనేది కేవలం చట్టబద్ధమైన

ప్రతి కాదు, పౌరుల జీవన విధానానికి, పాలనకు మార్గదర్శకం వంటిది. రాజ్యాంగ అధికరణల్లో ఇది మనకు స్పష్టంగా కనిపిస్తుంది. వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి వాటిల్లో మనకు అవసర మైన వాటిని సేకరించినప్పటికీ, ప్రధానంగా మనది బ్రిటిష్ రాజ్యాంగ స్ఫూర్తితో రూపొందించినదే. రాజ్యాంగ రచనలో భారత ప్రభుత్వ చట్టం-1935, బ్రిటిష్, ఐరిష్, కెనడా రాజ్యాంగాల్లోని పలు అంశాలు, భారత సామాజిక-సాంస్కృతిక అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. రాజ్యాంగకర్తలు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగంలో సవరణ లకు 348వ అధికరణ ద్వారా వీలు కల్పించారు. బలమైన కేంద్రంతో పాటు సహకార సమాఖ్య వ్యవస్థకు ప్రాధాన్యం ఇచ్చారు. బ్రిటిష్ నమూనా మన రాజ్యాంగానికి ఆధారం. న్యాయ సమీక్ష, రాజ్యాంగ సాధికారత, ప్రాథమిక హక్కుల పరిరక్షణలకు మన రాజ్యాంగం హామీ ఇస్తున్నది. 12-35 అధికరణాలు ప్రాథమిక హక్కులకు సంబంధించినవి కాగా 51ఎ అధికరణం ప్రాథమిక విధులను, 36-51 వరకు ఆదేశిక సూత్రాలను వివరిస్తాయి.

నరేంద్రమోదీ ప్రకటన

అక్టోబర్ 11, 2015వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ ముంబయిలోని ఇందు మిల్స్ ఆవరణలో "స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ" పేరుతో అంబేద్కర్ మెమోరి యల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా నవంబర్ 26వ తేదీని "సంవిధాన్ దివస్"గా నిర్వహించ నున్నట్లు ప్రకటిం చారు. తర్వాత ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో ఏర్పాటైన ఒక ప్రత్యేక కమిటీ దీనిపై తుది నిర్ణయం తీసుకుంది. ఇందుకనుగుణంగా భారత ప్రభుత్వం అదే ఏడాది నవంబర్ నెలలో "సంవిధాన్ దివస్" నిర్వహణను అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో 2015లో రాజ్యాంగ నిర్మాత డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా (1891 ఏప్రిల్ 14- 1956 డిసెంబర్ 6) ఆ సంవత్సరం పొడవునా దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున వేడుకలు జరపాలని కేంద్రం నిర్ణయించింది. దీని ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖలు మొట్టమొదటి "రాజ్యాంగ దివస్"వివిధ కార్యక్రమాలు నిర్వహిం చాయి. "సంవిధాన్ దివస్" అంటే కేవలం ప్రభుత్వ సెలవు దినాన్ని ప్రకటించడం కాదు. కేంద్ర విద్య-అక్షరాస్యత మంత్రిత్వశాఖ నిర్దేశం ప్రకారం వివిధ పాఠశాలల్లో విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠికను చదివింపజేశారు. అంతేకాకుండా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో రాజ్యాంగంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను కూడా నిర్వహించారు. ప్రతి పాఠశాలలో రాజ్యాంగంలోని ముఖ్యాంశాలపై ఉపన్యాసాలిప్పించారు. వివిధ విశ్వవిద్యాలయాల్లో మాక్ పార్లమెంట్ కార్యక్రమాలను నిర్వహించాలని ఉన్నత విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. లక్నోలోని అంబేద్కర్ విశ్వవిద్యాల యంలో అఖిల భారత స్థాయిలో క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విదేశాంగశాఖ ఇతర దేశాల్లోని భారతీయ పాఠ



శాలల్లో, నవంబర్ 26న రాజ్యాంగ దివస్‌ను నిర్వహించాలని, దేశ భాషల్లోకి రాజ్యాంగాన్ని అనువదించి వివిధ విద్యా సంస్థలు, లైబ్రరీలు, ఇండాలజీ శాఖకు చెందిన వేర్వేరు విభాగాల్లో భద్ర పరచాలని కూడా ఆదేశాలు జారీచేసింది. అంతేకాదు భారత రాజ్యాంగాన్ని అరబిక్ భాషలోకి కూడా అనువదించారు. "రన్ ఫర్ ఈక్వాలిటీ" పేరుతో క్రీడా మంత్రిత్వశాఖ సింబాలిక్ రన్‌ను నిర్వహించింది. నవంబర్ 26, 2015న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. 2019 నవంబర్ 27న, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విశాఖపట్టణం బీచ్ వద్ద "రన్ ఫర్ అంబేద్కర్" ర్యాలీ నిర్వహించారు. 2023లో నిర్వహించిన రాజ్యాంగ దివస్ సందర్భంగా మణిపూర్ నాటి ముఖ్యమంత్రి నంగ్థోంబామ్ బైరేన్ సింగ్, రాజ్యాంగాన్ని అధికారికంగా రెండు భాషల్లో విడుదల చేశారు. మొదటిది మైతేయీ భాష (మణి పూర్ అధికార భాష)లో 'మీతేయి మాయెక్' (సంప్రదా యిక మైతేయీ లిపి)లో ఈ రాజ్యాంగాన్ని అనువదిం చగా, రెండవది ఇంగ్లీషు భాషలో రూపొందించింది. రాజధాని ఇంఫాల్‌లోని ముఖ్యమంత్రి సచివాల యంలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ రెండు భాషల్లో రాజ్యాంగ ఆవిష్కరణ జరిగింది. ఇందులో 105వ రాజ్యాంగ సవరణ వరకు పొందు పరచారు. ఈ రకమైన రాజ్యాంగ ప్రచురణను ఇంతటి స్థాయిలో ప్రచురించడం ఇదే ప్రథమం. విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ లైబ్రరీలలో ఈ రాజ్యాంగ ప్రతులను అందుబాటులో ఉంచారు.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

తెలంగాణ రాష్ట్రానికి తోటి రాష్ట్రాలతో పోటీ కాదని, టెక్నాలజీలో దూసుకు వెళ్తున్న ప్రపంచంలోని దేశాలతోనే పోటీ అని ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచ స్థాయి సదస్సును నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించింది. జాతీయ స్థాయి నాయకులే కాకుండా.. ఇతర దేశాలకు చెందిన అతిథులకు కూడా ఆహ్వానాలు పంపించింది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను అత్యంత అట్టహాసంగా నిర్వహించేందుకు కసరత్తు చేసింది. ఈ సదస్సు ఏర్పాట్లు, నిర్వహణ, రూపు రేఖలు, ఎజెండా, ఆహ్వానాలు, విజయవంతం చేయడానికి అవసరమైన వ్యూహాల రూపకల్పన వంటి అంశాలకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. నవంబర్ చివరి వారంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ వేదికగా నిత్యం సమీక్షలు నిర్వహించారు. చివరగా నవంబర్ 30న 'తెలంగాణ రైజింగ్ 2047' ఉత్సవాల ఆహ్వాన పత్రికను కూడా రిలీజ్ చేశారు.

మూడు ఆర్థిక మండళ్లుగా

'తెలంగాణ రైజింగ్-2047' పేరుతో నిర్వహించే ఉత్సవాల్లో సమగ్ర విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తయారు చేయడమే లక్ష్యంగా దీనిని రూపొందించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ వల్లె వేస్తున్నారు. అందుకు అనుగుణంగానే వివిధ రంగాలు, అంశాల వారీగా ఈ విజన్ డాక్యుమెంట్‌లో భవిష్యత్ వ్యూహాలను, ప్రణాళికలను చేర్చారన్న చర్చ జరుగుతోంది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దే లక్ష్యంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ త్రి నగరాలకు సమాంతరంగా ఫోర్త్ సిటీని అభివృద్ధి చేస్తోంది. అక్కడే ఈ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో గత సంప్రదాయాలకు భిన్నంగా ఢిల్లీ అధిష్టానం కేంద్రంగా కాకుండా, తననే కేంద్రీకృతంగా ప్రభుత్వాన్ని నడిపేందుకు ఎప్పటికప్పుడు వ్యూహాలు అమలు చేస్తున్నారు. అయినప్పటికీ అధిష్టాన నిర్ణయమే 'ఫైనల్' అనే సంకేతాలు అప్పుడప్పుడు కనిపిస్తూనే ఉన్నాయి. తనను తాను కేంద్రంగా పాలన సాగించే ప్రయత్నంలో అధికార వ్యవస్థలో గందరగోళం తలెత్తకుండా జాగ్రత్త పడుతున్నారు.

ఈ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తనదైన విజన్‌ను రూపొందించుకుంది. ఇప్పటిదాకా ఉన్న వ్యవస్థలను, పరిపాలనా సౌలభ్యాలు, భౌగోళిక వ్యవహారాలను ప్రక్షాళన చేసే దిశగా ముందుకు వెళ్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రాన్ని మూడు ఆర్థిక మండళ్లుగా విభజించింది. తమ ప్రభుత్వం భవిష్యత్తులో ఉన్నా, లేకున్నా... పాలనా వ్యవస్థ సజావుగా కొనసాగేలా రూపకల్పన చేసింది..

క్యూర్, ప్యూర్, రేర్ జోన్లతో త్రిముఖ వ్యూహం?

రాష్ట్ర ప్రగతికి త్రిముఖ వ్యూహం అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెండేళ్ల పాలన ముగిసే సమయంలో తమ విజన్ డాక్యుమెంట్‌ను ప్రకటించారు. తమ అభివృద్ధి ఫార్ములా క్యూర్, ప్యూర్, రేర్ అని చెప్పారు. ఈ మూడు రకాల వ్యవస్థలను, ప్రణాళికలను క్రోడీకరించి విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. 'రాష్ట్రాన్ని మూడు ఆర్థిక జోన్లుగా విభజించి, అభివృద్ధిని వికేంద్రీకరించేందుకు 'తెలంగాణ రైజింగ్- 2047' పేరుతో విజన్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేశాం. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాన్ని 'క్యూర్ (కోర్ అర్బన్)'గా, ఓఆర్ఆర్-ట్రిపుల్ఆర్ మధ్య ప్రాంతాన్ని 'ప్యూర్ (పెరీ అర్బన్)'గా, ట్రిపుల్ ఆర్ అవతలి నుంచి తెలంగాణ సరిహద్దు వరకు ప్రాంతాన్ని 'రేర్ (రూరల్ అగ్రికల్చరల్)'గా వర్గీకరిస్తున్నాం. మహిళలు, రైతులు, యువత, వివిధ సామాజిక వర్గాల ప్రజలందరినీ దృష్టిలో పెట్టుకొని డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం' అని ముఖ్యమంత్రి వివరించారు. ఆదాయాన్ని పెంచి, పేదలకు పంచాలనే విధానంతో ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని.. ఇందుకోసం చైనా, జపాన్, జర్మనీని ఆదర్శంగా తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తమ పోటీ పక్క రాష్ట్రాలతో కాదని, చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి అభివృద్ధి చెందిన దేశాలతోనేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో టెక్నాలజీ, ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాల నుంచి కూడా పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయినా సందర్భంగా డిసెంబర్ 8,9 తేదీల్లో 'తెలంగాణ రైజింగ్ - 2047' గ్లోబల్ సమిట్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని సీఎం వెల్లడించారు. నాలుగు కోట్ల మంది ప్రజల కోసం అద్భుతమైన రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో రూపొందించిన డాక్యుమెంట్ దార్శనికత (విజన్), వ్యూహం (స్ట్రాటజీ) అనే రెండు ప్రధానాంశాలతో ఉందని, విధానాల అమలులో స్తబ్దత ఏర్పడకుండా ఈ డాక్యుమెంట్‌లో పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేశామని, ప్రపంచ స్థాయిలో పేరెన్నికగన్న ప్రముఖులను, నీతి ఆయోగ్, ఐఎస్‌బీ లాంటి సంస్థల సహకారం తీసుకున్నామని.. వెల్లడించారు.

కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ జోన్

'తెలంగాణ రైజింగ్- 2047లో భాగంగా ప్రతిపాదించిన మూడు వ్యవస్థల్లో 'మొదటిది 'క్యూర్' (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ). ఇది ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 2,170 చదరపు కిలోమీటర్ల

రాష్ట్ర 'విజన్'

ప్రాంతం. గతంలో ఇక్కడ గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల మధ్య సమన్వయ లోపం వల్ల ట్రాఫిక్ జామ్‌లు, వరదలు, కాలుష్యం వంటి సమస్యలు తలెత్తాయి. పారిశ్రామిక, మూసీనది, వాహనాల కాలుష్యాలు వంటి ఎన్నో సమస్యలను తగ్గించి, కాలుష్య రహిత నగరంగా మార్చడానికి 'క్యూర్' చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు నగరాలలో ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తులో అలాంటిది ఇక్కడ రాకూడదన్న ఉద్దేశంతో ఈ 2,170 చ.కి. ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా మారుస్తున్నారు. కాలుష్య కారక పరిశ్రమలను బయటికి తరలించడం, చెరువులు, కుంటలు, నాలాల ప్రక్షాళన, మెట్రో రైలు విస్తరణ, మూసీ రివర్ డెవలప్‌మెంట్, ఫ్లై ఓవర్లు, రోడ్ల విస్తరణ వంటి అన్ని అంశాలు 'క్యూర్' అభివృద్ధిలో భాగంగా ఉంటాయి.

అర్బన్ రీజియన్ ఎకానమీ జోన్

విజన్ డాక్యుమెంట్‌లోని రెండో అంశం 'ప్యూర్' (పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ)' అవుటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య ఉన్న ప్రాంతం. ఆర్ఆర్ఆర్ దాదాపు 360 కిలోమీటర్లతో రాష్ట్రానికి రెండో మణిహారంగా మారనుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ జోన్‌ను 'మ్యానుఫ్యాక్చరింగ్ హబ్'గా అభివృద్ధి చేస్తామని, ఇందులో భారత్ ఫ్యూచర్ సిటీ, చందన్వెల్లి, సీతారాంపూర్ ఫార్మా కంపెనీలు, ఐటీ సెజ్‌లు ఉంటాయని, రవాణా సౌకర్యాల కోసం బుల్లెట్ రైళ్లు, గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలు రానున్నాయని వెల్లడించారు. సముద్ర తీరం లేని తెలంగాణకు రేవు అనుసంధానతను కల్పించేందుకు హైదరాబాద్ నుంచి మచిలీపట్నం పోర్టుకు 'డెడికేటెడ్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే' నిర్మించే విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రితో చర్చించి ప్రాథమిక ఒప్పందానికి వచ్చామని సీఎం వివరించారు. భవిష్యత్తులో వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో నాలుగు విమానాశ్రయాలు నిర్మించనున్నట్లు ప్రకటించారు. పోర్ట్ కనెక్టివిటీ, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ ద్వారా ఈ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్‌లో పెట్టుబడులను ఆకర్షించి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈ ప్రణాళికను రూపొందించామన్నారు.

రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీ జోన్

విజన్ డాక్యుమెంట్‌లో మూడోది 'రేర్(రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీ)' రీజినల్ రింగ్‌రోడ్ బయట నుంచి తెలంగాణ సరిహద్దు వరకు ఉన్న ప్రాంతం. గతంలో ఏ విజన్, ఏ పాలసీ డాక్యుమెంట్ చేసినా అర్బన్ బేస్డ్ పాలసీ తీసుకొచ్చేవారన్న రేవంత్ రెడ్డి.. తమ ప్రభుత్వం మాత్రం వ్యవసాయాన్ని, గ్రామీణ ప్రాంతాలను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయదలుచుకోలేదని, ఈ స్టేట్ ఎకానమీలో వాళ్లను స్టేక్‌హోల్డర్స్‌గా మార్చదలుచుకున్నామని చెప్పారు. రైతులను, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఆర్గానిక్ ఫుడ్, అగ్రికల్చర్ పార్కులు, ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్‌కు సంబంధించిన పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు. విత్తనాలను ఉత్పత్తి చేయడానికి తెలంగాణ భూములు అనుకూలమైనవని, సేంద్రియ వ్యవసాయానికి ఉపయోగపడే భూములు ఇక్కడ ఉన్నాయని, అందుకే దీనిని 'రేర్' పాలసీ కిందికి తీసుకువస్తున్నట్లు సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

సింగిల్ టీచర్ స్కూల్స్ నుంచి మొదలుపెట్టి మహానగరమైన హైదరాబాద్ వరకు విద్యా వ్యవస్థలో ప్రక్షాళన తీసుకురావడమే కాకుండా, అంతర్జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రానికి రప్పించి నాలెడ్జ్ హబ్‌గా క్రియేట్ చేయదలుచుకున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నాలెడ్జ్ హబ్ క్రియేట్ అయితే ఆటోమేటిక్‌గా పెట్టుబడులు వస్తాయని, దానితో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థలో 5 శాతాన్ని తెలంగాణ రాష్ట్రం అందిస్తోందని, భవిష్యత్తులో అది 10 శాతానికి పెరిగేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు.

ఆకర్షణీయంగా ఆహ్వాన పత్రం

రైజింగ్ గ్లోబల్ సమిట్ ఆహ్వాన పత్రికను నీలిరంగులో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పత్రిక చుట్టూ పోచంపల్లి పట్టుచీర డిజైన్‌ను ముద్రించారు. లోపల రెండు పేజీలున్నాయి. ఎడమవైపు పేజీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ లక్ష్యాలను పొందుపరిచారు. కుడివైపు పేజీలో సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం పలుకుతున్న వివరాలను ముద్రించారు. ఈ ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా ప్రపంచవ్యాప్త ప్రతినిధులకు వ్యక్తిగత లేఖ రూపంలో ఆహ్వానం అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలను సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కలిసి ఆహ్వానించారు. కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తలు, క్రీడాకారులు, మీడియా ముఖ్యులు, దౌత్యవేత్తలు, వివిధ రంగాల నిపుణులను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. వారికి రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు వీరికి ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. ఈ వివరాలను కూడా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాలనాపరం సంస్కరణలు చేపట్టింది.అందులో భాగంగా కొత్త మూడు జిల్లాలు, అయిదు రెవెన్యూ డివజన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.దీంతో రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 29కి పెరుగుతుంది. ప్రస్తుత 26 జిల్లాలకు గాను 17 చోట్ల మండలాలు, డివిజన్ల మార్పులు, చేర్పులు చోటు చేసుకున్నాయి.

రాష్ట్రంలో పాలనా సంస్క

ఆంధ్రప్రదేశ్‌లో 3 కొత్త జిల్లాలు, 5 రెవిన్యూ డివిజన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. పోలవరం, మార్కాపురం, మదనపల్లి లను జిల్లాలుగా; నక్కపల్లి, అద్దంకి, పీలేరు, బనగానపల్లి, మడకశిరను రెవిన్యూ డివిజన్‌లుగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు గల 26 జిల్లాల సంఖ్య 29కి పెరగనుంది. గిరిజనులు అత్యధికంగా ఉన్న ప్రాంతాన్ని ఓ జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి ఎక్కువగా వచ్చిన వినతులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేస్తారు. కర్నూలు జిల్లా ఆదోని పెద్ద మండలంగా ఉండటంతో దానిని విభజించి కొత్తగా పెద్దహరివనం మండలాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

పలు రెవెన్యూ డివిజన్లలో మార్పులు

శ్రీకాకుళం జిల్లా పలాస డివిజన్‌లోని నందిగాం మండలాన్ని టెక్కలి డివిజన్‌లో కలిపేందుకు మంత్రుల ఉప సంఘం చేసిన సిఫార్సుకు ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట, యలమంచిలి నియోజకవర్గాల్లోని మండలాలతో కొత్తగా నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. కాకినాడ డివిజన్‌లోని సామర్లకోట మండలాన్ని పెద్దాపురం డివిజన్‌లో విలీనం చేసేందుకు ఆమోదం తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గంలోని మండపేట, రాయవరం, కపిలేశ్వరం మండలాలను, రాజమహేంద్రవరం డివిజన్‌లో కలపాలని నిర్ణయం తీసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ మండలాన్ని ఇక నుంచి వాసవీ పెనుగొండ మండలంగా పేరు మార్చనున్నారు.

బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపనున్నారు. అద్దంకి, దర్శి నియోజకవర్గంలోని మండలాలను కలుపుతూ కొత్తగా అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అవుతుంది. ప్రస్తుతం కనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రిపూడి, పొన్నలూరు మండలాలను కందుకూరు రెవెన్యూ డివిజన్‌లో, నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో విలీనం చేస్తారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని రాపూరు, కలువాయి, సైదాపురంలను తిరుపతి జిల్లా గూడూరు డివిజన్‌లో, పలమనేరు డివిజన్‌లోని బంగారుపాళ్యంను చిత్తూరు డివిజన్‌లో చేరుస్తారు. సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కేవీపల్లి, కలికిరి, వాల్మీకిపురం మండలాలతో పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటవుతుంది. కడప జిల్లాలోని ఒంటిమిట్ట, సిద్ధవటంలను రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో కలపనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని మడకశిర కొత్త రెవెన్యూ డివిజన్‌గా అవతరిస్తుంది. కదిరి డివిజన్‌లోని అమడగూరు మండలం పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో, పుట్టపర్తి డివిజన్‌లోని గోరంట్ల మండలం పెనుకొండ డివిజన్‌లో విలీనమవుతాయి. నంద్యాల జిల్లా డోన్ రెవెన్యూ డివిజన్‌లోని బనగాన పల్లె, అవుకు, కోవెలకుంట్ల, నంద్యాల డివిజన్‌లోని సంజామల, కొలిమిగుండ్ల మండలాలతో బనగానపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది.

9 జిల్లాలో ఎటువంటి మార్పులు లేవు

మంత్రుల ఉప సంఘం సిఫార్సులతో కొత్తగా ఏర్పాటు చేసే జిల్లాలు, రెవెన్యూ డివిజన్లతో ప్రస్తుతం



మార్కాపురం

మదనపల్లె

రణలు.. కొత్త జిల్లాలు

17 జిల్లాల్లో మార్పులు, చేర్పులు చోటు చేసుకున్నాయి. మిగిలిన 9 జిల్లాలు...విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్టణం, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు, అనంతపురంలో ఎలాంటి మార్పులు లేవు. కొత్త జిల్లాల ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ల మార్పు చేర్పులపై అధికారిక నోటిఫికేషన్ విడుదల చేశారు. అభ్యంతరాలకు నెలరోజుల సమయం ఇచ్చారు. మూడు జిల్లాల భౌగోళిక స్వరూపం ఇలా..

మార్కాపురం జిల్లా

మార్కాపురం, యర్రగొండపాలెం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఇప్పటికే ఉన్న కనిగిరి, మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లతో కొత్త జిల్లా ఏర్పాటు కానుంది. మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లోని యర్రగొండపాలెం, పుల్లల చెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు, తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, కనిగిరి డివిజన్‌లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెద్ద చెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు కొత్త జిల్లాలో ఉండనున్నాయి. కొత్త జిల్లా జనాభా 11.42 లక్షలు.

గత సాధారణ ఎన్నికల సమయంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు, కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలను తిరిగి ఒంగోలు జిల్లాలోకి చేర్చుతానని చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం పునర్విభజనకు అనుమతించారు. అయితే దర్శి నియోజకవర్గాన్ని కూడా తొలుత మార్కాపురం జిల్లాలో చేర్చుతారన్న చర్చ సాగినప్పటికీ ఆ ప్రాంత ప్రజల కోరిక మేరకు ప్రకాశంలోనే ఉంచుతున్నారు. అంతేకాక మంత్రి రవికుమార్ సూచన మేరకు కొత్తగా అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయనున్నారు. దర్శి నియోజకవర్గం మొత్తాన్ని అద్దంకి డివిజన్‌లోకి చేర్చనున్నారు. తద్వారా వారికి డివిజన్ కేంద్రం దగ్గరవుతుంది. మరోవైపు మార్కాపురం జిల్లాతోపాటు ఆ ప్రాంతంలో గిద్దలూరు డివిజన్ ఏర్పాటును తొలుత పరిశీలన చేసినా తర్వాత దానిని ఆపేసి కనిగిరి డివిజన్‌లోకి గిద్దలూరు నియోజకవర్గం మొత్తాన్ని చేర్చనున్నారు. అలాగే మార్కాపురం, వైపాలెం నియోజకవర్గాలను మార్కాపురం డివిజన్‌లో ఉంచారు.

పోలవరం జిల్లా

రంపచోడవరం కేంద్రంగా చింతూరు డివిజన్‌ను కలుపుకుని, 18 గిరిజన మండలాలతో పోలవరం జిల్లా ఏర్పాటు కానుంది.రంపచోడవరం డివిజన్‌లోని రంపచోడవరం, దేవీపట్నం, వై.రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఉన్నాయి, చింతూరు డివిజన్‌లోని ఎటపాక, చింతూరు, కూనవరం, వరరామ చంద్రాపురం మండలాలను చేర్చారు. పోలవరం జిల్లాలో 3.49లక్షల జనాభా ఉంది.

ఇప్పటి వరకు అల్లూరి జిల్లాలోని జిల్లా కేంద్రం పాడేరుకు రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 11 మండలాలు చాలా దూరంలో ఉండేవి. తమను అల్లూరి జిల్లా నుంచి వేరు చేయాలనే డిమాండ్ వచ్చింది. వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సైతం పాడేరు డివిజన్‌కే పరిమితమవు తున్నారు. దీంతో ఆ రెండు డివిజన్‌ల వారికి జిల్లా పరిపాలనతో సంబంధం లేని పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం పోలవరం పేరుతో రంపచోడవరం కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు చేయడంతో తమ కష్టాలు తీరాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మదనపల్లి జిల్లా

మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాల్లోని మదనపల్లి, పీలేరు రెవెన్యూ డివిజన్‌లతో కొత్తగా మదనపల్లి జిల్లా ఏర్పాటు కానుంది. మదనపల్లి రెవెన్యూ డివిజన్‌లోని మదనపల్లి, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, ములకల చెరువు, పెదమండ్యం, కురబలకోట, పీటీ సముద్రం, బీరొంగి కొత్తకోట, చౌడేపల్లె, పుంగనూరు మండలాలు, అలాగే పీలేరు డివిజన్‌లోని సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభం వారిపల్లె, కలికిరి, వాల్మీకిపురం మండలాలు ఉన్నాయి. మొత్తం జిల్లా జనాభా 11.05లక్షలు.

ఇదిలా ఉంటే రాజంపేటను జిల్లా కేంద్రంగా మార్చాలని అన్నమయ్య జిల్లా వాసులు కొందరు డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా మదనపల్లి జిల్లా ఏర్పాటైన క్రమంలో మదనపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కనీసం హర్షం కూడా వ్యక్తం చేయక పోవడం శోచనీయం. మదనపల్లి మున్సిపల్ కౌన్సిల్‌ను వైసీపీనే పాలిస్తోంది. తెలుగుదేశం కౌన్సిలర్లు కేవలం ముగ్గురే ఉన్నారు. మదనపల్లి జిల్లా ఏర్పాటుపై ఆ ముగ్గురు కౌన్సిల్‌లో హర్షం వ్యక్తం చేసినా మున్సిపల్ ఛైర్మన్, మేయర్, వైసీపీ ఏం మాట్లాడలేదు. కనీసం అభినందన కూడా తెలపక పోవడంతో ఈ తీరును టీడీపీ కౌన్సిలర్లు విమర్శించారు.

నెల్లూరులోని 38 మండలాల్లో కందుకూరు నియోజకవర్గంలోని 5 మండలాలు ప్రకాశంలోకి, వెంకటగిరి మండలంలోని 3 జిల్లాలను తిరుపతి జిల్లాలో కలిపితే 30 మండలాలు నెల్లూరుకు మిగిలాయి. ఇక నెల్లూరు జిల్లాలో గూడురును కలపాలనే డిమాండ్ మాత్రం నెరవేరలేదు. కందుకూరును ప్రకాశంలో చేర్చినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేయగా, కలువాయి, సైదాపురం, రాపూరు మండలాలను తిరుపతి జిల్లాలో కలపడాన్ని స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. దీనిని నెల్లూరు జిల్లాలోనే ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

అసత్యాలను మళ్లీ మళ్లీ చెబుతూ అవే నిజమనేలా గోబెల్స్ ప్రచారం చేయడంలో సిద్ధహస్తులైన కాంగ్రెస్ పార్టీ నేతలు 'నవ్వి పోదురు గాక మాకేటి సిగ్గు' అనేలా దిగజారారు. వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ తన పరాజయాలకు సాకులు వెతుకుతూ ప్రజా తీర్పును అపహాస్యం చేస్తోంది. 2019లో ఈవీఎం యంత్రాలపై బురదజల్లిన కాంగ్రెస్ 2024 నుండి 'ఓట్ చోరీ' అంటూ, తాజాగా 'సర్' ప్రక్రియను తప్పుపడుతోంది. ఎన్నికల్లో వరుసగా ఎదురవుతున్న ఓటములపై ఆత్మవిమర్శ చేసుకోకుండా అక్రమాలంటూ విమర్శిస్తున్న కాంగ్రెస్ బృందం వాస్తవాలను స్వీకరించే స్థితిలో లేదు. దేశ ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయంటున్న కాంగ్రెస్ అక్రమాల ప్రక్షాళనకు మాత్రం అంగీకరించడం లేదు. దేశవ్యాప్తంగా ప్రజలు 'కాంగ్రెస్ ముక్త్ భారత్' కోరుకుంటుంటే ఆ పార్టీ నేతలు 'ఆత్మవంచన' చేసుకుంటూ వరువు తీసుకుంటున్నారు.

'సర్'ను చూసి వణుకుతున్న కాంగ్రెస్ అండ్ కో

భారత ఎన్నికల సంఘం (ఈసీ) ఓటర్ల జాబితాలో ప్రక్షాళన చేపడుతూ ప్రత్యేక సమగ్ర సమీక్ష(ఎస్ఐఆర్ – సర్) కార్యక్రమాన్ని నిర్వహించడం దేశంలో నిత్యం జరిగే ప్రక్రియే. దేశంలో ఇప్పుడే మొదటిసారిగా 'సర్' చేపడుతున్నట్టు బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రక్షాళనను తప్పుపడుతూ కాంగ్రెస్ నేతృత్వంలో 'ఇండి' గ్రూప్‌లోని పార్టీలు హడావుడి చేసినా బీహారీలు వారికి అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారు. ఎన్నికల్లో ఓటమి తప్పదని ముందే నిర్ధారణకు వచ్చిన కాంగ్రెస్ సక్రమంగా ఎన్నికలు జరిగితే తమదే గెలుపంటూ సన్నాయి నొక్కులు నొక్కింది. ఎన్నికల ఫలితాల అనంతరం ఓటమిని కప్పిపుచ్చుకునేందుకు 'సర్'తోనే తాము ఓడిపోయామని, ఈసీని, కేంద్ర ప్రభుత్వాన్ని తప్పు పడుతూ నిరసనలకు పిలుపివ్వడం 'ఆడలేక మద్దెల ఓడు' అన్నట్టుంది. ఎన్నికలకు ముందు 'సర్' చేపట్టి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు ప్రయోజనం చేకూర్చేలా ఉద్దేశపూర్వకంగా ముస్లిం సామాజిక ఓట్లను తొలగిస్తున్నారని 'ఇండి' కూటమి పార్లమెంట్‌లో, దేశ వ్యాప్తంగా నిరసనలు చేపట్టింది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు విఫల యత్నం చేసింది.

బుజ్జగింపు రాజకీయాల్లో సిద్ధహస్తులైన హస్తం పార్టీ నేతలు బిహార్‌లో 'సర్'పై మొదటి నుండి అసత్యాలు ప్రచారం చేశారు. తొలుత రాష్ట్రంలో కోటి మంది ఓటర్లను తొలగిస్తున్నారని కాంగ్రెస్‌తో పాటు మేధావి వర్గం కూడా ఆరోపించింది. దీనికి ప్రతిస్పందనగా ఆరోపణలను నిరూపిస్తూ అఫిడవిట్లు దాఖలు చేయమని ఈసీ కోరితే రాహుల్ గాంధీ, ఆయన బృందం నేతలు ఎవరూ ముందుకు రాలేదు. 'బట్ట కాల్చి మొహం మీద వేసినట్టు' నిరాధారణ ప్రకటనలకే పరిమితమయ్యారు. బిహార్‌లో మృతి చెందిన, అక్కడ నివసించని, ఆధారాలు చూపించలేని ఓటర్లను తొలగించిన ఈసీ అర్హులు తిరిగి దరఖాస్తు చేసుకోవడానికి పలు అవకాశాలిచ్చింది. తుది పరిశీలన అనంతరం అనర్హులైన 65 లక్షల మందిని జాబితా నుండి తొలగించడంతో జూన్ 4, 2025న 7.89 కోట్ల మందిగా ఉన్న ఓటర్ల సంఖ్య సెప్టెంబర్ 30, 2025నాటికి 7.24 కోట్లకు చేరింది. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తొలగించిన ఓటర్ల వివరాలను ఈసీ అధికారిక వెబ్‌సైట్‌లో పెట్టారు. బిహార్ రాష్ట్రంలో 'సర్'కు ముందు జరిగిన 2024 లోక్‌సభ, 'సర్' అనంతరం 2025 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే 'ఇండి' కూటమి ప్రచారం ఎంత అవాస్తవమో తేటతెల్లమవుతోంది. పార్టీలవారీగా పోలైన ఓట్ల శాతాన్ని పోల్చి చూసినప్పుడు బీజేపీకి 2024లో 20.52 శాతం, 2025లో 20.08, జేడీ (యూ)కు 2024లో 18.52, 2025లో 19.25, ఆర్జేడీకి 2024లో 22.14, 2025లో 23, కాంగ్రెస్‌కు 2024లో 9.20, 2025లో 8.71 శాతం ఓట్లు వచ్చాయి. ఈ గణాంకాలను పరిశీలిస్తే ఈ నాలుగు పార్టీల మధ్య రెండు ఎన్నికల్లో వ్యత్యాసం స్వల్పంగానే ఉందనేది వాస్తవం. 'ఇండి' గ్రూపు నేతలు ఆరోపిస్తున్నట్టు బిహార్ రాష్ట్రంలో ఉద్దేశపూర్వకంగా, భారీగా ఒక వర్గం వారి ఓట్లు తొలగించినా ప్రధాన మైన నాలుగు పార్టీలకు రెండు ఎన్నికల్లోనూ దాదాపు అవే శాతం ఓట్లు ఎలా వచ్చాయో వారే చెప్పాలి.

రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ ప్రజాదరణకు దూరమవుతోంది. పేరుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అయినా పార్టీలో కర్త, కర్మ, క్రియా అన్నీ రాహుల్ గాంధీయే. అందుకే ఆ పార్టీ నేతలందరూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే తమ లక్ష్యం అని చెబుతుంటారు కానీ మల్లికార్జున్ ఖర్గే, ఇతర పేర్లు చెప్పరు. కాబోయే ప్రధాన మంత్రిగా కలలు కంటున్న కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీ ప్రజాదరణలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఎక్కడా సరితూగలేకపోతున్నారు. దీంతో ఆయన ఎన్నికల ప్రక్రియపై బురదజల్లడం ప్రారంభించారు. 2019లో ఈవీఎంలలో మోసాలున్నాయన్నారు. న్యాయస్థానం సహా ఆ ఆరోపణలు ఎక్కడా నిలబడక పోవడంతో 2024 నుండి ఓట్ చోరీ అంటూ 'సర్'ను తప్పుపడుతున్నారు. ఇక్కడే రాహుల్ గాంధీ నిలకడ లేని తత్వం బయటపడుతోంది. నిరాధార ఆరోపణలు చేయడం, తర్వాత ఆ అంశాలను పక్కదారి పట్టించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. ఎన్నికల అక్రమాలపై తాను బాంబులు లాంటి నిజాలను బయటపెడతానని మీడియాలో ప్రచారం చేసుకున్న రాహుల్ చివరికి పేలకుండా తుస్సు మనిపించారు.

ఆగస్టు 8, 2025న దేశంలో బీజేపీ ఈసీతో కుమ్మక్కై 'ఓట్ చోరీ' చేస్తోందని 'ఆటం బాంబు' పేరుతో ఆయన తొలుత ఆరోపించారు. ఇందుకు ఉదాహరణగా కర్ణాటకలోని మహాదేవపురం అసెంబ్లీ సెగ్మెంట్‌లో లక్ష వరకు దొంగ ఓట్లున్నాయని, వీటితోనే బెంగుళూర్ సెంట్రల్ ఎంపీ స్థానాన్ని బీజేపీ గెలిచింద న్నారు. ఇలాంటి ఉదంతాలు దేశంలో చాలా ఉన్నాయని, బీజేపీ అక్రమంగా ఓటర్లను చేరుస్తుంటే

ఈసీ చోద్యం చూస్తోందని, నకిలీ ఓట్లను ఏరివేయడం లేదని ఆరోపణలు చేశారు. తర్వాత నవంబర్ 5న, బిహార్ ఎన్నికల సమయంలో 'హైడ్రోజన్ బాంబు' పేరుతో 'హెచ్ ఫైల్స్' విడుదల చేశారు. ఇందులో హరియాణలోని 2 కోట్ల ఓటర్లలో 25 లక్షల ఓటర్లు నకిలీవేనని ఆయన సెలవిచ్చారు. రాహుల్ గాంధీ వేసిన ఈ రెండు బాంబులను పరిశీలిస్తే అవన్నీ పసలేని, పేలని ఉత్తుత్తి బాంబులేనని తేలిపోయాయి. ఉదాహరణగా ఆయన చెప్పిన నియోజక వర్గాల్లో కాంగ్రెసే గెలుస్తుందని వాస్తవాలు తెలియజేస్తున్నాయి. పలు జాతీయ మీడియా సంస్థలు ఆయన చెప్పిన ప్రాంతాల్లో పర్యటిస్తే ఆ ఆరోపణల్లో ఎలాంటి నిజాలు లేవని బయటపడ్డాయి. మరోవైపు

ఆరోపణలకు ఆధారాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని భారత ఎన్నికల సంఘం పలుసార్లు సూచించినా దాన్ని పట్టించుకోకుండా విషయాన్ని పక్కదారి పట్టిస్తూ కొత్త అంశాలను ఎత్తుకోవడం రాహుల్ గాంధీకి పరిపాటిగా మారింది. ఆయన మాటలను పట్టుకొని కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు, సంతకాల సేకరణ అంటూ హడావుడి చేస్తున్నారు. ఇక్కడ మరొక ఆసక్తికరమైన అంశం 'ఓట్ చోరీ'పై 5 కోట్ల సంతకాల సేకరణ చేసినట్టు ఆ పార్టీ ప్రకటించింది. 2023 లెక్కల ప్రకారం దేశంలో కాంగ్రెస్ సభ్యత్వం సంఖ్య ఐదున్నరకోట్ల కంటే అధికమే. రెండేళ్లలో మరింత పెరిగుంటుంది. వారు 'ఓట్ చోరీ'పై 5కోట్ల సంతకాల సేకరించామని ప్రకటిస్తున్నారంటే ఆ పార్టీ సభ్యత్వం కంటే ఈ సంఖ్య తక్కువే.

ఎన్నికల్లో అక్రమాలంటూ కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండి' కూటమి చేస్తున్న ఆరోపణల్లో వారి ద్వంద్వనీతి బయటపడుతోంది. రాహుల్ గాంధీ మాటలకు అర్థాలే వేరులే అన్నట్టు ఉంది. ఒక పక్క కర్ణాటక, హరియాణా రాష్ట్రాల్లో ఓట్లను చేర్చారంటూ, మరో పక్క బిహార్ రాష్ట్రంలో ఓట్లను తొలగిస్తున్నారంటూ భిన్నమైన వాదనలు చేస్తున్నారు. నకిలీ ఓట్లను తొలగించే 'సర్' ప్రక్రియను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో వారికే తెలియాలి. 'సర్' ప్రధాన ఉద్దేశం అనర్హులను తొలగించి, అర్హులను చేర్చడమే. నకిలీ ఓట్లతో బీజేపీ గెలుస్తుందంటున్న వారు 'సర్'ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? నకిలీ ఓట్లను చేరిస్తే 'సర్' పరిశీలనలో భాగంగా వాటిని తొలగించమని కోరుతూ ఈసీకి సరైన ఆధారాలతో పత్రాలు సమర్పించవచ్చు కదా? ఓటర్ల జాబితా తయారీలో పార్టీలకు కూడా బాధ్యత ఉంటుందనే వాస్తవాన్ని కాంగ్రెస్ బృందం కావాలని కప్పిపుచ్చుతోంది. ఓటర్లను చేర్చడంలో, తొలగింపులో, వాటి పరిశీలనలో పార్టీలకు వెసులుబాటు ఉంటుంది. జాబితాలో నిజంగా తప్పొప్పులుంటే ఈసీ దృష్టికి తీసుకురాకుండా వారు బురద రాజకీయాలు చేస్తున్నారు.

రాజకీయ పార్టీలు స్వప్రయోజనాల కోసం 'సర్' ప్రక్రియను వ్యతిరేకిస్తున్నా ఎన్నికల సంఘం వెనకడుగు వేయడం లేదు. బిహార్‌లో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎలాంటి చిక్కులు లేకుండా 'సర్' పూర్తి చేసిన ఈసీ మరో డజను ప్రాంతాల్లో చేపడుతోంది. వీటిలో 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలున్నాయి. ఛత్తీస్‌గఢ్, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గోవా రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్, లక్షదీప్, పుదుచ్చేరిలో కూడా ఇంటింటికీ తిరిగి ఓటర్ల జాబితాలో ప్రక్షాళన 'సర్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీటితో పాటు అస్సాం రాష్ట్రంలో 'సర్' కాకుండా 'స్పెషల్ రివిజన్' (ఎస్ఆర్) నమూనాలో ఓటర్ల జాబితాను సవరించనున్నారు. నవంబర్, 2025లో ప్రారంభించి, ఫిబ్రవరి, 2026లో ఈ ప్రక్రియనంతా పూర్తి చేయాలని ఎన్నికల సంఘం లక్ష్యంగా పెట్టుకుంది.

దశలవారీగా ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపడుతున్న 'సర్' ను లక్ష్యం చేసుకొని కాంగ్రెస్‌తో పాటు 'ఇండి' కూటమిలోని ఇతర పార్టీలు ఈసీపై, బీజేపీపై పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంపై నిత్యం ఒంటికాలిపై లేచే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ 'సర్'ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాష్ట్రంలో 'సర్'ను చేపట్టనీయం అంటూ హెచ్చరిస్తూ ఆమె స్వయంగా నిరసనలు చేపట్టారు. మరోవైపు తమిళనాడు ముఖ్య మంత్రి స్టాలిన్ ప్రస్తుతం రాష్ట్రంలో వాతావరణం అనుకూలంగా లేదని, ఇప్పుడు 'సర్' చేపట్టవదని కోరారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం, ఛత్తీస్‌గఢ్‌లోని 'ఇండి' ప్రభుత్వం కూడా ఇదే తరహాలో వ్యవహరిస్తున్నాయి. బుజ్జగింపు రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చే ఈ పార్టీల బాధంతా సర్‌తో తమకు ఇంతకాలం మద్దతుగా ఉంటున్న అక్రమంగా వలసొచ్చిన ఓటర్లను తొలగిస్తున్నారనే.

ఎన్నికల్లో అక్రమాలంటూ కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండి' కూటమి చేస్తున్న ఆరోపణల్లో వారి ద్వంద్వనీతి బయటపడుతోంది. రాహుల్ గాంధీ మాటలకు అర్థాలే వేరులే అన్నట్టు ఉంది. ఒకపక్క కర్ణాటక, హర్యానా రాష్ట్రాల్లో ఓట్లను చేర్చారంటూ, మరోపక్క బిహార్ రాష్ట్రంలో ఓట్లను తొలగిస్తున్నారంటూ భిన్నమైన వాదనలు చేస్తున్నారు. నకిలీ ఓట్లను తొలగించే 'సర్' ప్రక్రియను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో వారికే తెలియాలి. 'సర్' ప్రధాన ఉద్దేశం అనుర్హులను తొలగించి, అర్హులను చేర్చడమే.

'సర్' ప్రక్రియతో నిజమైన ఓటర్లను తొలగిస్తున్నారని ప్రతిపక్షాలు చేస్తున్న వాదనలు ఎంత అర్థరహితంగా ఉన్నాయో ఆయా రాష్ట్రాల్లో కనిపిస్తున్న ఘటనలే నిరూపిస్తున్నాయి. 'సర్'తో గందరగోళం నెలకొందని అది సంస్కరణ కాదని, మోపబడిన నేరం అని, ఉద్దేశపూర్వక కుట్ర అని రాహుల్ గాంధీ అండ్ కంపెనీ వ్యాఖ్యానిస్తుంటే దేశ సరిహద్దు పరిస్థితుల్లో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. భారత్, బాంగ్లాదేశ్ మధ్య ఉత్తర 24 పరగణాల జిల్లా హకీంపూర్ వద్ద ఉన్న బీఎస్ఎఫ్ బోర్డర్ చెక్ పోస్టు వద్ద అక్రమ వలసదారుల రద్దీ కనిపిస్తోంది. ఇంత కాలం నకిలీ ధ్రువపత్రాలతో నెట్టుకొచ్చిన వీరు 'సర్' ప్రక్రియ చేపట్టడంతో తమ అక్రమ బండారం బయటపడుతుందనే భయంతో 'మూటాముల్లే సర్దుకొని' తమ స్వదేశమైన బాంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్తున్నారు. నకిలీ పత్రాలుంటే కఠిన శిక్షలు తప్పవనే భయంతో 'బతికుంటే బలుసాకు తినొచ్చు' అనుకొని ఇంటిబాట పట్టారు. ఇంతకాలం వారి అక్రమాలకు రక్షణ కవచంగా ఉన్న పార్టీల మాట ఇకపై దేశంలో చెల్లుబాటయ్యే అవకాశాలు ఏ మాత్రం లేకపోవడంతో 'బతుకు జీవుడా' అనుకుంటూ మమ్మల్ని పంపించేయండి మహాప్రభో అని ప్రాధేయపడుతూ సరిహద్దు దాటుతున్నారు.

బిహార్ ప్రజలు 'సర్' కు ఆమోదం వేశారని ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నిక ఫలితాలే నిరూపించాయి. తమకు దేశవ్యాప్తంగా ఫలితాలు వ్యతిరేకంగా వస్తుండడంతో, తమకు ఇక దేశంలో రాజకీయ నూకలు చెల్లినట్టేననే భయంతో 'సర్'ను చూసి కాంగ్రెస్‌తో పాటు 'ఇండి' కూటమిలోని పార్టీలు వణికిపోతున్నాయి. 'కాంగ్రెస్ ముక్త్ భారత్' దిశగా దేశ ప్రజలు తీర్పు ఇస్తూ తమ విధానాలను ఛీకొడుతున్నారనే వాస్తవాన్ని గ్రహించకుండా కాంగ్రెస్ పార్టీ, దానితో జతకట్టిన ఇతర పార్టీలు 'సర్'పై అవాకులు చెవాకులు పేలుతున్నాయి.

– శ్రీపాద

గణపతిదేవుడు

13

నతవాడి రాజధాని మడపల్లె.

కోట సింహద్వారం దాటి రాజప్రాసాదం వద్ద ఆగింది రెండు గుర్రాలు పూన్చిన రథం. అందులో నతవాడి మహారాజు ఒక్కమల్ల రుద్రుడు ఆయన సతీమణి పట్టమహిషి మైలాంబిక, వారి బావమరిది గణపతిదేవుడు ఉన్నారు.

అల్లంశెట్టితో మాట్లాడి ఇచ్చిన నగలు కుదువ పెట్టుకుని కావాల్సిన సొమ్ము వెనువెంటనే స్వయంగా తానే తీసుకొచ్చి బావగారి చేతిలో పెట్టాడు. ఈ సంఘటన అతనిలో కొత్త కుతూహలాన్ని రేకెత్తించింది.

బిలబిలమంటూ భటులు, పరిచారికలు పరిగెత్తుకు వచ్చారు. రథం నుంచి ముగ్గురూ దిగారు. భటులు రథంలోని నాణేల మూటలను లోపలికి తరలిస్తుండగా గణపతి భవన పరిసరాలను పరికించి చూస్తున్నాడు.

కోట నిర్మానుష్యంగా లేదు కాని నిరాడంబరంగా ఉంది.రాజభవనం రంగు వెలసిపోయి ఉంది.

భటులు, గుర్రాలు, రథాలు..ఏవీ హడావిడిగా తిరగడం లేదు. ఏదో ఉన్నామంటే ఉన్నాం అన్నట్లు కదలాడుతున్నారు భటులు. వారి దుస్తులు, ఆయుధాలు.. కూడా ఏమంత నాణ్యమైనవిగా లేవు.

"లోపలికిరా తమ్ముడూ.." అక్క పిలుపుతో పరిశీలన ఆపి లోపలికి నడిచాడు. లోపలికి బయటకు పెద్ద తేడా లేదు. నిస్తేజంగా పాడుపడిన భవంతిలా ఉంది. రకరకాల ఉద్యోగులు హడావిడిగా తిరుగుతుంటే ఆ చైతన్యం వేరు.. నలుగురైదుగురు మెల్లగా నడుస్తుంటే.. ఛ..ఛ.. చాలా చిరాకు పడిపోయాడు గణపతి.

తమ అంతఃపురం అక్కలు, చెల్లెళ్లు, వాళ్ల స్నేహితురాళ్లు, ఇతర బంధుమిత్రులు, పిల్లలు చక్కగా అలంకరించుకొని ఎప్పుడూ ఉత్సాహంగా, ఉద్వేగంగా జింక పిల్లల్లా తిరుగుతుంటే రాజభవనం స్వర్గంలా వెలుగుతుండేది. అలాంటి వాతావరణం నుంచి ఇక్కడికి వచ్చిన అక్క ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా అత్తవారి ఆర్థిక కష్టాలకు కూడా స్పందిస్తూ వారికి తన స్థాయిలో సహాయ పడటానికి అహరహమూ తపించిపోవడం ఆ తమ్ముని ఉద్వేగపరచింది. ఆమెనే చూస్తున్నాడు. అక్కను చుట్టుముట్టిన దారిద్ర్యపు కరాళదంష్ట్రాలు ఆ తమ్ముని బాధపెడుతున్నాయి.

"కూర్చో తమ్ముడూ.. కాస్త ఆ పల్యంకంపై విశ్రమించు.." అన్నది.

తమ్ముని పరిశీలన ఆమెను ఇబ్బందిపెడుతోంది. దేనినయినా దాచుకోవచ్చు కాని దారిద్ర్యాన్ని దాచడం అదొక దారిద్ర్యం! దారిద్ర్యం ఒక్కచోటే ఉండదు. నవ్వులోనూ మాటలోనూ, కదలికల్లోనూ..అన్నింటా చుట్టేసి గజ్జెకట్టి నాట్యమాడుతుంది. అందరూ గుర్తించేలా నగ్నంగా నిలబెట్టి పరిహాసాల పాలుచేస్తుంది.

"ఎవరు వంటశాలలో?" అంటూ లోపలికి వెళ్లింది.

ఒక్కమల్ల రుద్రయ ఎవరికో పురమాయించాడు కాబోలు కొందరు నియోగులు వేగంగా వచ్చారు. అందరి చూపు ఆయన తెచ్చిన డబ్బు మూటలపై ఉంది. వాటిని చూశాక వాళ్ల ముఖాల్లో కుబేరుడు కనిపించాడు. "తీసుకువెళ్లి లెక్క కట్టండి. ముందు అందరికి తగిన జీతభత్యాలు అందించండి. తర్వాత అప్పులు, వడ్డీలు.. వగైరా.."

"చిత్తం చిత్తం ప్రభూ.."

బరువైన నాణేల సంచులను అలవోకగాఎత్తి నెత్తిన పెట్టుకుని తూనీగల్లా తేలిపోతూ పరుగులు పెట్టారు. అవి పైకం సంచులని గుర్తించిన అంతఃపుర పరిచారికలు, భటులు కూడా కనుసైగలతో చెప్పుకోవడం.. వారి కన్నుల్లో కనిపిస్తున్న సంతోషపు మెరపు, కదలికల్లో పెరిగిన చురుకు గణపతి గుర్తిస్తున్నాడు. రుద్రుడు కూడా లోపలికి వెళ్లి సమావేశ దుస్తులతో వచ్చాడు. అప్పటికే ఆయన ఆంతరంగిక సిబ్బంది, ముఖ్య అధికారులు, మంత్రులు, సేనానులు వచ్చారు.

"గణా..!నేను కొలువుకు వెళ్లి వస్తాను. కాస్త విశ్రమించు. కలసి భోజనం చేద్దాం.." అన్నారాయన కదులుతూ.

"అలాగే బావగారు.." వినయంగా వంగి నమస్కరించాడు. ఆయన బృందంతో వెళ్లిపోయాడు.

వంటశాల నుంచి వెలువడుతున్న పదార్థాల వాసనలు ముక్కుపుటాలకు చేరుతున్నాయి.

చటుక్కున లేచాడు గణపతి.

ఆవలగా వెళుతున్నభటుడ్ని పిలిచి, "నీ పేరేవిటి?" అంటూ అతని భుజంపై చేయివేసి బయటకు కదిలాడు.

మరోగంట తర్వాత భటుడు ఇచ్చిన సాధారణ పంచె, భుజాన కండువా.. ధరించి వీధుల్లో తిరుగాడుతున్నాడు గణపతి. రాజభవనానికి వీధులకు పెద్దగా తేడా లేదు. వీధులన్నీ అపరిశుభ్రంగానూ.. కదలాడే ప్రజలు నీరసంగానూ.. మఠీయలు నిరాశాగానూ..

'చ్చ్.. ఈ రాజ్యంలో తిరిగితే కుబేరుడు కూడా ముష్టివాడుగా మారిపోతాడు' అనుకుంటూ వీధులు దాటి సందులు, గొందులకి వెళ్లాడు. ఆ ఇళ్లు దుమ్ము కొట్టుకుని ఉన్నాయి. ఆ వాకిళ్ల ముందు ముగ్గుముచ్చట ఏమీ లేదు. గొడ్ల చావిళ్ల వద్ద గుంజలకు కట్టేసిన గేదెలు, ఆవులు బక్కచిక్కి ఊగిసలాడుతున్నాయి. దగ్గరలో ఏవో నాలుగైదు పరకలు తప్ప ఎక్కడా గడ్డివామి లేదు. తల్లిపాలు లేని దూడలు మట్టి నాకుతున్నాయి. ఏ ఇంటిముందూ ధాన్యపు పురి లేదా రెండు పెరిక సంచులు కూడా కనపడలేదు. వాడలలోనూ..వీధులలోనూ ఇళ్ల ముందు, వెనుకా ఎటు చూసినా అంతా దారిద్ర్య దేవత వికటాట్టహాసం.

కాస్త ముందుకెళ్లి కనిపించిన చిన్న దేవాలయం ముందున్న అరుగుపై కూలబడ్డాడు. ఆలయం కూడా భక్తులు లేక బావురుమంటోంది. గుడి ముందు ఓ కుంటి యాచకుడు నేలపై పడి ఉన్నాడు. గబగబా వాడి వద్దకు వెళ్లాడు. దగ్గరకు ఎవరో రావడం చూసి వాడు భారంగా లేచి చేయి ఎత్తి, "అయ్యా.. ధర్మం చేయండి బాబూ! రెండు మెతుకులు చూసి రెండు నెలలయ్యింది బాబూ.." అన్నాడు నీరసంగా. మాటలు కూడా తడబడుతున్నాయి. అతని వాలకం చూస్తే శవం నయమనిపించింది..

అప్పుడే గుడిలో నుంచి పూజారి ఓ చెంబుతో బయటకు వచ్చి అందులోని నీటిని ఆ బిచ్చగాడి ముందు మట్టిపై ఒంపాడు. ఆ యాచకుడు ఆ నీరు, మట్టి కలిపి ముద్ద చేసి అన్నం ముద్దలా ఆబగా నోట్లో వేసుకున్నాడు.

మత్తి భానుమూర్తి

‘జాగృతి’ నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

కడుపులో తిప్పినట్లయ్యింది గణపతికి.

చివ్వున పూజారిని చూసి, “అదేవిటి.. నీళ్లు పోశావ్.. దధ్యోజనమో.. పులిహోరో ఇంత పెట్టవచ్చు కదా?” అన్నాడు కోపంగా.

నవ్వాడో ఏడ్చాడో అర్థం కానిదేదో చేశాడా పూజారి.

“దధ్యోజనమా.. పులిహోరా..! అవి చూసి రెండేళ్లయ్యింది మహానుభావా! ఆ భగవంతుడికి కూడా ఈ తీర్థమే. నాకూ నా పెళ్లాం పిల్లలకు ఈ తీర్థమే. బయటకి ఎక్కడికి వెళ్లలేక ఇక్కడే మిగిలి పోయిన వీడికి ఈ తీర్థమే. వీడింకా నయం. మట్టి మింగుతూ కడుపు నింపుకుంటున్నాడు. లోపల ఆ దేవుడికి, నాకు ఆ మట్టి కూడా లేదు.”

నాలుగు వాక్యాలు మాట్లాడి, ఇక శక్తి లేక పూజారి రొప్పుతున్నాడు. చర్మం లోపలి ఎముకల కదలిక తెలుస్తోంది.

ముఖమంతా పాలిపోయి కళ్లు తెల్లగా.. రక్తం లేనట్లు.. అరుగు మీద కూలబడ్డాడు.

..‘అయ్యయ్యో..ఇక లోపల ఆతని భార్య పిల్లలు ఎలా ఉన్నారో..’అనుకుంటూండగా...

అప్పుడే కాస్త అవతలగా కలకలం వినిపించింది. పూజారి, ముష్టివాడు, గణపతి కూడా తలతిప్పి చూశారు. ఓ గుంపులోని వారు గోలగోలగా సణుక్కుంటూ ఉద్రేకంగా పోతున్నారు. వారి ముందొక యువకుడు ఏదో గట్టిగా అరుస్తున్నా డు. అందరూ అవునన్నట్లు పిడికిలి బిగించి అతన్ని అనుసరిస్తున్నారు. వాళ్ల చేతుల్లో కర్రలో, బరిసెలో...

ఇనుప గొడ్డళ్లో.. ఏదో ఒక ఆయుధం ఉంది.

పూజారి అరిచాడు. “అదుగో వీరుడు డిండిమ..”

అంటూనే ఉత్తరీయం నడుముకు కట్టి అటే పరుగు లంకించుకున్నాడు. మట్టి తింటున్న కుంటి బిచ్చగాడు కూడా తినడం వదిలేసి డేకుతూ అటే పోసా గాడు. గణపతికి కుతూహలం హెచ్చింది. ఆ డిండిమ ఎవరు? ఆ గుంపు ఆయుధాలతో ఎక్కడికి పోతు న్నట్లు..? ఈ పూజారి, చివరికి బిచ్చగాడు కూడా అతని వెంట వెళ్లడం ఏవిటి!?.

“డిండిమ ఎవరు?” డేకుతూ పోతున్న బిచ్చగాడిని అడిగాడు.

“ఆయనా?! దొంగవీరుడు. ఎక్కడో దొంగతనానికి పోతన్నాడు. ఆయనతో పొతే మనకూ ఎవన్నా దక్కుద్ది.. నువ్వూ పరిగెత్తు. నేను ఇట్టాగే డేకుతా వత్తా..” చెప్పాడు డేకడం ఆపకుండానే.

దొంగవీరుడు?? దొంగ.. వీరుడు?! దొంగ వీరుడు ఏవిటి?! భలే..

కుతూహలంతో ఆ గుంపు వెళ్లినవైపు వడివడిగా వెళ్లసాగాడు గణపతి. పోయి పోయి రెండు మలుపులు తిరిగాక పోతున్న గుంపు కనబడింది. కాస్త వేగం తగ్గించి వాళ్ల వెనుక వెళ్ల సాగాడు. మరో రెండు మలుపులు తిరిగి గుంపు ఓ భవనం వద్ద ఆగింది.

“ఇదే అప్పరసు గాడి కొట్టం.. బద్దలు కొట్టండి..” అరిచాడు ఆ డిండిమ.

అంతే...అందరూ తీవ్రమైన క్రోధంతో అరుస్తూ, ఆ భవనం తలుపులను, గోడలను చేతిలోఉన్న వస్తువులతో కొట్ట సాగారు. శారీరక బలం కంటే తీవ్రమైన ఆకలి ఇచ్చిన పిచ్చి బలంతో కొట్టడంతో ఆ భవనపు తలుపులు ఊడిపో యాయి. గోడలు పడిపోయాయి. అందరూ లోపలికి చొచ్చుకుపోయి లోపలున్న పెరిక సంచులను, బుట్టలను, తట్టలను భేదించి వాటిలోని వస్తువులు, తిను బండారాలు, దుస్తులు తదితరాలను లాక్కుని, వీ క్కుని తింటూ.. గంతులు వేస్తూ.. అందినవి అందినట్లు పట్టుకుని పరిగెత్త సాగారు.

మహారాజులైన అక్కను బావను, పూజారిని, ముష్టివాడిని.. అందరి ఆకలి కేకలను చూసిన గణపతికి ఆ పౌరులు ఆ భవనాన్ని పగలగొట్టి అందున్న వస్తువులను దోచుకోవడం తప్పు కాదనిపించింది.

‘ఆకలి గుంపునకు అది సహజం’ అక్కడ ఉండటం అనవసరం అనిపించి వెనుదిరిగాడు గణపతి. పోతుండగా ఎదురుగా మరి కొందరు పరుగులు పెడుతూ పోతున్నారు. మరో మలుపు తిరిగాక ఓ అశ్వ రాజవాహనం కనిపించింది. అది బహుశా తన కోసమేనని గుర్తించి చేయి ఊపాడు.

* * *

చాగి రాజ్యం.. రాజధాని బృహత్కాంచి (పెదకంచికచర్ల) పురం.కాస్త ఆవలగా నిర్మానుష్యమైన ప్రదేశంలో రథం ఆగింది. తనతో వచ్చిన సైనిక సహాయ బృందాన్ని అక్కడే ఉండమని చెప్పి సాధారణ దుస్తులతో పురంలో ప్రవేశించాడు.

పేరుకే రాజధాని కాని గ్రామానికి ఎక్కువ పురానికి తక్కువ. ప్రధానవీధిలోకి వచ్చిన గణపతి ఆశ్చర్యపోయాడు. వీధి చాలా సందడిగా ఉంది. అచ్చం అనుమకొండ వీధుల్లా. ప్రజలంతా చాలా ఉల్లాసంగా ఉత్సాహంగా, కిలకిల నవ్వుతూ హడా విడిగా ఏవేవో కొనుగోలు చేస్తూ తిరుగాడుతున్నారు. గుర్రాలు తక్కువగా ఉన్నాయి కానీ ఎడ్లబళ్లు చాలా ఎక్కువగా కనిపిస్తున్నాయి.

మఠీయలు కూడా వ్యాపార లావాదేవీలతో చాలా రద్దీగా ఉన్నాయి. పౌరులంతా బుట్టలలో సంచులలో ఏవేవో కొనుక్కుని తలపై మూటలా పెట్టుకుని తల కదలికలతో మూట పడిపోకుండా చూసుకుంటూ చేతిలో ఏదో తినుబండారం తింటూ ప్రక్కనున్న వారితో ముచ్చట్లుచెబుతూ పోతున్నారు.

ఇక్కడి వీధి దృశ్యం మడపల్లెలో కనిపించిన వీధి దృశ్యానికి పూర్తి వ్యతిరేకంగా ఉంది. అక్కడ దరిద్రం తాండవిస్తుంటే ఇక్కడ లక్ష్మి గజ్జె కట్టి ఆడుతోంది.

అలాంటి వీధులే.. అదిగో అవతల గుడి.. అక్కడ కొందరు పౌరులు గుమిగూడి ముచ్చట్లు.. ఆవల అదిగో అది మఠీయ. అమ్మకదారు హడావిడి పడిపోతున్నాడు. వీధి వీధంతా సందడి సందడి.. అందరూ నిండుగా.. బిర్రుగా తిని తిరుగుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

మడపల్లె దీనికి పూర్తిగా వ్యతిరేకంగా ఉందే... సమాజమంతా 'అమ్మా మాదా కబళం తల్లి' అని ఆకలి కేకలు వేస్తోంది. నిర్దిష్టమైన హద్దులు కూడా లేని పక్క పక్క రాజ్యాలలో.. ఎంత తేడా! పక్కగా ఓ కుర్రబృందం పెళ్లున నవ్వుతూ వెళుతుండటంతో ఆలోచనల్లో నుంచి బయటపడి వాళ్లను చూశాడు. వాళ్లు తన ఈడు వాళ్లు. ఆసక్తిగా వాళ్ల వాళ్ల వెంట నడిచాడు. అందరూ రైతు యువకులే. పంటలు బాగా పండి ఉండాలి. ధాన్యాన్ని ఇళ్లకు చేర్చుకుని పురిలలో, గాదేలలో నిలవ చేసుకుని ఉండాలి.

అలాంటి వాళ్లే ఇలా నిర్భీతిగా ఘల్లుగల్లున నవ్వుతూ తిరగగలరు.

వాళ్లను అనుసరించాడు.

ఆ కుర్రబృందం ఓ భవంతి లోపలికి వెళుతోంది. ఆ భవంతిని చూసి ఆగిపోయాడు. అది అచ్చం గా మడపల్లె లో అన్నార్తులు బద్దలుకొట్టిన భవంతిలాగే ఉంది. అంటే ఇది కూడా ఓ కోష్టాగారం కావచ్చు. కానీ పౌరులు గణపతికి ముందు వెనుకగా తాకుతూ,తోసుకుంటూ ఆ భవంతిలోకి పోతున్నారు, వస్తున్నారు. ఆశ్చర్యం మరింత పెరిగింది. అప్పుడే అక్కడున్న కాపలాదారు కాబోలు పలకరింపుగా నవ్వాడు. నవ్వక తప్ప లేదు గణపతికి. అతడు లోపలికి రమ్మన్నట్లుగా ఆహ్వాన పూర్వకంగా చేయి చాపాడు. రాజవంశజుడైన గణపతి కి తలవాల్చి పూర్తిగా వంగిన ఆహ్వానాలు తెలుసు. ఇది అలా లేదు కాని కొంత పర్వాలేదు. సరిపెట్టుకోవచ్చు.

లోపలికి కదిలాడు. లోపల విశాలమైన మందిరం కిటకిటలాడుతోంది. అప్పుడు గుర్తించాడు, అదొక వర్తక కేంద్రం. దుకాణాల సముదాయం. బియ్యం, బెల్లం, తమలపాకులు, వక్కలు, నూలు బట్టలు, పట్టుబట్టలు, కర్ర సామాగ్రి, కత్తులు, ఏవేవో హస్తకళాకృతులు, తెలియని మరెన్నో వస్తువులు. గుట్టలుగా పోసి ఉండగా వాటి వెనుక అమ్మకం దారులు చేతితో తరాజు పట్టుకుని కూర్చుని ఉన్నారు. కొనుగోలుదారులు ఏరుకుని ఆ తరాజుల్లో పెడుతుంటే వాళ్లు తూచి లెక్క చెబుతుంటే అంగీకారంగా లేదా వ్యతిరేకంగా మాట్లాడుతూ ఒప్పదం కుదిరాక తమ జోలెల్లో వేయించుకుంటున్నారు. కంచుకంలో దాచుడు అరలో ఉన్న నాణేలు తీసి ఇస్తున్నారు. కొందరు ఇవ్వకుండా ఏదో చెబితే దుకాణదారు అంగీకరించాక కొన్న వస్తువులు తీసుకుని మరో దుకాణం వైపు జరుగుతున్నారు ఆడవాళ్లు తక్కువే.. ఒకరిద్దరు కనిపించారు.

అయితే అతన్ని ఆశ్చర్యపరచింది..ఆవలగా కాస్త ఎత్తైన వేదిక లాంటి దానిపై కూర్చున్న వ్యక్తి. ఆయన దర్పంగా, హుందాగా అందరితో కలుపుగోలుగా మాట్లాడుతున్నాడు. లోపలికి చేయి చూపుతున్నాడు. కొనుగోలుదారులు, కొనకుండా కబుర్లు చెబుతున్నవాళ్లు కూడా లోపలికి పోతున్నారు. దుకాణాలను చూశాక లోపల ఏమి జరుగుతుందో చూడాలనిపించింది గణపతికి.

అటు వెళ్లాడు. ఆ వేదికను దాటి లోపలికి వెళ్లబోయాడు. దానిపైనున్న పెద్దమనిషి గణపతిని చూసి పలకరింపుగా నవ్వాడు. అతని నవ్వులో తమరు ఎవరు? అనే ప్రశ్నార్థకం ఉంది. అయినా చెప్పకుండా తలవాల్చి అడుగు ముందుకు వేశాడు. సదరు పెద్దమనిషి సహాయకుడు ఆపాడు.

"స్వామీ! తమరు ఎవరో తెలుసుకోవచ్చా?"

లోపలికి కదిలాడు. లోపల విశాలమైన మందిరం కిటకిటలాడుతోంది. అప్పుడు గుర్తించాడు, అదొక వర్తక కేంద్రం. దుకాణాల సముదాయం. బియ్యం, బెల్లం, తమలపాకులు, వక్కలు, నూలు బట్టలు, పట్టుబట్టలు, కర్ర సామాగ్రి, కత్తులు, ఏవేవో హస్తకళాకృతులు, తెలియని మరెన్నో వస్తువులు. గుట్టలుగా పోసి ఉండగా వాటి వెనుక అమ్మకందారులు చేతితో తరాజు పట్టుకుని కూర్చుని ఉన్నారు.

"పరాయిరాజ్యం నుంచి వచ్చాలే.." ఏదో చెప్పి లోపలికి వెళ్లి పోయాడు.

లోపల అంతా భోజనాలు. వెల్లిన వాళ్లు వెల్లినట్లు వరుసలో కూర్చుంటున్నారు. కొందరు ఆవలగా ఉన్న నీటి తొట్టెల వద్దకు వెళ్లి చేతులు ముఖాలు కడుక్కుని తర్వాతే వరుసలో కూర్చుంటున్నారు. గణపతి నిలబడి ఆ భోజనాల పద్ధతి, ఆహార పదార్థాలను వివరంగా చూస్తున్నాడు.

అతనికి ఆకలి కాదు.. పరిశీలన. ఆర్థిక స్థాయి పరిశీలన!

భోజన పదార్థాలన్నీ చూపులకు భేషుగ్గా కనిపిస్తున్నాయి. అయిదారేడురకాల కూరలు, సజ్జాన్నం, వరిఅన్నం, మట్టిచిప్పలనిండా పెరుగు, పేరుడు నెయ్యి.. ఘుమఘుమలు అతని ముక్కుపుటాలకు సోకి నాలుకపై లాలా జలం ఊరుతోంది.

'మృష్టాన్న భోజనమే పెడుతున్నారు' అనుకుంటూ వెనుదిరిగి చూశాడు. చూసి గతుక్కుమన్నాడు.

ఆ పెద్దమనిషి సహాయకుడు దూరం నుండే అటూ ఇటూ తిరుగుతున్న మనుషుల మధ్య నుండి గణపతిని చూస్తున్నాడు. ఇద్దరి చూపులు కలుసుకున్నాయి. ఇద్దరూ మామూలుగా ఉండలేకపోయారు. సహాయకుడు మనుషులను తప్పుకుని భోజన వరుసలను దాటుకుని గణపతి వద్దకు వచ్చాడు. చిరునవ్వు ప్రకటిస్తూనే, "అన్నీ పరిశీలిస్తున్నారు. భోజనం చేయకుండా.." అన్నాడు ప్రశ్నార్థకంగా. "చెప్పానుగా.. పరాయి రాజ్యం.. నతవాడి.." చటుక్కున ఆపి అతని ముఖంలోకి చూశాడు.

ఊహించినట్లే అతని ముఖంలో అసహ్యం కనిపించింది.

అతిథిని ఆహ్వానించి పెడతారు. అదే ముష్టివాడుగా అనిపిస్తే పో పొమ్మని అసహ్యించుకుంటారు.

ఎవరు అతిథి.. ఎవరు ముష్టివాడు..

నతవాడి వాడిగా చెప్పుకున్న గణపతిని కూడా ఆ సహాయకుడు రోతగా ముష్టివాడిగానే చూశాడు. గణపతి ముందే ఊహించాడు కాబట్టి అతన్ని దాటి ఆ వేదిక పెద్ద వద్దకు పోబోయాడు. ఆ సహాయకుడు చటుక్కున అడ్డు పడ్డాడు. "నతవాడి ముష్టివాళ్లకు ఇక్కడ ప్రవేశమే లేదు. నీ పేరు చెప్పు?" అన్నాడు.

పేరు నచ్చితేనే శెట్టితో మాట్లాడవచ్చు అన్నట్లుంది అతగాడి ప్రశ్న.

చెప్పబోయి తమాయించుకుని "గణప్ప" అన్నాడు.

వాడి ముఖంలో రంగులు మారాయి.

"అంటే.. నువ్వు కన్నడిగుడివా..?"

ఇప్పుడా ప్రశ్నకు గణపతి ముఖం రంగు మారింది.

"అంటే.. నా పేరు అది. కన్నడ ఏవిటి.. నేను తెలుగువాడిని. నా భాష తెలుగు. నాకు కన్నడ అస్సలు రాదు." అనేశాడు గబగబా.

అంతే. వాడు కొట్టినంత పని చేశాడు. తోసేశాడు.

"పో..పో... నతవాడివాడివి. పైగా తెలుగువాడినని బోర విరుచుకు చెబుతున్నావ్. నీకు శెట్టిగారితో మాటలా.. నడువ్ నడువ్.."

వస్తూ పోతున్నవాళ్లకు తగిలి తూలి గింగరాలు తిరిగాడు. చటుక్కున ఓ వ్యక్తి అతన్ని పట్టుకున్నాడు.

"అరె.. పడేవు బాబూ.. జాగ్రత్త.."

గణపతికి పిచ్చికోపం వచ్చింది. చివ్వున తిరిగి వాడివైపు పోబోయాడు. పట్టుకున్న వ్యక్తి కదలనివ్వక మరింత బిగించి పట్టుకున్నాడు.

''వద్దు వద్దు. చూస్తే బలిష్టుడివే. వాడ్ని కొట్టగలవ్. కానీ ప్రయోజనం ఏముంది?. పద పద.. పద పోదాం.."

బయటకు లాక్కుపోయాడు. వదలకుండా పట్టుకుని ఓ మలుపు తిరిగి ఓ ఇంటి అరుగుపై కూర్చోబెట్టాడు.

అప్పుడు చూశాడు గణపతి ఆ కొత్త వ్యక్తిని. పండితుడు. విద్యావేత్త కావచ్చు.. కాస్త కురచగా బొద్దుగా చామన చాయ. ముఖంలో విద్వత్తు కనిపిస్తోంది. భృకుటి మధ్య చిన్న చుక్కంత ఎర్రబొట్టు..

"ఆ సమయశెట్టికి ఈమధ్య కుటిలత్వం పెరిగిపోయింది. భాష పిచ్చి ఎక్కువయ్యింది." అన్నాడా పండితుడు.

గణపతికి అంతా గందరగోళంగా ఉంది.అసలు తనేవ్వడు.. ఇక్కడికి ఎందుకు వచ్చాడు?ఆ లోపలికి ఎందుకు వెళ్లాడు? వాడెందుకు తోసేశాడు? నతవాడి వాడ్ని అసగానే అంత అసహ్యం ఎందుకు కలిగింది? ఫ్చ్!!

చాలా చిరాగ్గా ఉంది గణపతికి.

పండితుడు మళ్లీ అడిగాడు, "ఆకలిగా ఉందా.. ఏమైనా తింటావా? ఏమైనా నాణేలు ఉన్నాయా?" అన్నాడు.

"అవన్నీ అలా ఉంచండి. అసలు వాడి ప్రవర్తన అలా ఉందేవిటి?" అడిగాడు విభ్రమంగా.

"అది చాగి సమయశెట్టి కొట్టారం.అంటే తెలుసా? ఆయన వ్యాపార కేంద్రం. ఇక్కడే సరుకులన్నీ జమ చేసుకుని పరీక్షలన్నీ అయ్యాక వర్తక బిడారు బయలు దేరుతుంది. బిడారు వస్తువులను కూడా ఇక్కడ అమ్మకానికి పెడతారు. ఎవరైనా కొనుక్కోవచ్చు. వచ్చిన వారందరికీ భోజన ఏర్పాట్లు కూడా చేస్తాడు. అంతవరకు బావుంది. కాని అతనికిప్పుడు ప్రాంతీయ భావనలు, భాషాపేక్ష ఎక్కువయ్యాయి."

గణపతికి ఏమీ అర్థం కాలేదు. "అంటే??"

"అతని పేరు తిమ్మరుసు." చెప్పి ఆపాడు ఆ పండితుడు.

"తిమ్మరుసా.. అయితే??" గణపతి మరో ప్రశ్న.

"అంటే అతడు కన్నడిగుడు."

"అయితే ఏవిటండి?" అసహనంతో అన్నాడు.

"అదే చెప్తున్నాను. ఇంతవరకు మన తెలుగునేలపై ఇక్కడ ఈ పీఠభూమి రాజ్యాల్లో తెలుగు, కన్నడ భాషలు పెనవేసుకునిపోయి ఉన్నాయి. మన చుట్టు ప్రక్కల రాజ్యాల్లో తెలుగు, మరాఠం.. దిగువ రాజ్యాల్లో తెలుగు, తమిళం.. అంతా రెండూ కలిపి మాట్లాడటడంతో అందరికి అర్థం అవుతోంది. కానీ రానురానూ రెండు విడిపడ్డాయి. వేరువేరై పోయాయి. అప్పటినుండి మనుష్యులలోకూడా తేడా వచ్చేసింది. ఊళ్లో బలమైనవ్యక్తి తెలుగువాడైతే తెలుగువాళ్లను. కన్నడవాడితే కన్నడవాళ్లను అభిమానించడం.. వాళ్లకు మాత్రమే సహకరించడం జరుగుతోంది. ఈ సమయశెట్టి కన్నడిగ. లోపల అమ్మకం దారులంతా కన్నడవాళ్లే. వాళ్లనే ఈ తిమ్మ రుసు ప్రోత్సహిస్తాడు.. సహకరిస్తాడు."

గణపతికి కొత్త విషయాలను వింటున్నట్లు.. ఈ నేలపై కొత్త విభజనను చూస్తున్నట్లుంది.

"అందుకే చోళరాజులు, చాళుక్యరాజులు మన నేలను వదిలిపోవాలి. ఇంతకాలం మేము తెలుగు వాళ్లమే... ఇక్కడే పుట్టాం. ఇక్కడే ఉంటాం. ఈ నేలను మేమే పాలిస్తాం' అంటున్నవాళ్లు ఇప్పుడు మా భాష కన్నడం అంటున్నా రు. ఇప్పుడు వాళ్ల బండారం బయటపడ్డది. భాషలు స్పష్టమయ్యాక మనం మన తెలుగుభాషను ప్రోత్సహించుకోవాలి. అంతేకాదు రక్షించుకోవాలి." అన్నాడా పండితుడు

చాగిరాజ్యం, నతవాడి రాజ్యం చూశాక.. మేనత్త గారి రాజ్యమైన కోట రాజ్యాన్ని చూద్దామన్న ఆలోచన రాగానే వేగంగా వచ్చేశాడు. వరుసకు మేనత్త అయిన నాగమాంబ, మామ బేతరాజు..చెప్పకుండా వచ్చేసిన కాకతీయ ప్రభువైన మేనల్లుడు గణపతిదేవుని చూసి ఆనందంతో తలమునకలయ్యారు. దినమూ గొప్ప ఆతిథ్యం ఇస్తున్నారు.

చాలా ఆవేశంగా. గణపతికి ఆయన చెప్పిన అంశాలు ఆయన వ్యక్తిగతం అనిపించలేదు. అవి సామాజికాంశాలుగా తోచాయి.

అతన్ని మరిన్ని ప్రశ్నలు వేద్దామని భావించాడు కాని అప్పటికే అతన్ని మరి కొందరు చుట్టు ముట్టడంతో చేసేదిలేక ముందుకు కదిలాడు.

అతని ఆలోచనలన్నీ రెండు రాజ్యాల ప్రజలు అంటే రెండు వేరువేరు జాతులా.. రెండు వేరువేరు ప్రాంతాలా.. కాదు కదా. మరి నతవాడిరాజ్యం ఎందుకు అలా ఉంది.. చాగిరాజ్యం ఇలా ఎందుకు ఉంది??

* * *

ధాన్యకటకం రాజప్రాసాదం, కోట రాజ్యం.

చాగిరాజ్యం, నతవాడి రాజ్యం చూశాక.. మేనత్త గారి రాజ్యమైన కోట రాజ్యాన్ని చూద్దామన్న ఆలోచన రాగానే వేగంగా వచ్చేశాడు. వరుసకు మేనత్త అయిన నాగమాంబ, మామ బేతరాజు..చెప్పకుండా వచ్చేసిన కాకతీయ ప్రభువైన మేనల్లుడు గణపతిదేవుని చూసి ఆనందంతో తలమునకలయ్యారు. దినమూ గొప్ప ఆతిథ్యం ఇస్తున్నారు.

'సందేహం లేదు. ఇది మహా సౌభాగ్యవంతుల రాజ్యం' అనుకున్నాడు తొలి చూపులోనే. ఆ వీధులు, భవనాలు, మనుషులు.. వారి నిబ్బరం, ఆత్మ విశ్వాసపు కదలికలు.. కబుర్లు చెప్పుకుంటున్న బృందాలు, సైనికుల కదలికలు, పట్టణ వేగుల పరిశీలనలు.. ఒకటేమిటి.. అన్ని అతన్ని అబ్బుర పరచాయి.

గణపతి అన్నిటిని పోల్చి చూస్తోంది నతవాడి ప్రజలతో..

అతను ఎప్పుడూ వీధులలో తిరుగుతూ అనుమకొండ ప్రజలను కూడా చూడలేదు. కాని అదే పురంలో పుట్టి పెరిగినవాడు కాబట్టి ఓ అంచనా ఉంది. కాని అతడు విస్తుపోయి చూసింది ఆకలిదప్పులతో నకనకలాడుతున్న నతవాడి ప్రజలను. ఆ దృశ్యమే అతన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. వెనువెంటనే చూసిన చాగిరాజ్య ప్రజలు అందుకు భిన్నంగా.. ఉండవలసిన సాధారణ స్థితిగతులతో ఉన్నారు.

కాని ఈ ధరణికోట సమాజం మరికొంత ఉన్నతంగా.. ధనధాన్య భోగ భాగ్యాలతో తులతూగుతున్నదని గుర్తించాడు. మామ బేతరాజును అడుగగా ధాన్యకటకం చూడానికి అనుజ్ఞ ఇస్తూ ఓ ఉన్నతాధికారిని వెంటనిచ్చి పంపాడు.

వీధులన్నీ తిరిగాడు. సాధారణ పౌరులతో మాట్లాడాడు. వాణిజ్య ప్రముఖులతో మంతనాలు జరిపాడు. వేరువేరు నియోగాలను పరిశీలించాడు. ప్రధానులనూ, ఆమాత్యులను పలకరించి తన సందేహాలను నివృత్తి చేసుకు న్నాడు. ఆఖరుగా అర్థమైంది ఏవిటంటే ఈ రాజ్యం గొప్ప ధాన్యాగారం. ఇప్పుడే కాదు, ధాన్యం అనేది పుట్టిన నాటి నుండి.. అందుకే ఇది ధాన్యకటకం!

(సశేషం)



ట్రంప్ వింత చేష్టలు, విచిత్ర నిర్ణయాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో విచిత్ర నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడానికి, అమెరికా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి తన నాలుగేళ్ల అధ్యక్ష పదవీ కాలాన్ని అంకితం చేయబోతున్నట్టు ఎన్నికల ప్రచార సమయంలోనే కాక, ఎన్నికల్లో విజయం సాధించి పదవి చేపట్టిన అనంతరం కూడా పదే పదే ప్రకటించిన ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సమర్థతను మెరుగుపరిచే ఉద్దేశంతో డిపార్ట్ మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డి.ఓ.డి.ఇ) పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ప్రసిద్ధ పారిశ్రామికవేత్త, ఆర్థికవేత్త, టెక్నాలజీ కుబేరుడు ఎలాన్ మస్క్‌ను ఆ సంస్థకు అధిపతిగా నియమించారు. ఈ సంస్థకు అధిపతిగా మస్క్‌ను, లేదా మరో అపర కుబేరుడు, టెక్నాలజీ అధిపతి వివేక్ రామస్వామిని నియమించాలని ట్రంప్ ఆలోచించి చివరికి మస్క్‌కే అవకాశం ఇచ్చారు. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడంతో పాటు, సుమారు రెండు లక్షల అనవసర ఉద్యోగులను తొలగించడం, ఆర్థిక వనరులను సద్వినియోగం చేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యాలు. గత ఏడాది నవంబర్ నెలలోనే ఈ సంస్థ ఏర్పాటుపై ఆర్భాటంగా ప్రకటన చేసినప్పటికీ, అది ఈ ఏడాది జనవరి తర్వాతే ఏర్పడింది. ఈ సంస్థ 2026 నాటికి తన లక్ష్యాలను పూర్తి చేయవలసి ఉంటుంది.

అయితే, ట్రంప్ మనసులో ఏ పురుగు దూరిందో కానీ, మరో ఎనిమిది నెలల్లో ఈ సంస్థ తన లక్ష్యాలను పూర్తి చేయబోతోందనగా హఠాత్తుగా ఈ సంస్థను రద్దు చేశారు. ప్రభుత్వంలోని అనేక విభాగాల ఖర్చులను గణనీయంగా తగ్గించామని, దేశ ఆర్థిక వ్యవస్థను అనేక విధాలుగా పరిపుష్టం చేశామని ట్రంప్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఈ ప్రకటనలకు, ఈ నిర్ధారణలకు ఎక్కడా ఆధారాలు కనిపించడం లేదు. ప్రభుత్వ ఖర్చులు తగ్గాయనడానికి, ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందనడానికి అనుకూలంగా ప్రభుత్వం ఇంత వరకూ గణాంక వివరాలను చూపించలేదు. అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్టుగా ఎలాన్ మస్క్ మీద కోపాన్ని ఆయన ఈ డోగ్ సంస్థ మీద చూపించారా అన్న సందేహాలను అక్కడి అధికారులే వ్యక్తం చేస్తున్నారు. డోగ్ సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలనన్నిటినీ ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ (ఓపీఎమ్)కు అప్పగించారు. ఈ సంస్థ ఉద్యోగులను ఇతర ప్రభుత్వ విభాగాలకు బదిలీ చేశారు కూడా.

ఆకస్మిక మార్పులు

ట్రంప్ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనకు అత్యంత సన్నిహితుడుగా మెలగిన ఎలాన్ మస్క్ ఈ డోగ్ సంస్థ ఏర్పాటుకు ట్రంప్‌ను ఒప్పించారు. ఆయన సలహా ప్రకారమే ట్రంప్ దీన్ని ఏర్పాటు చేసి, దాని బాధ్యతలను మస్క్‌కు అప్పగించారు. మస్క్ కూడా ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం మీద కసరత్తు ప్రారంభించారు. ఇందుకు గానే అనేక కార్యక్రమాలు రూపొందించి లక్ష్య సాధనలో చాలా దూరం వచ్చారు. డోగ్ కోసం పనిచేయడానికి ఆయన తన వాణిజ్య వ్యవహారాలు, కార్యకలాపాలను పక్కన పెట్టేశారు. మరో ఎనిమిది నెలల్లో లక్ష్యాలను పూర్తి చేసి, అమెరికా ఆర్థిక వ్యవస్థను మళ్లీ పట్టాల మీదకు ఎక్కించడానికి ఉధృతంగా ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో ట్రంప్ హఠాత్తుగా ఈ సంస్థను మూసేయడం దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడానికి ఉన్న ఏకైక అవకాశాన్ని ట్రంప్ ఈ విధంగా అడ్డుకోవడంపై సర్వత్రా విమర్శలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.

"డోగ్ సంస్థను మూసేశాం. ఆ సంస్థ ఇక పని చేయదు" అని ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్మెంట్ సంస్థ డైరెక్టర్ స్కాట్ కూపర్ రాయిటర్ వార్తా సంస్థకు తెలియజేశారు. ఇది ఇక కేంద్రీకృత వ్యవస్థగా పనిచేసే అవకాశం లేదని కూడా ఆయన ప్రకటించారు. ప్రభుత్వంలో సమూల సంస్కరణలకు మార్గం సుగమం చేస్తుందని భావించిన సంస్థ ఎటువంటి ఫలితాలూ ఇవ్వకుండానే మూత పడుతుందని ప్రభుత్వ వర్గాలు కూడా ఊహించలేదు. ప్రభుత్వంలోని అనేక విభాగాలవల్ల దేశానికి పెద్దగా ప్రయోజనం లేదని, అవన్నీ దేశ ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా తయారయ్యాయని, కొన్ని శాఖలను బడ్జెట్ కేటాయింపులను కూడా తగ్గించాల్సిన అవసరం ఉందని, కొన్ని సంస్థల బాధ్యతలను, లక్ష్యాలను మార్చాల్సిన అవసరం కూడా ఉందని ట్రంప్ భావించారు. అందుకు తగ్గట్టు మస్క్ చర్యలు రూపొందించడం ప్రారంభించారు. ఈ మధ్యనే మస్క్ ఒక సదస్సులో ప్రసంగిస్తూ, "ప్రభుత్వ శాఖలో వృథా వ్యయం అంచనాలకు మించి పెరుగుతోంది. దాదాపు ప్రతి ప్రభుత్వ శాఖకు అధిక వ్యయంతోనూ, వృథా వ్యయంతోనూ సంబంధం ఉంది. దీన్ని సమూలంగా సంస్కరించి, దేశాన్ని ఆర్థికంగా మళ్లీ అగ్ర భాగాన నిలబెట్టడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం" అని ప్రకటించారు.

అబద్ధపు ప్రచారాలు

అయితే, డోగ్‌ను మూసేసిన తర్వాత ఆ సంస్థ తరపున ప్రభుత్వ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖల్లో కోట్లాది డాలర్ల మేరకు వృథా వ్యయాన్ని తగ్గించామని ప్రకటించారు. సుమారు 214 బిలియన్ డాలర్లను ఆదా చేయగలిగామని కూడా ఆయన తెలిపారు. అయితే, ఇందుకు సంబంధించిన వివరాలను మాత్రం వెల్లడించలేదని ఆర్థిక నిపుణులు తెలిపారు. వచ్చే ఏడాది జూలైలో ఈ సంస్థను మూసేసేనాటికి సాధించాల్సిన లక్ష్యాలను ఇప్పటికే సాధించినట్టుగా అధికార ప్రతినిధి చేసిన ప్రకటనను ప్రభుత్వంలోని ఆర్థిక నిపుణులు సైతం గట్టిగా నిలదీస్తున్నారు. గత మే నెలలో ట్రంప్, మస్క్‌ల మధ్య విభేదాలు తలెత్తినప్పటి నుంచి ట్రంప్ ప్రభుత్వానికి డోగ్ సంస్థ మీద ఆసక్తి పోయిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ ప్రభుత్వం నుంచి ఆశించిన మద్దతు, ప్రోత్సాహం కరువవడంతో మస్క్ ఈ డోగ్ బాధ్యతలకు స్వస్తి చెప్పి, తన వాణిజ్య కార్యకలాపాలను తిరిగి భుజానికెత్తుకున్నారు. మే వరకూ సుమారు

రెండు లక్షల మంది అదనపు ఉద్యోగులకు స్వస్తి చెప్పామని, 75 వేల మంది ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణకు అవకాశమిచ్చి, పరిహారం చెల్లించి పంపించేశామని డోగ్ ఎగ్జిక్యూటివ్ ఒకరు వెల్లడించారు.

ప్రభుత్వంలో కొత్త నియామకాలను ఆపేస్తూ డోగ్ నిర్ణయం తీసుకుంది. దీనికి అప్పట్లో ట్రంప్ ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపింది. డోగ్ సంస్థ మూతబడిన తర్వాత నియామకాల రద్దును ప్రభుత్వం సడలించింది. ట్రంప్ ప్రభుత్వమే వృథా వ్యయాన్ని, అదనపు నియామకాల్ని, అవినీతిని తగ్గించడానికి చర్యలు తీసుకుంటోందని, ఇదంతా ట్రంప్ పర్యవేక్షణలో సాగుతోందని ప్రభుత్వ అధికార ప్రతినిధి లిజ్ హూస్టన్ వెల్లడించారు. గత మే నెలలో మస్క్ ఈ సంస్థ నుంచి నిష్క్రమించిన తర్వాత ఈ సంస్థ వారం రోజుల క్రితం వరకు ట్రంప్ ప్రభుత్వ పర్యవేక్షణలోనే కొనసాగింది. అయితే, ఇది నిర్దేశిత లక్ష్యాలను గానీ, తనకు అప్పగించిన బాధ్యతలను గానీ పూర్తి చేయలేదు. ట్రంప్ ప్రభుత్వం క్రమక్రమంగా ఈ సంస్థను బలహీనపరచి వారం రోజుల క్రితం పూర్తిగా మూసేసింది. కాగా, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం, అదనపు ఉద్యోగులను తొలగించడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం వంటి చర్యలేవీ ప్రస్తుతం ప్రభుత్వంలో అమలు జరగడం లేదని ప్రభుత్వ ఆర్థిక నిపుణులు సమావేశాల్లోనూ, చర్చలు, గోష్ఠుల్లోనూ అన్యాపదేశంగా బయటపెడుతూనే ఉన్నారు.

ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించకపోగా, ట్రంప్ చివరికి డోగ్ మీద కూడా భారీగా నిధులు వృథా చేశారని, దాన్ని అర్థాంతరంగా మూసేయడం వల్ల లక్ష్యాలు, ఆశయాలు నెరవేరకపోగా సమయం వృథా, నిధుల వృథా జరిగిందని ఆయన రిపబ్లికన్ పార్టీ సహచరులు విమర్శలు, వ్యాఖ్యానాలు చేస్తున్నారు. మేకింగ్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా) అనే ఆయన నినాదం ఇంత వరకూ రూపుదిద్దుకోవడం కూడా జరగలేదని వారు విమర్శించారు. ప్రభుత్వ వ్యయాన్ని కనీసం రెండు ట్రిలియన్ డాలర్ల మేరకు తగ్గించాలన్న సదాశయం నెరవేరే అవకాశం కనిపించడం లేదని వారు వ్యాఖ్యానించారు. అమెరికా ఆర్థిక వ్యవస్థలో సమూల సంస్కరణలు చేపట్టడానికి లభించిన చక్కటి అవకాశానికి ట్రంప్ తన ఈగో సమస్యలతో అర్థాంతరంగా సమాధి కట్టేశారని కూడా వారు విమర్శించారు.

జి.రాజశేఖర్, సీనియర్ జర్నలిస్ట్

జ్యేష్ఠ కార్యకర్త రేవా కోటేశ్వరరావు కన్నుమూత

ఆర్ఎస్ఎస్ జ్యేష్ఠ కార్యకర్త రేవా కోటేశ్వరరావు (90) వరంగల్ – డాక్టర్స్ కాలనీలోని స్వగృహంలో నవంబర్ 29న కన్నుమూశారు. సంఘ విస్తరణ కోసం తెనాలి నుండి 70 ఏళ్ల క్రితం వరంగల్ జిల్లాలోని సూర్యాపేటకు ప్రచారక్‌గా వచ్చారు. ఆ తరువాత గృహస్థ జీవనం స్వీకరించి వరంగల్ హైస్కూల్లో హిందీ పండిట్‌గా పనిచేస్తూ స్థిరపడ్డారు. వరంగల్ జిల్లా కార్యవాహగా, బౌద్ధిక్‌ప్రముఖ్‌గా, వరంగల్ విభాగ్ కార్యవాహగా, విభాగ్ సంఘచాలక్‌గా, 1996లో పశ్చిమ ఆంధ్రప్రదేశ్ ప్రాంత సహకార్యవాహగా పనిచేశారు. వరంగల్ విభాగ్‌లో సంఘ పనిని స్థిరపరిచేందుకు విశేష ప్రయత్నాలు చేసిన కార్యకర్తల్లో రేవాజీని ప్రముఖంగా పేర్కొనవచ్చు. ప్రతి శనివారం సాయంత్రం పాఠశాల నుండి నేరుగా గ్రామాలకు పర్యటనకు వెళ్లి, అక్కడి శాఖల్లో పాల్గొని తిరిగి సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చేవారు. నిరంతర పర్యటనతోపాటు పనిని సమన్వయం చేయడంలో దిట్ట. 1975లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా అజ్ఞాతంలో పనిచేస్తున్నప్పుడు వారి కదలికలపైన, వారి ఇంటిపైన పోలీసులు విశేషమైన నిఘా పెట్టేవారు. అయినప్పటికీ వారు పోలీసులకు చిక్కకుండా ఉద్యమాన్ని విజయవంతం చేస్తూ జైల్లో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకునేవారు. నక్సల్స్ కారణంగా సంఘ కార్యకర్తల మనోధైర్యం చెదిరిపోకుండా ఉండేందుకు విశేష ప్రయత్నం చేస్తూ వారి వికాసంపట్ల ప్రత్యేక దృష్టిసారించేవారు. వివిధ క్షేత్రాల ఎదుగుదల కోసం శ్రమించారు.

వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాలలో జరిగిన డాక్టర్జీ శతజయంతి ఉత్సవాల సమయంలో కీలకపాత్ర పోషించారు. అప్పుడే సేవా కార్యక్రమాల కోసం సేకరించిన నిధికి వరంగల్ కేంద్రంగా వ్యవస్థ ఏర్పాటు చేయడంలో నిర్ణయాత్మక పాత్ర వహించారు. గురూజీ శతజయంతి ఉత్సవాలలో, రామజన్మభూమి ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించారు. జిల్లాకు రామజ్యోతి రథం వచ్చిన సందర్భంగా ఆయన స్వయంగా రథంలో కూర్చుని గ్రామ, గ్రామాన పర్యటిస్తూ రామాలయ నిర్మాణం ఆవశ్యకతను ప్రజల మనస్సులలో ఆవిష్కరించారు.

వరంగల్ సంఘ కార్యాలయ నిర్మాణంలో స్థల సేకరణ నుండి భవన నిర్మాణం వరకు ఆయన శ్రమించారు. వయోభారంతో సంఘ బాధ్యతల నుండి విరమించుకున్న తర్వాత ఆరోగ్యం సహకరించకున్నా వరంగల్ డాక్టర్స్ కాలనీలో శాఖను ప్రారంభించి ముఖ్య శిక్షగా బాధ్యత నిర్వహించారు. లోకహితం మాసపత్రికను ప్రతి ఇంటికి చేరేలా చిరునామాలు సేకరించి పాఠకుల సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశారు. 1960, 1970 దశకాలలో జాగృతి పత్రికకు విశేషంగా వ్యాసాలు అందించారు. జాగృతి పత్రిక శ్రేయోభిలాషిగా ప్రతి దీపావళి సంచికను పూర్తిగా చదివి విశ్లేషణ చేసేవారు. సంఘ శతాబ్ది సందర్భంగా అక్టోబర్‌లో ముద్రించిన జాగృతి ప్రత్యేక సంచికను చదివి ప్రశంసించారు. సంఘ శతాబ్దిని పురస్కరించుకొని జరిగిన విజయదశమి ఉత్సవంలో శరీరం సహకరించకపోయినా శక్తి కూడగట్టుకొని వారు పాల్గొన్నారు.

వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు డాక్టర్ రేవా నాగానంద్ సూర్యాపేట జిల్లా తొండ తిరుమలగిరిలో ఆయుర్వేద వైద్యులుగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. రెండవ కుమారుడు రేవా కేశవకుమార్ వరంగల్‌లో పంథినిలో గో ఆధారిత సేద్యం చేస్తున్నారు. కుమార్తె శివరాత్రి అనురాధ గృహిణి.

ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సంఘచాలక్ బర్ల సుందర్ రెడ్డి, కార్యవాహ కాచం రమేష్, ప్రచారక్ లింగం శ్రీధర్, దక్షిణక్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్, ప్రచారక్ ప్రముఖ్ గొట్టుముక్కల భాస్కర్, వనవాసి కల్యాణ పరిషత్ అఖిలభారత కార్యకారిణి సభ్యులు కొరిగింజ రామచంద్రయ్య తదితరులతోపాటు వివిధ క్షేత్ర ప్రముఖులు రేవా కోటేశ్వరరావు పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈశాన్య భారత రాష్ట్రం అస్సాం ప్రభుత్వం ఇటీవల చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రంలో ఎవరైనా ఒకటికన్నా ఎక్కువ వివాహాలు చేసుకోకూడదు. ఇలాంటి వివాహాలకు చట్టబద్ధత ఉండదు. ఇటీవలే మంత్రి మండలి ఆమోదం పొందిన అసోం ప్రొహిబిషన్ ఆఫ్ పాలిగమీ బిల్లు-2025 (అస్సాం బహు భార్యత్వ నిషేధ బిల్లు -2025)ను ఆ రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాల తొలిరోజు నవంబర్ 27న ప్రవేశ పెట్టారు. సభ ఆమోదంతో అది చట్టరూపాన్ని సంతరించుకుంది. ఈ బిల్లును ఆమోదించడానికి ముందు అసెంబ్లీలో చర్చ జరిగింది.

అస్సాంలో బహు

ఈ కొత్త చట్టం ప్రకారం.. ఎవరైనా బహు భార్యత్వానికి పాల్పడితే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుంది. మొదటి వివాహం చెల్లుబాటులో ఉన్నప్పుడు లేదా విడాకుల ద్వారా రద్దు కానప్పుడు మరొకరిని వివాహం చేసుకోవడాన్ని ఈ చట్టం బహుభార్యత్వంగా నిర్వచించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ అసెంబ్లీలో జరిగిన చర్చకు సమాధానం ఇచ్చారు. ఈ చట్టాన్ని తీసుకురావడానికి కారణాలకు వివరించారు.

మహిళలకు న్యాయం చేసే చట్టం

బహు భార్యత్వ నిషేధ చట్టం ఇస్లాం సహా ఏ మతానికి వ్యతిరేకం కాదని హిమంత బిశ్వ శర్మ స్పష్టం చేశారు. ముస్లింలకు ఉద్దేశించే ఈ బిల్లును తెచ్చారనే ఆరోపణను తోసిపుచ్చారు ''ఇస్లాం బహుభార్యత్వాన్ని ప్రోత్సహించదు. ఈ బిల్లు ఆమోదం పొందితే.. మీరు నిజమైన ముస్లింగా ఉండటానికి అవకాశం లభిస్తుంది. నిజమైన ముస్లింలు ఈ చట్టాన్ని స్వాగతిస్తారు. టర్కీ వంటి దేశాలు కూడా బహుభార్యత్వాన్ని నిషేధించాయి. పాకిస్తాన్‌లో కూడా ఆర్బిట్రేషన్ కౌన్సిల్ ఉంది'' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కొత్త జీవిత భాగస్వామి దగ్గర మునుపటి వివాహాన్ని దాచడం నేరం. ఇందుకు పదేళ్ల దాకా జైలు శిక్ష పొడిగించవచ్చు. ఈ చట్టం కింద దోషిగా తేలిన వ్యక్తి రాష్ట్రం నిధులు సమకూర్చే ప్రభుత్వ ఉద్యోగానికి, అస్సాంలో జరిగే ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హుడు. పురుషులు చేసుకున్నా ఒకటికి మించి వివాహాల మహిళలు ఎదుర్కొంటున్న బాధను దృష్ట్యా సమాజాన్ని శాస్త్రీయంగా నియంత్రించడమే ఈ చట్టం లక్ష్యం. బాధిత మహిళలకు పరిహారం అందించే నిబంధనను కూడా ఉంది. ఇందు కోసం కొత్తగా నిధిని ఏర్పాటు చేసి బాధిత మహిళలకు పరిహారం అందజేస్తారు.

షెడ్యూల్డ్ తెగలకు వర్తించదు

భారత రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో పేర్కొన్న గిరిజన ప్రాంతాలకు, షెడ్యూల్డ్ తెగలకు ఈ చట్టం నుంచి మినహాయింపు ఇచ్చారు. అంటే వారి సాంప్రదాయ ఆచార వ్యవహారాలకు భంగం కలగకుండా చూశారు. రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ కింద ఉన్న బోడోలాండ్ టెరిటోరియల్ ప్రాంతం దిమా హసావో, కర్బి అంగ్లాంగ్, పశ్చిమ కర్బి అంగ్లాంగ్ వంటి కొండ జిల్లాలకు ఈ చట్టం వర్తించదు.

ఉమ్మడి పౌరస్మృతి దిశగా..

వచ్చే ఎన్నికల్లో మరోసారి తమ పార్టీ మరోసారి గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేశాక అసెంబ్లీ సమావేశాల మొదటి సెషన్‌లోనే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని తీసుకొస్తానని హిమంత బిశ్వ శర్మ ప్రతిజ్ఞ చేశారు. బహుభార్యత్వ నిషేధ చట్టం అస్సాంలో యూసీసీ వైపు వేసిన మొదటి అడుగు అని తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్యోగులు రెండో పెళ్లి చేసుకోకూడదని, ఇది సర్వీస్

బిచ్చమెత్తుకుంటున్నా వరస పెళ్లిళ్లా?

భార్యలను పోషించే ఆర్థిక స్తోమత లేని ముస్లిం పురుషుడు బహుభార్యాత్వం పాటించకూడదని కేరళ హైకోర్టు ఇటీవల స్పష్టం చేసింది. బహుభార్యాత్వం ఇస్లాంలో ఒక హక్కు కాదని, మినహాయింపు మాత్రమేనని న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ మాసంలోనే జస్టిస్ పి.వి. కున్హికృష్ణన్ ఈ తీర్పు ఇచ్చారు.

ఒక ముస్లిం భిక్షాటన చేస్తూ వరుసగా వివాహాలు చేసుకోవడాన్ని ఆమోదించలేమని అన్నారు. పెరింతల్మన్నకు చెందిన 39 ఏళ్ల మహిళ తన భర్త నుంచి నెలకు రూ.10,000 భరణం కోరుతూ హైకోర్టును ఆశ్రయించింది. ఆమె భర్త 46 ఏళ్ల అంధుడు. భిక్షాటన చేస్తూ జీవిస్తున్నాడు. గతంలో ఆమె ఇదే పిటిషన్‌ను కుటుంబ కోర్టులో దాఖలు చేయగా.. అడుక్కుని జీవించే వ్యక్తి భరణం చెల్లించమని ఆదేశించలేమని కోర్టు ఆమె పిటిషన్‌ను కొట్టివేసింది. ''ఒక భిక్షగాడి పాత్రలో చేయి పెట్టొద్దు'' అని మలయాళీ సామెతను వ్యంగ్యంగా ప్రస్తావించింది. అయితే తన భర్త అంధుడైనప్పటికీ హింసిస్తున్నాడని, మూడో వివాహం చేసుకుంటానని బెదిరిస్తున్నాడని ఆ మహిళ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై న్యాయస్థానం స్పందించింది. భార్యను పోషించే స్తోమత లేని వ్యక్తి ఎక్కువ వివాహాలు చేసుకోవడం ఇస్లాం ప్రకారం కూడా సమ్మతం కాదు అని స్పష్టం చేసింది. అవిద్య వల్లనే ఇలాంటి వివాహాలు జరుగుతున్నాయని, భిక్షాటన చేస్తూ వరుసగా వివాహాలు చేసుకోవడం ఆమోదయోగ్యం కాదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ''ఒక ముస్లిం పురుషుడు భార్యలందరికీ న్యాయం చేయగలిగితే మాత్రమే ఒకటి కంటే ఎక్కువ వివాహాలు చేసుకోవడం ఆమోదయోగ్యం'' అని ధర్మాసనం వివరించింది. అనేకమంది ముస్లింలు ఏకపత్నీ వ్రతాన్ని పాటిస్తున్నారని.. ఇది ఖురాన్ నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని కోర్టు పేర్కొంది. ★

భార్యాత్వం నిషేధం

నిబంధనలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. కొన్ని మతాలు రెండో పెళ్లికి అనుమతి ఇస్తున్నా ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని వివరించారు. మోనవూరిత, బలవంతపు మత మార్పిళ్ల ద్వారా జరిగే వివాహాలను అడ్డుకునేందుకు చట్టాలు అవసరమని హిమంత బిశ్వ శర్మ చెప్పారు. ఫిబ్రవరి నెలాఖరులోగా ఈ బిల్లును అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం లవ్ జిహాద్‌ను నిషేధిస్తుందని ఇటీవలే హిమంత బిశ్వశర్మ వెల్లడించారు. ఇంతకుముందు బాల్య వివాహాలు చేసుకున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంది అసోం ప్రభుత్వం. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా దాదాపు 3వేల మందికి పైగా అరెస్టు చేసింది.

ప్రోత్సహించినా శిక్ష తప్పదు

విడాకులు ఇవ్వకుండా మరో వివాహం జరిపిస్తే... దీన్ని నిర్వహించిన పూజారి లేదా ఖాజీకి రెండేళ్ల వరకు జైలు శిక్ష, రూ. 1.5 లక్షల వరకు జరిమానా విధించవచ్చని బిల్లు పేర్కొంది. గ్రామ పెద్దలు, ఆయా సమాజ నాయకులకు బహుభార్యాత్వ వివాహాలను ఉద్దేశపూర్వకంగా సమర్థించినా శిక్షలు తప్పవు. గత వివాహ చరిత్రలను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టే తల్లిదండ్రులు లేదా సంరక్షకులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. కాగా ముస్లిం సమాజాన్ని ఇబ్బంది పెట్టేందుకే బహుభార్యత్వ నిషేధ బిల్లును తీసుకొచ్చారని ఏఐయూడీఎఫ్ ఎమ్మెల్యే మజీబుర్ రెహ్మాన్ అన్నారు. గిరిజన ప్రాంతాల్లో నివసించే వారికి రెండు లేదా మూడు సార్లు కంటే ఎక్కువ సార్లు పెళ్లి చేసుకునేందుకు మినహాయింపులు ఇచ్చినప్పుడు ముస్లింలు ఎందుకు రెండు సార్లు పెళ్లి చేసుకోరాదు? అని ప్రశ్నించారు.

ఉమ్మడి పౌరస్మృతి అవసరం

దేశంమొత్తానికి వర్తించే ఉమ్మడి పౌరస్మృతి లేనందున, వివాహం, విడాకులు, వారసత్వ విషయాలు మతపరమైన గుర్తింపు ఆధారంగా వ్యక్తిగత చట్టాలే అమలవుతున్నాయి. మన దేశంలో ఒకరి కన్నా ఎక్కువ మంది భార్యలు ఉండటం చట్టరీత్యా నేరం. హిందూ వివాహ చట్టం 1955 ప్రకారం ఇందుకు అనుమతి లేదు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద దీన్ని నేరంగానే పరిగణిస్తారు. హిందువులతో పాటు జైనులు, బౌద్ధులు, సిక్కులు కూడా హిందూ వివాహ చట్టం పరిధిలోకే వస్తారు. పార్సీ వివాహం విడాకుల చట్టం 1936 ద్విభార్యత్వాన్ని స్పష్టంగా నిషేధిస్తుంది. భారతీయ క్రైస్తవ వివాహ చట్టం 1872 ఎవరైనా ఇప్పటికే వేరొకరిని వివాహం చేసుకున్నట్లయితే వారి వివాహాల ధ్రువీకరణను నిషేధిస్తుంది.

ముస్లిం పురుషులు నలుగురు భార్యలను కలిగి ఉండటానికి చట్టబద్ధంగా అనుమతిస్తారు. బహు భార్యాత్వానికి సంబంధించి బీఎన్ఎస్ శిక్షా నిబంధనలు ముస్లిం పురుషులకు వర్తించవు. ఒక హిందువుకు జైలు శిక్ష విధించదగిన చర్య ముస్లింకు చట్టబద్ధమైన హక్కు. ఈ ద్వంద్వ విధాన చట్టాల

కారణంగానే దేశవ్యాప్తంగా ఉమ్మడి చుట్టూ జరుగుతున్న చర్చ కేంద్ర బిందువుగా మారింది. మరో బీజేపీ పాలిత రాష్ట్రం ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఇప్పటికే బహుభార్యాత్వాన్ని నిషేధించారు. గోవాలో ఒక శతాబ్దానికి పైగా అంటే భారతదేశంతో విలీనం కావడానికి చాలా కాలం ముందు నుండి ఏకరూప పౌరచట్టం. 1961లో విముక్తి పొందిన తర్వాత కూడా, పోర్చుగీస్ సివిల్ కోడ్, 1867ను రాష్ట్రం నిలుపుకుంది. గోవాలో వివాహం అనేది వేర్వేరు లింగాలకు చెందిన ఇద్దరు వ్యక్తుల మధ్య ఒప్పందం. వివాహానికి నమోదు తప్పనిసరి. ఇది ఏకపత్నీ వ్రత్యాన్ని తప్పనిసరి చేస్తుంది కాబట్టి, గోవాలోని ముస్లిం పురుషుడు చట్టబద్ధంగా రెండవ భార్యను కలిగి ఉండకూడదు.

కాగా గోవా సివిల్ కోడ్ హిందువులకు ప్రత్యేకమైన, పురాతనమైన నిబంధనను ఉంది. హిందూ పురుషుడు నిర్దిష్ట పరిస్థితులలో రెండవసారి వివాహం చేసుకోవడానికి అనుమతిస్తుంది: అతని భార్య 25 ఏళ్లలోపు గర్భం దాల్చకపోతే లేదా 30 ఏళ్లకు మగబిడ్డను ప్రసవించకపోతే అనుమతిస్తారు. ఈ నిబంధన చట్టంలో ఉన్నప్పటికీ 1910 నుండి ఎవరికీ దీనివల్ల ప్రయోజనం కల్పించలేదని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తెలిపారు. 2015లో సుప్రీంకోర్టు ఓ తీర్పు ఇచ్చింది. దీని ప్రకారం బహు భార్యత్వం ఇస్లాంలో అంతర్భాగం కాదు. అటువంటి ఆచారాలను సంస్కరించే అధికారం రాష్ట్రానికి ఉందని చెప్పింది. బహుభార్యత్వాన్ని నిషేధించే తదుపరి రాష్ట్రం గుజరాత్ కావచ్చు. ఉమ్మడి పౌరస్మృతి అవసరాన్ని అంచనా వేయడానికి, ముసాయిదా సిద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ రంజనా దేశాయ్ నేతృత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ముస్లింలలో బహుభార్యత్వాన్ని రద్దు చేయాలని 2015లోనే గుజరాత్ హైకోర్టు పిలుపు నిచ్చింది.

బహుభార్యాత్వంపై ఇస్లాం ఏమంటోంది?

అస్సాం ప్రభుత్వం తీసుకొచ్చిన బహుభార్యత్వం చట్టం ముస్లింలను వేధించేందుకే అని ఒక వాదన. కానీ అన్ని మతాలకూ ఈ చట్టాన్ని వర్తింపచేశారు. ఇస్లాం ఏకపత్నీవ్రతానికి వ్యతిరేకమంటారు. కానీ అది నిజం కాదు. అయితే బహుభార్యాత్వానికి అంగీకరించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. ఏ సందర్భంలో ఇస్లాం బహుభార్యత్వాన్ని అంగీకరిస్తుందో పరిశీలించాలి.

ఒకటి కంటే ఎక్కువ పెళ్లిళ్లకు వెసులు బాటు కల్పించినా ఎవరి ఇష్టమొచ్చినట్లు పెళ్లిళ్లు చేసుకోమని కాదు. జనాభాలో ఆడవాళ్ల శాతం ఎక్కువగా ఉండి..మగవాళ్ల శాతం తక్కువగా ఉన్న పరిస్థితి దృష్టిలో ఉంచుకొని ఈ వెసులుబాటు కల్పించారు. ఆ పరిస్థితిలో మాత్రమే బహుభార్యాత్వానికి ఇస్లాం అంగీకరిస్తుంది. ఒకవేళ ఒకరికి ఒకే పెళ్లి అన్న కఠిన నింబంధన పెడితే.. మిగిలిన వారు వ్యభిచారిణులుగా మారే అవకాశం ఉందని ఆనాటి పరిస్థితులకు అన్వయించారు. ఈ సూక్ష్మదృష్టితో ఆలోచించే బహుభార్యాత్వానికి ఇస్లాం ఆమోదించిందని చెబుతారు. ఈ నింబంధనను అడ్డుపెట్టుకొని ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తానంటే ఇస్లాం ఒప్పుకోదు. ముస్లిం భార్య ఉండగానే మరో మహిళను పెళ్లి చేసుకోవాలంటే, ఆ ప్రాంతంలో ఆడవాళ్ల జనన శాతం మగవాళ్ల కంటే 25 శాతం ఎక్కువగా ఉండాలి. మగవాడికి పోషించే స్తోమత తప్పనిసరి. అలాగే చేసుకున్న వారందరినీ సమానంగా చూసుకోవాలి. వారి ద్వారా పుట్టే పిల్లలనూ సమానంగా చూడాలి. ఏ విషయంలో పొరపొటు దొర్లినా ఇస్లాం అంగీకరించదు.

క్రాంతిదేవ్ మిత్ర
సీనియర్ జర్నలిస్ట్

తెలుగులో ప్రవీణ. కన్నడ, ఆంగ్ల పద నిపుణ. హిందీ భాషలో కోవిద. స్వర్ణకంకణం ఆమెకే. 'సరస కవయిత్రి' బిరుదం ఆమెదే. 86 సంవత్సరాల జీవితకాలం. చేసిన రచనలు కొన్నే అయినా, వాటి వల్ల పొందిన పేరు ప్రఖ్యాతులు మిన్న. ఊరు రాయలసీమ ప్రాంతంలోని ప్రొద్దుటూరు. కృష్ణవేణమ్మ ఆమె పేరు. రాసిన వాటిల్లో అనేకం శతకాలే! పద్య కావ్యాల్లో ఆనాడు మిన్న ఆమే. శత జయంతి ఉత్సవం జరిగి ఇప్పటికి ఒకటిన్నర దశాబ్ది. తొలి శతకం ప్రచురితమైనప్పుడు, కృష్ణవేణమ్మకు 20 ఏళ్లు. అన్నట్లు, ఆమె పుట్టిన తేదీ సైతం అదే. ఈ డిసెంబరు రెండో పక్షంలోనే ఆ కవయిత్రి పద్య సాహిత్య మహోత్సవాలు.

కవనకారిణి

'తల్లీ, యాశ్రిత కల్పవల్లీ, నిజభక్తా మోఘ విధ్వంసినీ!
ఫుల్లాంభోరుహ పత్రనేత్ర' అని సంబోధన.
నినునే బూజింతునేవేళ, నా యుల్లంబందు వసించి
అంటూ ఆరాధన, అభ్యర్థన.
సల్లలితమౌ నుక్తుల్ సుశబ్దాళితో సల్లాపింపగజేయు
అని తనదైన రీతిన అభివర్ణన.
నీ స్తవమున్ శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా!
అంటూనే ప్రతీ పద్యం చివరనా ప్రస్తావన.
ఇవన్నీ గంటి కృష్ణవేణమ్మ రచనల్లోని విశేషాంశాలు.

రాజరాజేశ్వరీ, కామాక్షీ శతకాల కర్త కూడా ఆమే! వాటికి భిన్నంగా రచించినదే జ్ఞాన ప్రసూనాంబిక శతకం.

శ్రీకాళహస్తి ఆలయ దేవత పేరు జ్ఞాన ప్రసూనాంబిక. అమ్మవారి రూపం విజ్ఞానప్రదాతగా గోచరిస్తుంటుంది.

శ్యామాం రాజనిభాననం రతిహితాం రాజీవ ప్రతీక్షణాం
రాజత్కాంచన రత్నభూషణయుతాం రాజ్యప్రదానేశ్వరీమ్
రక్షో గర్వనివారణాం త్రిజగతాం రక్షైక చింతామణీం
ధ్యాయేచేతసి కాళహస్తి నిలయాం

అంటుంది దేవీస్తోత్రం. ఈ పఠన అనుభవమే కవయిత్రి శతకానికి మూల ఆలంబన.

అది భారత స్వతంత్ర అనంతర కాలం. అప్పటికీ ఛందోబద్ధ రచనలు అనేకంగా వెలువడి ఉన్నా, ఇతర ప్రక్రియలూ రూపును సంతరించుకుంటున్నాయి. తొలిగా వనితా మార్గదర్శిని మొల్ల. రామాయణ కథనే కావ్యవస్తువుగా ఎంచుకున్నారు. భక్తికీ, ముక్తికీ ఆధారప్రాయమని భావించుకున్నారు. తానొక స్ఫూర్తి ప్రదాయని.

ఆ కోవలోనే వెంగమాంబ. ఆత్మీయతా ప్రధానమైన శతకాన్ని రచనాక్రియగా చేపట్టారు. ఆత్మాశ్రయ సూచకంగా పలు కథనాంశాలకు రూపుదిద్దారు. భక్తి సాంద్రతకు తోడు లోకవృత్త పరిశీలననీ సాధనంగా మలుచుకున్నారు. సామాజిక ప్రయోజక నరసింహ శతకాన్ని వెలువరించారు. జిజ్ఞాసకు తత్త్వాన్ని జోడించి, విస్తారంగా సారస్వత సృజన చేశారు.

సమకాలీన స్థితిగతులను ప్రతిబింబించేలా కృతులను వెలయించిన అలనాటి కవయిత్రి తాళ్లపాక తిమ్మక్క. అల్పాక్షరాల్లో అనల్ప అర్థాన్ని వెల్లడించే పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రాచీనులైన ఆ అందరినీ స్ఫూర్తిగా తీసుకున్నారు కృష్ణవేణమ్మ. ఆనాటి ఆధునిక రీతులనూ ఆకళింపు చేసుకున్నారు. స్త్రీ హృదయాన్ని భక్తితత్వంతో మిళితం చేస్తూ ప్రసూనాంబికను కీర్తించారు. అక్షరాంజలి సమర్పించారు.

అదే కాలంలోని గృహలక్ష్మి పత్రిక నుంచి ఆమెకు ఎంతగానో సహకారం అందింది. శతక ఆవిష్కరణకు మార్గం సుగమమైంది. ఫలితంగా, రెండు పదుల వయసైనా నిండని కృష్ణవేణమ్మ విరచిత కావ్యం ముద్రణ భాగ్యాన్ని పొందగలిగింది. ఆ రోజుల్లో అది విశేషమే!

ఆమె తండ్రి ప్రభుత్వ అధికారి. తల్లి సుబ్బలక్ష్మమ్మ కవయిత్రి. ఎంతగానో పేరొందిన చంద్రకళా విలాస కర్త. ఆ ప్రబంధం ఎంత విస్తృతి పొందిందంటే విద్యార్థులకు అదే పాఠ్యగ్రంథం!

మాతృమూర్తికి తోడు కృష్ణవేణమ్మ భర్తది నిరంతర సహకారమనస్తత్వం. చెన్నకేశవ శతకాన్ని హృద్యంగా రచించి, ఖ్యాతి గడించినవారు.

ఇంతటి కుటుంబ నేపథ్యమే కృష్ణవేణమ్మ రచనా వ్యాసంగాన్ని విస్తృతపరచింది. మరిన్ని కావ్యాలకు ప్రధాన కారణంగా నిలచింది.

అప్పుడు అది 1947. స్వతంత్ర సాధన సంవత్సరం. అప్పుడే జనవరి నెలలోనే ఆమె పద్యకావ్యం ధారావాహికంగా పత్రికలో ముద్రితమైంది.

పాండవ కౌరవ యుద్ధం. స్వేచ్ఛకోసం ఉద్యమం. విముక్తి పొందేందుకు మహా ప్రయత్నం. భరతమాత దాస్యశృంఖలాల్ని ఛేదించేందుకు సాగిన పోరాట ఫలితం. వీటన్నింటినీ అంతర్గత ఇతివృత్తంగా 'సైరంధ్రి' కావ్యరచన చేశారు.

కురుసభలో అవమాన భారానికి ద్రౌపది పడిన పరివేదన. ఈ అంశాన్నీ గమనంలోకి స్వీకరించిన కవయిత్రి అపురూప భావప్రకటన చేశారు ఆ కాలంలోనే!

స్వాతంత్ర్యం లభించింది. పరిస్థితి మారింది. ఆ సందర్భంలోనూ తన భావనలకు అక్షరరూపం కలిగించారు రచయిత్రి.

అంటే – స్వాతంత్ర్యానికి ముందు ఉన్న స్థితిని, తదుపరి దశనీ పద్యరూపంలో అక్షరబద్ధం చేశారన్నమాట.

సంవేదన ప్రధానంగా మరికొన్ని ఖండికలనూ వ్యాప్తిలోకి తెచ్చారు. పేరుకు 'నిర్వేదన' అయినా ఒకచోట –

'అందముగ రసిక హృదయానందంబుగ గవిత జెప్ప నాకలవియే?

అని తనను తనే ప్రశ్నించుకున్నారు.

'బాలేందుదరు కూర్మినతి నాయందు నిలిచి బలుకుమన్న, యంత పలికెదన్' అనీ మనోరథాన్ని ప్రకటించుకున్నారు.

ఆమెది ధారాపాత పద్యకవిత. అందులోని నిశితత్వం, సంస్పందనం చదువరులనెందరినో ముగ్ధుల్ని చేసింది.

తన రచనల పరంపరలో ఇంకా విలక్షణమైనవి రెండు. రెండూ సందేశ సమన్వితాలే! ఒకటి– గిరిజా కల్యాణం. వేరొకటి – పవన ద్యూతం.

పేరును అనుసరించి – గిరిజాకల్యాణ రచన సరసభావప్రపూర్ణం. సమరసనీయతకు ఆలవాలం. పురాణ కథనాన్ని అక్షరీకరించి, పాఠకుల ఎదుట దృశ్యరూపానికి తేవడంలో కృతకృత్యులయ్యారు.

రాధాదేవి, మాధవ దేవుడి అనుబంధ అక్షరీకరణం 'పవన ద్యూతం' గా ప్రశస్తిలోకి వచ్చింది. ప్రణయ గాథ అన్నమాట.

మాధవునికి పవనుడి ద్వారా రాధ పంపదలచిన రాయబార సారాంశాన్ని నేత్రపర్వంగా సమర్పించారు కృష్ణవేణమ్మ.

తెలుగు సాహిత్యం మీద తన అభిరుచీ, సదాను రక్తికి కారకులు తాతగారేనని పలు సభల్లో విపులీకరించేవారు. ఏ పద్యాన్ని ఎలా చదవాలో, ఏ విధంగా అర్థం చేసుకోవాలో, ధారణ చేసే పద్ధతి ఏమిటో, అన్వయించుకునే రీతి ఎంతవరకో అన్నది కుప్ప సామయ్య నుంచే నేర్చుకున్నానని గురుభక్తిని వ్యక్తీకరించారు.

'విద్యారంగం.... అందునా పరీక్షల్లో మార్గనిర్దేశకులు వావిలికొలనువారే' అనేవారామె. ధర్మసమాజ స్థాపకులుగా, ఆలయ పునరుద్ధరణ వ్యవస్థాపకులుగా ఆయన కృషిని సదా గుర్తుచేసుకునేవారు. వావిలికొలను సుబ్బారావు ప్రొద్దుటూరు. ప్రాంతీయులే. ఆంధ్రవాల్మీకి అయినా, వాసుదాసు అని పేరుపొందినా ఆయనే! ఏ రచయిత/కవికైనా పాండిత్యంతోపాటు ఆధ్యాత్మిక చింతనా ఉండాలని అభిలషించిన వారు. అందుకే 'వావిలికొలను గురువులను క్రాంతదర్శిగా సంభావిస్తా'నని ఒక కావ్యం ముందుమాటలో విశదీకరించారు.

తరించాలన్నా, తరింపచేయాలన్నా భాషతోనే సాధ్యమవుతుందని ఆమెకి గట్టి నమ్మిక. గురువుల నుంచి వెలువడిన సుభద్రావిజయం (నాటకం), ఆంధ్ర విజయం, రామాయణ పరిశోధన కావ్యం, శ్రీరామనుతి రచనలు కృష్ణవేణమ్మను ఎంతగానో ప్రభావితం చేశాయి. ఈ అంశాన్ని ఆమె రచనల ఇతివృత్తాలే తేటతెల్లం చేస్తున్నాయి ఇప్పటికీ.

'నిను బూజించుట హస్తభూషణములే నిత్యంబునిన్ బారుటే
ఘన రత్నాంచిత తారహారములు నీ గాధాసమాకర్షణం బన, తాటంకమణిద్వయమ్ము భవదీయానంద దివ్యాలయాం
గణమున్మెట్టుటే పాద భూషలు గదా'

అనడం ఒక ఉదాహరణ. ఏ పదాన్ని ఎప్పుడు ఎక్కడ

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్



ప్రయోగించాలన్నది ఆమెకు వెన్నతోపెట్టిన విద్య. అక్షరాలు కదంతొక్కుతున్నట్లు అనిపిస్తుంది.

తన రచనాంశాలను లోతుగా పరిశీలిస్తే:

1. అనాచారాల, దురాచారాల నిర్మూలన లక్ష్యం గోచరిస్తుంది.
2. స్వదేశీ భావనలోని ప్రసిద్ధత, పవిత్రత అర్థమవుతుంది.
3. ధార్మిక అంశాల అనువర్తనం ఎలాగో అవగతమవుతుంది.
4. విదేశాలమీద ఆధారపడే స్వభావం తగదని ప్రస్ఫుటమవుతుంది.
5. చదువుల అంతరార్థం సంస్కారమేనని తెలియవస్తుంది మరింతగా.
6. దేశాభిమానం ప్రాణసమానం కావాలన్నది అభివ్యక్తమవుతుంది పూర్తిగా.
7. భాషాభిమానం, పద పరిజ్ఞానం ఆవశ్యకత అనుభవానికొస్తుంది.
8. వైవిధ్య రచనలు చేయడంలోని ఉత్సుకత వ్యాప్తి చెందుతుంది.

గంటి కృష్ణవేణమ్మ తనకు స్ఫూర్తి ప్రదాతగా పేర్కొన్న మహిళామణి చేబ్రోలు సరస్వతీదేవి. శతకానికి పరిచయవాక్యాలు రాసిన, ఉపోద్ఘాతాన్ని అందించిన వనితారత్నం. పంచకావ్యాలు, నాటక అలంకారాలను ఎంతగానో అధ్యయనం చేసిన ప్రజ్ఞానిధి. ఆమె కూడా 'గృహలక్ష్మి' స్వర్ణకంకణ స్వీకర్త. ప్రతీ రచనకీ పరమార్థం ఉండితీరాలన్నది తాత గారితో పాటు గురువుల నుంచే బాగా నేర్చుకున్నానని ఒక సత్కార సభలో వినమ్రతతో ప్రకటించారు గంటి.

'స్వాతివర్షంబులో జినుకుల్ ముత్తెపుచిప్పలంబడిన రంజిల్లుగదా ముత్తెమై' అన్నట్లు సమరస కవనకారిణి కృష్ణవేణమ్మ తన కుటుంబ సభ్యుల నుంచి (పుట్టినిల్లు, మెట్టినిల్లు) ఎంతగానో నేర్చుకున్నారు. శిష్యులైన ఎందరెందరికో కావ్యరచన నిపుణతలను అలవడేట్లు చేశారు. ఇటువంటి ఆదానప్రదానాల పర్యవసానంగానే ఆమె పేరు చిరస్థాయిగా నిలిచే ఉంది. పండిత కుటుంబం నుంచి వచ్చి, మరింత ఖ్యాతి సంపాదించి, మేటి పడతిగా నిలిచిన ఆమె నాటికీ నేటికీ స్మరణీయురాలే! సమాదరణీయురాలే.

ఆమె రచనల్లో మరొకటి 'తలపోత' తన గురించిన చింతనతోనే అతివలకు ప్రశస్తి, సాహితీ విస్తృతి. ★



సింహాసన ద్వాత్రింశిక –

భారతదేశంలో ధర్మానికి ప్రతీక విక్రమార్క సింహాసనం. ప్రజారంజక పాలకులు మాత్రమే అధిష్టించగలరు. కొరవి గోపరాజు అనే కవి ఈ సింహాసనం నేపథ్యంతో 'సింహాసన ద్వాత్రింశిక' కథాకావ్యం రాశాడు. ద్వాత్రింశిక అంటే 32 సాలభంజికలు (బొమ్మలు). అవి ఆ సింహాసనాన్ని అధిష్ఠించే మార్గంలో ఉన్నాయి. దానిని అధిష్ఠించిన విక్రమార్కుని గురించి, ఆయన ధర్మ పరిపాలన గురించి అవి కథలు చెపుతాయి. అదొక రమ్యామృత కథా తరంగిణి. అన్ని కథలు ప్రజా సంక్షేమమే ఇతివృత్తంగా సాగుతాయి. ప్రజల సంక్షేమం కోసం విక్రమార్కుడు ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించడానికి సిద్ధపడతాడు, సాధిస్తాడు. అలాంటి సింహాసనాన్ని భోజరాజు అధిష్టించ పూనుకున్నప్పుడు సాలభంజికలు చెప్పిన కథలే ఇవన్నీ.

తెలుగులో కేతన 'దశకుమార చరిత్ర' రచించి కథాకావ్యాలకు శ్రీకారం చుట్టాడు. అది సంస్కృత మహాకవి దండి కావ్యానికి అనువాదం. మంచెన కేయూర బాహుచరిత్ర కూడా ఈ కోవలోనిదే. మూడవది కథా సరిత్సాగరం. అనంతామాత్యుడు భోజరాజీయం రాశాడు. వీటి తరువాత తెలుగువారికి అందిన కథా కావ్యం కొరవి గోపరాజు 'సింహాసన ద్వాత్రింశిక'. ఇది సంస్కృత విక్రమార్క చరిత్రకు అనువాదమే. అయినా గోపరాజు సందర్భానుసారంగా కొన్ని కొత్త కథలు చేర్చినాడు. పుత్తేటి రామభద్రకవి సకల కథా సారసంగ్రహము, వెన్నెలకంటి అన్నయ్య షోడషకుమార చరిత్ర, కూచిరాజు ఎర్రన భేతాళ పంచవింశతి, పాలవేకరి కదిరీపతి శుక సప్తతి, అయ్యలరాజు నారాయణామాత్యుడు హంస వింశతి, ఎర్రన సకల కథా నిధానము ఈ కోవలోనివే.

గోపరాజు కొరవి గ్రామవాసి. అదే ఇంటిపేరుగా స్థిరపడింది. ఈ వంశ మూల పురుషుడు వెన్నా మాత్యుడు. ఈయన చందవోలును రాజధానిగా చేసుకొని తెలుగుదేశాన్ని ఏలిన వెలనాటి పృథ్వీశ్వరాజుకు ప్రధానమంత్రి. గోపరాజు తండ్రి కసవరాజు, తల్లి కామాంబిక. కసవరాజు వేములగల్లు పాలకుడు మల్ల నరేంద్రునకు మంత్రిగా ఉన్నాడని గోపరాజు వివరించాడు.

ఇందులోని 21వ కథలో భువనగిరి (నల్గొండ) ఓరుగల్లు (వరంగల్లు), గోదావరీ నది, కాళేశ్వరం (అదిలాబాదు) ధర్మపురి (కరీంనగర్‌ను)ల వర్ణనలు ఉన్నాయి. కాబట్టి గోపరాజు నేటి కరీంనగర్, వరంగల్ జిల్లా ప్రాంతంవాడు కావచ్చునని అంచనా. వీరి కాలం మీద కూడా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. గోపరాజు అష్ట భాషా కోవిదుడని పండితుల అభిప్రాయం. దానిలో సత్యం ఉంది. సంస్కృతం, షట్ ప్రాకృతాలు, తెలుగు కలిపితే అష్ట భాషలు. ఆయన సంస్థానాంధ్రాలలో చక్కటి పాండిత్యం గలవాడనడంలోను సందేహం లేదు. ప్రాకృత భాషా పాండిత్యం ఉందని చెప్పడానికి ఆయనొక పద్యంలో ప్రాకృత పదాలు వాడడమే నిదర్శనం.

ఉజ్జయిని రాజధానిగా మాళవను భర్తృహరి పరిపాలించేవాడు. భార్య అనంగసేన దుష్ప్రవర్తనకు విసిగి, తమ్ముడు విక్రమార్కునకు పట్టం గట్టి అడవులకు వెళ్లిపోయాడు. విక్రముడు రాజై తన సాహస కృత్యాలతో భేతాళుని వశం చేసుకొని ప్రజారంజకంగా రాజ్యమేలాడు. ఇతడు స్వర్గానికి కూడా వెళ్లి రంభా ఊర్వశుల వివాదం తీర్చి, ఇంద్రుని చేత దివ్య సింహాసనం పొందాడు. చిరకాలం పాలించి ప్రతిష్టానపురంలోని రెండున్నర సంవత్సరాల కన్యకు పుట్టిన శాలివాహనుని చేతిలో మరణించాడు. దివ్యవాణి ఆదేశాలతో మంత్రులు విక్రమార్కుని సింహాసనాన్ని భూస్థాపితం చేసి, ఆ భూమినొక బ్రాహ్మణుడికి దానమిచ్చారు. ఇతడి వంశీయుడొకడు ఆ భూమిలో జొన్న, శనగ పైరు వేసి సరిగ్గా సింహాసనమున్న దిబ్బ మీదే మంచె నిర్మించి పొలానికి కాపలా కాసేవాడు.

ఒకరోజు భోజరాజు సైన్యంతో వచ్చాడు. విక్రుడు మంచెపై ఉన్నప్పుడు సేనను ఆహ్వానిస్తున్నాడు. దిగితే తిట్ల దండకం అందుకుంటున్నాడు. ఇది గమనించి భోజరాజు ఆ భూమిని కొని మంచె ఉన్న చోట త్రవ్వించగా సింహాసనం బయటపడింది. కానీ ఎంత ప్రయత్నించినా అది పైకి రాలేదు. మంత్రి ఆలోచనతో శాంతులు జరిపిన అనంతరం వచ్చింది. ఇక్కడే నందభూపాలుడు బహుశ్రుతుడు అనే మంత్రి వలన బ్రహ్మ హత్యాపాతకం నుంచి తప్పించుకొన్న కథ చెబుతాడు రచయిత (ససేమీరా కథ).

ఈ కథలలో నాటి సేద్యం, సామాజిక జీవన వర్ణన కూడా ఉంటాయి. విక్రమార్కుని ఉద్యానవనంలోని మామిడి, అశోక, వకుళ, పున్నాగ, జంబూ వృక్షాల గురించి ఒక్కొక్క పద్యం, చింతచెట్టు గురించి 8 పద్యాలు చమత్కారంగా రాశాడు (3-145). వస్త్ర విశేషాల ప్రస్తావన గమనిస్తే విక్రమార్కుని అంతఃపుర స్త్రీలు నానా విధాలైన వస్త్రాలు ధరించారనీ, వాటి పేర్లతో సహా చెప్పాడు. అప్పుడు ఉన్న 49 పట్టు, నూలు చీరల ప్రస్తావన కూడా చేశాడు. పాల్కురికి సోమనాథుడు బసవ పురాణంలో ఏకంగా 56 పట్టు-నూలు చీరలను పేర్కొన్నాడు. వాటిలో కొన్నిటిని గోపరాజు కూడా పేర్కొన్నాడు. ఈ ఉభయుల రాతలను బట్టి కాకతీయ రాజ్యంలో చేనేత పరిశ్రమ ఉచ్ఛస్థితిలో ఉండేదని తలచవచ్చు. ఆనాడు రాణులు నఖ శిఖ పర్యంతం 14 విధాలైన ఆభరణములను ధరించినట్లు కూడా గోపరాజు చెప్పాడు (3-188). రాజ్యం, రాజు ఈ ప్రస్తావన కూడా తెచ్చాడు.రాజ కర్తవ్యాలను

మొదటి కథలో రంభా ఊర్వశుల నర్తన నైపుణ్యం తెలుసుకోవడానికి ఇంద్రుడు విక్రమార్కుని పిలిపిస్తాడు. ఆ పోటీలో గెలిచిన వారిని తరువాత విశ్వామిత్రుని తపోభంగం కోసం పంపుతాడు కూడా. ఇది విక్రమార్కుని విద్వత్తును తెలిపే కథ. అందుకే మహిమాన్విత సింహాసనాన్ని బహుమతిగా పొందాడు. నాల్గవ కథ స్త్రీ రక్షణకు సంబంధించినది. మధురానగరం దగ్గర ప్రతి రాత్రి ఒక స్త్రీని బాధిస్తున్న రాక్షసుడి చంపి, స్త్రీల సంక్షేమానికి కృషి చేశాడు.

కొరవి గోపరాజు

(సింహాసనాల కథ)

ఈ సీస పద్యంలో చెప్పాడు.

"దుర్గ రక్షణమును, దుష్ట శిక్షణమును
శిష్ట పాలనమును సేయవలయు
వర్ణధర్మములను వనములు గుళ్లును
జల జాకరంబులు నిలుపవలయు
గృషియు, వాణిజ్యంబు గృహ జీవధనములు
నాయుర్ వ్యయంబులు నరయవలయు"

(4-83) అన్నాడు.

దుర్గరక్షణ, దుష్టశిక్షణ, శిష్టపాలన వంటివన్నీ సరే. నీళ్లు నిలువ చేసి వ్యవసాయానికి సహకరించ మన్నాడు. వాణిజ్యం ద్వారా గృహ జీవితాన్ని కొన సాగించాలని చెప్పడం విశేషం. ఖర్చులు తగ్గించు కోమని చెప్పడం మరీ విశేషం.

ఆనాటి మల్లయుద్ధ ప్రస్తావన కూడా ఉంది. కలహ కంటక, ఏకాంగ వీరుడు అనే ఇద్దరు భటులు పంతంతో తలపడతారు. ఇక్కడే ద్వంద్వ యుద్ధ పద్ధతులు, నియమాలు, మల్లుల వస్త్రధారణ, 9 విధాలైన పట్లు వివరించాడు (7-45, 64).

గోపరాజు మంచి, దుశ్శకునాల గురించి పుష్కలంగానే చెప్పాడు. అవి ఇప్పటికీ చాలామంది పాటిస్తున్నవే కూడా. స్త్రీలకు సంబంధించి కొక్కోకంలో చెప్పిన నాలుగు జాతులు పద్మినీ,



చిత్తినీ, శంఖినీ, హస్తినీ లక్షణాలను ఆయన కూడా వివరించాడు (1-214). భర్తృహరి భార్యావంచితుడై స్త్రీల చంచలత్వాన్ని అసహ్యించుకొనే ఘట్టాన్ని (1-98, 99, 100) వివరించాడు.

ఇంకొన్ని కథలు చూద్దాం. మొదటి కథలో రంభా ఊర్వశుల నర్తన నైపుణ్యం తెలుసుకోవడానికి ఇంద్రుడు విక్రమార్కుని పిలిపిస్తాడు. ఆ పోటీలో గెలిచిన వారిని తరువాత విశ్వామిత్రుని తపోభంగం కోసం పంపుతాడు కూడా. ఇది విక్రమార్కుని విద్వత్తును తెలిపే కథ. అందుకే మహిమాన్విత సింహాసనాన్ని బహుమతిగా పొందాడు. నాల్గవ కథ స్త్రీ రక్షణకు సంబంధించినది. మధురానగరం దగ్గర ప్రతి రాత్రి ఒక స్త్రీని బాధిస్తున్న రాక్షసుడి చంపి, స్త్రీల సంక్షేమానికి కృషి చేశాడు. 11వ కథ స్త్రీ వ్యామోహం గురించి చెబుతుంది. విశాలా నగరంలో నందుడనే రాజు గొప్ప పరాక్రమ వంతుడు. కానీ భార్యా వ్యామోహం. భార్య భానుమతిని విడిచి నిమిషం కూడా ఉండలేడు. సింహాసనం మీద కూడా ఆమెతో కలిసి మాత్రమే కూర్చునే వాడు. మహా పాతకాలు చేసినవారు జలనిధి సంజాత ధనుష్కోటి దగ్గర స్నానమాచరిస్తే పాప పరిష్కారమవుతుందని తెలియజెప్పాడు రచయిత.

27వ సాలభంజిక చెప్పే కథలో జూదం గురించి చెప్పాడు. చతురంగం, పాచికలు, పులిజూదం వంటి ఆటల వివరాలు ఉన్నాయి (10-87). చోరకళను గూర్చి రాస్తూ చోరులు ఎలాంటి వేషంతో ఉంటారో, వెంట ఏయే వస్తువులు పట్టుకుని వెళతా వివరించాడు (10-117). గణకుల ప్రస్తావన కూడా ఉంది. గణకుని విధులు- ఆదాయ- వ్యయాల లెక్కలు, రాయకూడని విధానాలు కూడా విపులంగా వివరించాడు. కోశాల దగ్గర ఉండే గణికులు రాసిన లెక్కలను, రాతలను ప్రభువే స్వయంగా పరిశీలించాలంటాడు గోపరాజు. ఈ గణికులే కరణాలట (1-99, 101). సేవకుని విధులు, ఉత్తమ భృత్య లక్షణాలు, దుష్ట సేవక లక్షణాలు కూడా గుర్తు చేశాడు (11-106). చేపలవేట, డేగల వేట వివరాలూ ఉన్నాయి. ఆ కాలంలో ఏయే పక్షులను వేటాడేవారో, వాటిలో ముఖ్య జాతులేవో చెప్పాడు (1-238).

గోపరాజు చక్కని పాండిత్యం గలవాడు కనుకనే అతని ప్రయోగాలను సుప్రసిద్ధ వ్యాకరణ కర్త పరవస్తు చిన్నయ్యసూరి తీసుకున్నారు. ఇది 'తెనుగున దేటగా కథలు తెల్పిన గావ్యము' (1-32). గోపరాజు తన కావ్యాన్ని హరునకు, హరికి సమర్పించాడు. ఇతనికి పూర్వం తిక్కనాదులు తమ తమ కృతులను హరిహర నాథునకు సమర్పించారు. ఇతడు హరిహరులను వేరుగా, కావ్యారంభమున శివుని ఆ తరువాత కేశవుని నుతించాడు. అవతారికలో సింహాసన ద్వాత్రింశిక 'కథా కథన మూలకారణమైన అంబికారమణుండును, మత్ కవితా సంపత్తి సంధాయకుండగు లక్ష్మీనాయకుండును గావ్య నాయకులుగా' నియమించాడు.

కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు పుస్తక భాండాగారంలో ద్వాత్రింశిక రెండు ప్రతులు ఉన్నాయి. ఒకటి తాళపత్ర పతి, రెండవది మద్రాసులోని ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో ఉన్న ప్రతుల నుండి పాఠాలు గ్రహించి రాయించిన కాగితపు ప్రతి. ఇవిగాక పోతాప్రెగడ బ్రహ్మానందరావు పంతులు కడ లభించిన వ్రాత ప్రతిని 1936లో ప్రథమ భాగాన్ని, 1960లో మళ్లీ ప్రథమ భాగమే ద్వితీయ ముద్రణకు నోచుకున్నది. సింహాసన త్రింశిక 'స్వతంత్రకావ్యము కాదు. ఇది సంస్కృత గ్రంథానికి తెలుగు సేత అని కవియే చెప్పినాడు (1-35). వెంపరాల సూర్యనారాయణశాస్త్రి ప్రథమ ముద్రణ పీఠికలో 'దీనికి మూలము కథా సరిత్సాగరము. ఆ సాగరము నుండి ఈ రత్నము నెత్తి చక్కగా సానబట్టి ఆంధ్ర సరస్వతికి, బూజ యొనర్చిన మహాకవి గోపరాజు' అని ప్రశంసించారు. కాగా, అచ్చువేసిన మూలమొకటి- విక్రమార్క చరిత్రం ఉంది. కానీ అందులో కథల వరుస ఇందులో కానరాదు అని కూడా వెంపరాల చెప్పారు.

మూలం:

1) సింహాసన ద్వాత్రింశిక/ కొరవి గోపరాజు ప్రణీతము/ పరిష్కర్త : గడియారం రామకృష్ణ శర్మ.

2) సింహాసన ద్వాత్రింశిక (ద్వితీయభాగము)/ కొఱవి గోపరాజ కవికృతము 1933.

డా. కొశింశెట్టి సీత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

శ్రీలంకకు

"లంకాయాం శాంకరీ దేవీ..... " ఆదిశంకరులు చెప్పిన అష్టాదశ శక్తిపీఠాలను స్మరించే శ్లోకంలో మొదటగా చదువుకునేది శాంకరీదేవి శక్తిపీఠం గురించే. ఈ అమ్మవారు శ్రీలంకలో కొలువై ఉంది. ఈ శక్తిపీఠాన్ని దర్శించడంతోపాటు, శ్రీలంకలోని రామాయణంతో సంబంధం ఉన్న అనేక ప్రాంతాలను దర్శించేందుకు ఇటీవలే (అక్టోబర్ 27-నవంబర్ 2) వరకు ఏడురోజులు 'రామాయణ యాత్ర' పేరుతో 45 మంది ఒక యాత్ర జరిపాం. గొప్ప అనుభూతికి లోనయ్యాం.

హైదరాబాదు నుండి నేరుగా 2 గంటలు విమానంలో ప్రయాణించి కొలంబో చేరుకున్నాం. ఇక్కడి భాష సింహళం. కొద్దిగా హిందీ, ఆంగ్లం కొన్ని ప్రదేశాల్లో తమిళం మాట్లాడేవాళ్లున్నారు. ఇక్కడి రూపాయి మన 32 పైసలకు సమానం. అంటే మన రూపాయికి 3.20 లంక కరెన్సీ పొందవచ్చు. మేం విమానం దిగగానే ఎటువంటి ఇబ్బందీ లేకుండా కరెన్సీ మార్చుకున్నాం, ఫోన్ సిమ్ కూడా తీసుకున్నాం. విమానాశ్రయం నుంచి... తిరిగి విమానాశ్రయం వచ్చేవరకు మా ప్రయాణం ఒక బస్సులో సాగింది.

శ్రీలంక (అధికారికంగా డెమోక్రటిక్ సోషలిష్ట రిపబ్లిక్ ఆఫ్ శ్రీలంక)ను 1972కు పూర్వం సిలోను అనేవారు. దక్షిణ ఆసియాలో చిన్న ద్వీపం. జనాభా సుమారుగా 2.6 కోట్లు. తమిళులు మైనారిటీలో అధిక ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్‌పై దాడిచేసేందుకు సంకీర్ణ దళాలకు శ్రీలంక ప్రధాన స్థావరంగా ఉపయోగ పడింది. జాతీయ రాజకీయ ఉద్యమం మూలంగా 20వ శతాబ్దం మొదటి భాగంలో 1948లో స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పటి నుంచి గణతంత్ర రాజ్యంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ వస్తోంది.

మొదటి రోజు సాయంత్రం 6 గంటలకు శ్రీలంకలో ముందుగా 'మనవరీ' శివాలయం దర్శించాం. ఇది కొలంబోకు 90 కి.మీ. దూరంలో ఉంది. ఇక్కడి శివలింగాన్ని రాముడు ప్రతిష్ఠించాడని 'రామలింగేశ్వర' ఆలయంగా పిలుస్తారు. తరువాత గమ్యం 'మున్నేశ్వర' ఆలయం, వేయి సంవత్సరాల చరిత్ర ఉన్నది. ఇక్కడి ఈశ్వరుడిని 'మున్నైనాథర్' (పురాతనకాలం నాటి ప్రభువు) అని పిలుస్తారు. అమ్మవారిని 'అంబాల్' (వాటివాంపికా దేవి) అని కొలుస్తారు. దీనిని విదేశీయులు పలుమార్లు ధ్వంసం చేశారు. 1581 ప్రాంతంలో 'రాజాసింగ్' అనే రాజు దీన్ని పునర్నిర్మించాడు. తరువాత 1750 ప్రాంతంలో కీర్తిశ్రీరాజసింహ రాజు పూనుకుని కుంభాభిషేకం, ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆలయం భారతీయ ద్రావిడ వాస్తుశిల్పానికి దగ్గరగా ఉంటుంది. ఆలయంలో ప్రధాన దేవత శివుడు. గర్భగుడి చుట్టూతా కాళి, గణేశుడు, అమ్మన్, శైవనాయన్మార్ సాధువులు, నవగ్రహాలు మొదలగు దేవతలకు కూడా మందిరాలు ఉన్నాయి.

రెండవ రోజు ఉదయం 8.00 గంటలకు 'త్రింకోమలీ' (త్రికోణమలై) బయలుదేరాం. ఇక్కడ ప్రధానంగా చూడవలసినవి – కోనేశ్వర ఆలయం, శాంకరీదేవి శక్తిపీఠం. ఇవి ఒక కొండపై ఉన్నాయి. చుట్టూ హిందూ మహాసముద్రం, కొండపై నుండి దృశ్యం రమణీయంగా ఉంటుంది.

రావణుడి భక్తికి మెచ్చిన శివుడి సూచనలమేరకు అగస్త్య మహర్షి ఈ 'కోనేశ్వర' ఆలయాన్ని నిర్మించా డట. సరిగ్గా కైలాస పర్వతం ఉన్న రేఖాంశంలోనే ఉండడం వల్ల దీనిని 'దక్షిణకైలాశ్' అని అంటారు. ప్రపంచంలోని శివుడు నివసించే మూడు ప్రధాన ప్రాంతాల్లో కైలాసపర్వతం, చిదంబరం తరువాత ఈ ఆలయాన్ని చెబుతారు. ఆలయ శాసనాల ప్రకారం ఇది 1580 బీసీఇగా నమోదై ఉంది. యోగ సూత్రాలను సంకలనం చేసిన 'పతంజలి' (క్రీ.పూ. 200-150) జన్మస్థలం ఇదేనట. ఈ ఆలయాన్ని కూడా పోర్చుగీసువారు 1622 ప్రాంతంలో ధ్వంసం చేశారు. తిరిగి 1952 ప్రాంతంలో 'త్రింకోమలీ, కోనేశ్వరం సొసైటీ' పునరుద్ధరించింది.

శాంకరీదేవి - శక్తిపీఠం

రావణ స్తుతి సంతుష్టా కృతాలంకాధివాసినీ ।
సీతాపహరణరోషేణ తృక్తలంకామహేశ్వరీ ।
సజ్జన స్తితి సంతుష్టా కదంబవన వాసినీ।
లంకాయం శాంకరీదేవి రక్షేత్ ధర్మపరాయణా ॥

హిందువులంతా జీవితకాలంలో తప్పక దర్శించాలని కోరుకునే అష్టాదశ శక్తిపీఠాలలో



త్రికోణేశ్వరం దేవాలయం శ్రీలంక

శాంకరి దేవి

సిగిరియా కొండ

'రామాయణ' యాత్ర

మొదటిది శాంకరీదేవి. ఇక్కడ సతీదేవి కాలి పట్టీలు పడ్డాయని నమ్ముతారు. కోనేశ్వర ఆలయ ప్రాంగణం లోనే ఈ ఆలయం ఉంది.

రావణుడు ఇక్కడ శాంకరీ దేవికి సంక్లిష్టమైన శిల్ప శైలితో ఒక పెద్ద ఆలయాన్ని నిర్మించాడు. ఆలయం చుట్టూ ఉన్న ప్రకృతి సౌందర్యం అపార మైనది. లంకలోని అత్యంత అందమైన తోటను ఆలయంలో ఏర్పాటు చేశాడు. రావణుడు సీతను అపహరించి ఇక్కడికి తీసుకువచ్చినప్పుడు, శాంకరీ దేవి కోపంగా ఉండి, సీతను రాముడికి తిరిగి ఇవ్వమని రావణుడిని కోరింది. రావణుడు అంగీక రించలేదు. ఫలితంగా, శాంకరీదేవి నిరాశ చెంది ద్వీపం వదిలి వెళ్లిపోయిందని స్థానికులు చెబుతారు.

తరువాత, రాముడు రావణు డిని ఓడించినప్పుడు, విభీష ణుడు లంకకు పాలకుడిగా పట్టాభిషిక్తుడయ్యాడు. అతను శాంకరీదేవి రాజ్యానికి తిరిగి రావాలని తిరిగి వైభవం తీసు కురావాలని ప్రార్థించాడట.

శాంకరీదేవి ఆలయాన్ని కూడా పోర్చుగీసు వలస వాదులు క్రీ.శ.1500 ప్రాంతంలో ధ్వంసం చేసారు. ఆలయ సంపదనంతా దోచు కున్నారు. ప్రధానాలయంలో ఒక స్తంభం మాత్రమే మిగిలింది. స్థానికులు ఇక్కడి దేవతా విగ్రహాలను ఒక బావిలో దాచి రక్షించారట. తరువాత 1952 ప్రాంతంలో శివాలయం ప్రక్కనే స్థానిక హిందూ భక్తులు ఆలయాన్ని పునర్నిర్మించారు. ప్రస్తుతం అనేకమంది భక్తులు ముఖ్యంగా దక్షిణ భారతం నుండి ఎక్కువ భక్తులు వస్తున్నారు. మేం వెళ్లినరోజు మన తెలుగు రాష్ట్రాలవారు 'చండీయాగం' కూడా నిర్వహించారు.

తరువాత సమీపంలోనే ఉన్న 'వేడి నీటి బావుల' ను దర్శించాం. ఇవి ఏడు వేర్వేరు ఉష్ణోగ్రతలు గల నీటితో ఉన్న బావులు. ఈ నీటితో స్నానం చేస్తే చర్మవ్యాధులు నశిస్తాయని, ఆరోగ్యం సిద్ధిస్తుందని చెబుతారు.

మూడోరోజు ఉదయం దంబుల్లా నుండి బయలుదేరి... మేం 'సిగిరియా' కోట ఉన్న పర్వతాన్ని చూసాం. ఇది ఒక రాతి పర్వతంపై ఉంది. దీనినే 'సింహగిరి', 'లయన్‌రాక్' అని కూడా పిలుస్తారు. దీన్ని ప్రపంచపు ఎనిమిదవ అద్భుతంగా చెబుతారు. ఇది దాదాపు 660 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఈ కోట రావణుడి రాజభవనం అని స్థానికులు చెబుతున్నారు. వాతావరణ పరిస్థితులవల్ల మేం ఆ కొండపైకి వెళ్లలేదు. ఈ కోట రామాయణంలో చెప్పిన కుబేరుడి అలకాపురి కావచ్చని కూడా కొందరి అభిప్రాయం. సా.శ.477-495 కాలంలో కశ్య పుడనే రాజు దీన్ని నిర్మించాడని కూడా ఒక కథ ప్రచారంలో ఉంది. తరువాత 14వ శతాబ్ది వరకూ దీన్ని బౌద్ధారామంగా ఉపయోగించారు. ప్రస్తుతం ఈ కట్టడం యునెస్కో వారి వారసత్వ ప్రదేశంగా ఉంది.

ఇక్కడి నుండి మేం 'హెర్బల్' గార్డెన్స్ చూడడానికి బయలుదేరాం. సుగంధ ద్రవ్యాలు, మూలికల తోటలు ఈ ప్రాంతంలో విరివిగా ఉన్నాయి. ఇక్కడ ఆయుర్వేద వైద్యం వాడుకలో ఉంది. సాయంత్రానికి మేం 'కాండీ' కి చేరుకున్నాం. ఇక్కడ స్థానిక ఆడిటోరియంలో ఒక 'సాంస్కృతిక ప్రదర్శన' తిలకిం చాం. సుమారు గంటపాటు అద్భుతంగా సాగిన ఈ ప్రదర్శన మనసులను తేలిక చేసింది. సాధారణ నృత్యాలతో పాటు, ఒళ్లు గగుర్పొడిచే విధంగా సాగిన 'అగ్నికీలల విన్యాసం' ఆకట్టుకుంది.

నాలుగవరోజు 'కాండీ' నుండి బయలుదేరి బుద్ధుడి పవిత్ర దంత అవశేషాల ఆలయం - చేరుకున్నాం. దీనిని 'టెంపుల్ ఆఫ్ ద సేక్రెటట్ టూత్ రెలిక్' అనీ, 'శ్రీదళద మాళిగవా' అనీ పిలుస్తారు. ఈ ఆలయం 15వ శతాబ్దంలో నిర్మించారట. బుద్ధుడి పవిత్ర దంతాన్ని ప్రతిష్ఠించి ఆలయం నిర్మించారు. ఈ దంత అవశిష్టం భారత్ నుండి తీసుకువచ్చారట. ఈ దంతం ఉన్న రాజ్యం సుభిక్షంగా ఉంటుందని రాజులు నమ్మేవారట. ప్రపంచంలోని ప్రముఖ బౌద్ధక్షేత్రాలలో ప్రముఖమైనది. ఇది సుమారు 6 మీటర్ల ఎత్తులో రెండు అంతస్తులుగా ఉంటుంది. మొదటి అంతస్తులో బంగారు కుర్చీలో కూర్చున్న బుద్ధుని ప్రతిష్ఠించారు. ఈ ఆలయం శిల్పకళ, భవనసౌందర్యం చాలా విశేషంగా, గొప్పగా ఉన్నాయి. బౌద్ధులు శ్వేతవర్ణానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. తెల్లని వస్త్రాలు ధరించి, తెల్లని పూలు తీసుకుని దర్శనానికి వస్తారు. వందల సంఖ్యలో భక్తులతో ఆలయం కిటకిటలాడుతూ ఉన్నా మనస్సుకు చక్కటి పవిత్ర భావన కలుగుతుంది. ప్రతి సంవత్సరం జులై చివరి నుండి ఆగస్టు మధ్య వరకు, కాండీ బుద్ధ టూత్ ఫెస్టివల్‌ను (క్యాండీ ఎసల పెరహెరా) జరుపుకుంటారు, వేడుక సందర్భంగా, వీధుల్లో అందమైన ఏనుగుల ఊరేగింపు, అలాగే వివిధ జాతి నృత్యాలు, ప్రదర్శనలు ఉంటాయి.

మా తరువాతి గమ్యం - 'రంబోడా' హనుమాన్ ఆలయం. సీతను వెదుకుతూ లంకకు వచ్చిన హనుమ ప్రప్రథమంగా లంకలో ఈ ప్రదేశంలోనే కాలుమో పాడని చరిత్ర. ఒక అందమైన కొండపై ఈ ఆలయాన్ని 'చిన్మయ మిషన్' వారు 1981లో నిర్మించారు. ఈ ఆలయంలో తమిళనాడులోని మహాబలిపురంలో చెక్కిన 18 అడుగుల హనుమ విగ్రహం ఆకర్షణీయంగా ఉంది. ఇక్కడ మేం హనుమాన్ చాలీసా, హనుమంతుడి స్తోత్రాలు పఠించాం. ఆహ్లాదకరమైన వాతావరణం, పరిసరాలు మమ్మల్ని భక్తి పారవశ్యంలో ముంచేశాయి. ఇక్కడే చిన్మయ మిషన్ వారు 'అన్నపూర్ణ' పేరుతో ఆహారశాల నిర్వహిస్తున్నారు. రాత్రికి 'నువారా ఎలియా' చేరుకున్నాం. శ్రీలంకలో అత్యంత సుందరమైన ప్రదేశం, పర్యాటకులు విశేషంగా చేరుకునే స్థలం

– నువారా ఎలియా. ఇది సముద్ర మట్టానికి 1868 మీటర్ల ఎత్తులో ఉంది. అందమైన ప్రకృతి దృశ్యాలు, టీ తోటలు, చల్లటి వాతావరణం ఇక్కడి ప్రత్యేకత. దీనిని 'లిటిల్ ఇంగ్లండ్' అని పిలుస్తారు. శ్రీలంకలో ఈ ప్రదేశం మన 'కశ్మీర్' వంటిది.

మా అయిదవరోజు ప్రయాణం – అశోక వాటికకు. ఇది నువారా ఎలియాలో ఉన్న ఒక తోట. రావణుడు సీతమ్మను బంధించి ఇక్కడే ఉంచాడని రామాయణం చెబుతున్నది. ప్రస్తుతం ఇక్కడ సుందర ఆలయం ఉంది. ఈ ప్రాంగణంలో సీతమ్మ, సీతారామలక్ష్మణుల ఆలయాలు ఉన్నాయి. పక్కనే సీతమ్మ స్నానం చేసిందని చెప్పుకునే ఒక నీటిప్రవాహం ఉంది. ఆ ప్రక్కనే సీతమ్మ కూచుని ఉండేదని, హనుమ ఇక్కడే అమ్మను దర్శించాడని తెలుస్తున్నది. ఇక్కడ

అశోక వాటిక

శ్రీమతితో వ్యాసకర్త

హనుమ మోకాలి గురుతులు ఒక బండ రాయిపై ఉన్నాయి. భక్తులు ఈ ప్రదేశాన్ని దర్శించి, సాష్టాంగ ప్రణామాలు చేస్తారు. ఈ ఆలయం కూడా పూర్తిగా మన దక్షిణభారత సంప్రదాయంలో భారతీయ తమిళులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ మాకంటే ముందుగా వచ్చిన మరో తెలుగువారి సమూహం సీతారామ కల్యాణం వైభవంగా జరిపించింది. 100–150 మంది భక్తులు పాల్గొన్నారు. రామాయణ ఘట్టాలను నెమరేసుకుంటూ, 'సీతమ్మ' తల్లిని తలచు కుంటూ కొద్దిసేపు అక్కడ ప్రార్థనలు చేసాం.

ఇక్కడికి సమీపంలో ఉన్న 'గ్రెగరీ లేక్'లో కొద్దిసేపు నౌకావిహారం చేసాం. చల్లటినీళ్లు, మరింత చల్లటి వాతావరణం... ఎంతో ఆహ్లాదంగా ఉంది.

ఆరో రోజు ఉదయమే బయలు దేరి.. దాదాపు 7 గంటలు ప్రయాణం చేసి, సాయంత్రానికి కొలంబో చేరాలి. కొలంబో సమీపంలోనే విభీషణుడి ఆలయం దర్శించాం. రావణుడి సోదరుడిగా రాక్షసుడిగా జన్మించినప్పటికీ విభీషణుడు ధర్మవంతుడు, నీతి మంతుడు. సీతాపహరణానికి, రాముడితో యుద్ధానికి వ్యతిరేకి. యుద్ధంలో రాముడికి సహకరించాడు. శ్రీరాముడు విభీషణుడిని స్నేహితుడిగా, సలహా దారుగా స్వీకరించి గౌరవించాడు. తరువాత లంకకు పట్టాభిషిక్తుడయ్యాడు. విభీషణున్ని లంకను సంరక్షించే దేవతగా ఇక్కడ కొలుస్తారు. తరువాత 'లోటస్ టవర్' చూసాం. 351.5 (1153 అడుగులు) మీటర్ల ఎత్తులో ఇది దక్షిణాసియాలోనే ఎత్తయినది. ఆసియాలో 11వ, ప్రపంచంలో 19వ ఎత్తయిన నిర్మాణం. దాదాపు 3 లక్షల చదరపు అడుగులకు పైగా వైశాల్యంతో శ్రీలంకలో ఇది పెద్ద పర్యాటక ఆకర్షణగా ఉంది. ప్రవేశ రుసుము 20 అమెరికన్ డాలర్లు. ఇందులో పెద్ద మాల్స్, రివాల్వింగ్ రెస్టారెంట్ ఉన్నాయి. లిఫ్టులద్వారా పై అంతస్థు వరకు చేరుకోవచ్చు. తరువాత పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించాం. శ్రీలంకలో ఇదే మొట్టమొదటి హనుమంతుడి గుడి అని చెబుతున్నారు. హనుమతో పాటు గణపతి, శివుడు, రామపరివారం మొదలగు దేవతలు కూడా ఈ ఆలయంలో కొలువైయున్నారు.

ఏడోరోజు ఉదయం 11 గంటలకు మా తిరుగు ప్రయాణం. ఉదయమే కొలంబోలో మరో ప్రముఖ మైన ఆలయం 'పొన్నంబలవనేశ్వర' శివాలయం. ఇది నల్ల గ్రానైట్ రాతితో, పూర్తిగా భారతీయ సాంప్ర దాయంలో ఉంది. ఈ ఆలయంలోకి అడుగు పెట్టగానే కాళహస్తీశ్వరుడి ఆలయంలా అనిపిస్తుంది. శివుడితోపాటు, అమ్మవారు, గణపతి, నవగ్రహాలు ఇతర దేవతలు ఈ ఆలయంలో ఉన్నాయి. ఈ ఆలయంలో ఎక్కువమంది భారతీయ హిందూ భక్తులు కనిపించారు. దాదాపు ఏడురోజులు సాగిన మా యాత్ర ముగిసింది. మధుర స్మృతులతో, భక్తిపార వశ్యంతో గుండె నిండుగా తృప్తితో సాయంత్రానికల్లా ఇంటికి చేరుకున్నాం. 45 మందితో సాగిన యాత్ర ప్రతిరోజు 'భారత్‌మాతాకీ జై' నినాదంతో ప్రారంభ మయ్యేది. బస్సులో ఏకాత్మతస్తోత్రంతో పాటు భజనలు, స్తోత్రాలు పఠిస్తూ 45 మందినీ ఒకే కుటుంబ సభ్యులుగా, భారతీయ ఏకాత్మ భావనను పండించింది.

– మామిళ్లపల్లి రామ్మూర్తి

భారత యువ బిహార్ ఎన్ని

బిహార్ ఎన్నికలతో భారత రాజకీయాలు నూతన దశలోనికి ప్రవేశించాయి. రాజకీయ సంప్రదాయక నిర్వచనాలను, విశ్లేషణలను మార్చివేశాయి. ప్రపంచ రాజకీయ వేదికను దశాబ్ద కాలంగా పరిశీలిస్తే కొన్ని దేశాలలో 'జనరేషన్–జెడ్' (Gen Z) అని పిలుస్తున్న యువతరం, ముఖ్యంగా మహిళా ఓటర్లు తమ రాజకీయ ప్రాధాన్యతలను, ఆకాంక్షలను, అసహనాన్ని

రాహుల్ ఆశించిన ప్రమాదకర పోకడలకు బిహార్ ఎన్నికలు చెంప చెళ్లుమనిపించే తీరులో సమాధానం ఇచ్చాయి. ఈ ఎన్నికల గెలుపోటములు దేశ యువత, మహిళల ఆకాంక్షలకు, ఆలోచనలకు ప్రతిరూపంగా మారిపోయాయి. అక్కడ ఎన్డీయే విజయం కేవలం ఒక ఎన్నికల ఫలితం కాదు. దేశాభివృద్ధి, సుస్థిరత, జాతీయ గౌరవం పట్ల యువత, మహిళలకు ఉన్న దృఢ విశ్వాసం, మోదీ, ఎన్డీయేల పట్ల విస్తృత స్థాయిలో లభించిన ప్రజా మద్దతుకు ప్రతిబింబం. రాహుల్ వంటి ప్రతిపక్ష నాయకులు 'దాదులతో కూడిన జెన్ జడ్ ఉద్యమం' వస్తుందని హెూరెత్తించినప్పటికీ భారతీయ యువ తరం మాత్రం అభివృద్ధిని, వికాసాన్ని కోరుకుంటు న్నారని, ఇతర దేశాలలో వలే విధ్వంసాన్ని కాకుండా వివేకవంతమైన మార్గాన్ని ఎంచుకున్నారని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయి. అందుకు కారణాలు ఉన్నాయి.

ఉపాధి అవకాశాలు, డిజిటల్ విప్లవం

భారతీయ యువతరం కేవలం ఉద్యోగం కోసం ఎదురుచూసేది కాదు. ఇది వ్యవస్థాపకత (Entrepreneurship), ఆవిష్కరణలు (Innovations), ప్రపంచ వేదికపై గుర్తింపును కోరుకునే తరం. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్టార్టప్ ఇండియా', 'డిజిటల్ ఇండియా', 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాలు ఈ యువ ఆకాంక్షలకు సరిగ్గా సరి పోయే వేదికలను అందించాయి. మొబైల్ డేటా అతి తక్కువ ధరలకు లభించడం, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ద్వారా ఆర్థికవ్యవస్థ డిజిటలై జేషన్ కావడం, చిన్న పట్టణాలు, గ్రామాలలో కూడా వ్యాపార అవకాశాలను సృష్టించింది. మన యువత విధ్వంసంతో, విమర్శలతో సమయాన్ని వృథా

వత విజ్ఞతే ఇ కల ఫలితం

తిరుగుబాటు ధోరణితో చాటుతున్నారు. వాటిని ఆధారం చేసుకుని గత కొంత కాలంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓట్ చోరీ నినాదం పట్టుకున్నారు. దేశంలో ఉద్యమం వస్తుంది, బీజేపీ కథ ముగుస్తుం దంటూ యువతను, మహిళలను అనేక వేదికల నుంచి రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. ఆ నేపథ్యంలో వెలువడినవి కాబట్టే బిహార్ ఫలితాలకు అంత ప్రత్యేకత.

చేసుకోవడానికి బదులు, నైపుణ్యాన్ని ఉపయోగించి ఆర్థికంగా ఎదగడానికి, గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడటానికి ఉన్న మార్గాన్ని ఎంచుకున్నారు. యువత రాజకీయ అస్థిరతను కాదు, తమ కలలను సాకారం చేసే పటిష్ట ఆర్థిక వాతావరణాన్ని కోరుకుంటోంది. అందువల్ల, గత పాలనలో ఉన్న చచ్చుపడిన విధానం (Policy Paralysis) కంటే, మోదీ ప్రభుత్వ వేగవంతమైన, స్పష్టమైన ఆర్థిక సంస్కరణలను, స్వయం సమృద్ధి భారత్‌ను వారు విశ్వసిస్తున్నారు.

మహిళా శక్తికి గౌరవం, సాధికారత

ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే బీజేపీకి మహిళా ఓటర్ల మద్దతు స్థిరంగా పెరగడం కనిపిస్తుంది. దీనికి కారణం ప్రభుత్వం మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా, 'నారీ శక్తి' (స్త్రీ శక్తి)గా, దేశాభివృద్ధిలో భాగస్వాములుగా చూడటం. ఉజ్జ్వల యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గృహాలు), జన్‌ధన్ ఖాతాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ వంటి పథకాలు మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, ఆరోగ్య భద్రతను కల్పించాయి. మెరుగైన శాంతిభద్రతల పరిస్థితి, 'బేటీ బచావో, బేటీ పఢావో' వంటి సామాజిక భద్రతా పథకాలు మహిళల్లో భద్రతా భావాన్ని పెంచాయి. మరుగుదొడ్ల నిర్మాణం వంటి చిన్న చర్యలు సైతం వారికి ఆత్మ గౌరవాన్ని, సామాజిక భద్రతను ఇచ్చాయి. ఇదంతా ఓటు బ్యాంకు రాజకీయంగా కాక, తమ భద్రతకు, గౌరవానికి లభించిన పూచీగా వారు భావిస్తున్నారు.

జాతీయవాదం, సాంస్కృతిక పునరుజ్జీవనం

భారతీయ యువత తమ జాతీయ గుర్తింపు, వారసత్వం పట్ల గర్వపడే స్థితికి చేరుకున్నారు. మోదీ ప్రభుత్వ జాతీయవాద భావజాలం, పటిష్ట విదేశాంగ విధానం, సాంస్కృతిక పునరుజ్జీవనం వంటి చర్యలు వారి హృదయాలను తాకాయి. ప్రపంచ వేదికపై భారత్ స్థానం బలోపేతం కావడం, ప్రపంచ దేశాలు గౌరవంగా చూడటం యువతకు గొప్ప ప్రేరణ. దేశీయ విలువలను కాపాడటంతో పాటు, వాటిని ఆధునికతతో అన్వయించడంలో ప్రభుత్వం విజయం సాధించింది. ఇంతకు ముందు అదేపనిగా భారతీయ సంస్కృతి, చరిత్రల మీద జరిగిన దాడికి నేడు సరైన సమాధానం రావడం ఈ తరం గమనించింది. మూలాల పట్ల గౌరవాన్ని పెంపొందించే నాయకత్వాన్ని స్వాగతించడం అందుకే. రాహుల్ అశించిన 'విధ్వంసక ఉద్యమం' లేదా దేశ వ్యతిరేక భావజాలం భారతీయ యువతకు ఆకర్షణీయంగా కనిపించక పోవడానికీ ఇదే ప్రధాన కారణం. వారు విదేశీ-ప్రేరేపిత, విధ్వంసక భావనల కంటే 'భారత్ ప్రథమం' అనే ఆలోచనకు కట్టుబడ్డారు.

మౌలిక సదుపాయాల విప్లవం, అభివృద్ధి దృశ్యమానం

భారతదేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఒక విప్లవాత్మక మార్పు చోటు చేసుకుంటున్నది. కొత్త హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, రైల్వేలు, విమానాశ్రయాలు, నగరాలలో మెట్రో విస్తరణ ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేశాయి. ఈ మౌలిక సదుపాయాల వృద్ధి సౌకర్యం కోసం మాత్రమే కాదు, ఇది పెట్టుబడులు, ఉద్యోగాలు, మెరుగైన కనెక్టివిటీకి ప్రతీక.

యువతరం తమ చుట్టూ జరుగుతున్న దృశ్యమానమైన అభివృద్ధిని చూస్తున్నారు. కేవలం హామీలను కాదు, పూర్తయిన ప్రాజెక్టులను చూస్తున్నారు. రాజకీయ విమర్శలు, ఆందోళనల కంటే, తమ ప్రయాణ సమయాన్ని తగ్గించే రహదారులను, తమ వ్యాపారానికి వేదికను ఇచ్చే అభివృద్ధిని వారు ఎంచుకుంటున్నారు. ఇది ఆచరణాత్మకమైన ఎంపిక, భావోద్వేగపూరితమైన ఆందోళన కాదు.

సంక్షేమ పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం

మోదీ ప్రభుత్వం సంక్షేమ పథకాల పంపిణీలో పారదర్శకతకు పెద్ద పీట వేసింది. జన్‌ధన్, ఆధార్, మొబైల్ ఉపయోగించి లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనాలు చేరేలా చూడటం వల్ల మధ్యవర్తుల ప్రమేయం, అవినీతి తగ్గాయి. సమాచార యుగంలో పుట్టి పెరిగినందున ఈ తరం పారదర్శకత, జవాబుదారీతనాన్ని కోరుకుంటుంది. పాత పద్ధతులలోని అవినీతి, జాప్యం వారికి నచ్చవు. అందుకే, వారు తమకు నేరుగా ప్రయోజనాలను అందించే, పారదర్శకంగా పనిచేసే నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. ఈ పారదర్శకత, ప్రభుత్వం పట్ల వారి విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసింది.

భారతీయ యువతరం, మహిళలు అభివృద్ధి మార్గాన్ని ఎంచుకున్నారు. వారు కేవలం నినాదాలను, విమర్శలను కాదు, సంకల్పం, సంస్కరణ, సుస్థిరతలను కోరుకుంటున్నారు. బిహార్ ఎన్నికల ఫలితాలు యువత రాజకీయంగా పరిపక్వత చెందుతున్నదని, వివేకవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్నదని స్పష్టం చేస్తున్నాయి. అంటే మన యువతరం విధ్వంసానికి కాకుండా, వికాసానికి ఓటు వేశారు. మోదీజీ నాయకత్వం ఈ యువ ఆకాంక్షలకు, జాతీయవాద భావాలకు, సాంస్కృతిక గౌరవానికి, ఆర్థిక వృద్ధికి ఒక పటిష్టమైన వారధిగా పనిచేస్తోందని భావించారు. కాబట్టి, భారతీయ యువతరం మోదీజీ ఆత్మ నిర్భర భారత్ (స్వయం సమృద్ధ భారత్) ఆలోచనతో ప్రపంచానికి నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉంది. భారత యువత నిస్సందేహంగా దేశ భవిష్యత్తుకు భాగ్యవిధాతగా మోదీజీని చూస్తున్నారు. నరేంద్ర మోదీ వికసిత భారత్ సంకల్పాన్ని నెరవేర్చే దిశగా ప్రయాణించాలని ఓటుతో నిరూపించింది.

బీఎల్ఎన్ పీవీన్,
బీజేపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి, ఏపీ

దేశంలో అత్యవసర పరిస్థితి తొలగిపోయిన తర్వాత నవంబర్ 3, 1977న పట్నాలో ఆర్ఎస్ఎస్ అతిపెద్ద శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఇలా ప్రసంగించారు..

దేశ పరివర్తనలో ఆర్ఎస్ఎస్ కీలకం

ఆర్ఎస్ఎస్ ఒక విప్లవాత్మక సంస్థ. దేశంలో మరే ఇతర సంస్థ కూడా దాని దరిదాపుల్లోకి రాలేదు. సమాజాన్ని సంస్కరించి, కులతత్వానికి ముగింపు పలికి, పేదవాడి కంట నీరు తుడిచే సామర్థ్యం దానికి మాత్రమే ఉంది. సంస్థ పేరులోని "రాష్ట్రీయ" అంటే దేశీయ అని అర్థం వస్తుంది. నేనేదో మిమ్మల్ని పొగడటానికి ఈ మాట అనడంలేదు. మీరు ఓ చారిత్రాత్మక పాత్రను పోషించనున్నారని నేను విశ్వసిస్తున్నాను. నవభారత నిర్మాణ సవాల్ స్వీకరించిన ఈ విప్లవాత్మక సంస్థ మీద నాకు గొప్ప అంచనాలు ఉన్నాయి. నేను మీ కార్యదక్షతను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను. నేను కొన్ని సందర్భాల్లో మీకు సలహాలు ఇచ్చాను. మరికొన్ని సందర్భాల్లో మిమ్మల్ని విమర్శించాను. కానీ ఒక స్నేహితుడిగా మాత్రమే అలా చేశాను. మీతో సరితూగే సంస్థ ఈ దేశంలో మరొకటి లేదు. ఆర్థిక పరివర్తన తీసుకురావడమెలా? గ్రామాల్లో పరివర్తన తీసుకొని రావడమెలా? అనే దాని గురించి ఆర్ఎస్ఎస్ ఆలోచించాలి. మహాత్మా గాంధీ సహా మన నేతలందరూ దీని మీద పనిచేశారు. మీరు ఉదయం పూట చేసే ప్రార్థనల్లో మహాత్మాగాంధీని కూడా కలుపుకున్నారు. ఆయన ప్రతిరోజూ ఉదయం తలచుకోవాల్సిన అర్హత కలిగినవారే. మీరు చేస్తున్న మంచి పనుల్లో ఇది ఒకటి. ఆయన మరికొద్ది కాలం జీవించి ఉన్న పక్షంలో హిందూ సమాజంలో అస్పృశ్యత లాంటి పీడలను తొలగించడంలో మనకు మార్గదర్శనం చేసి ఉండేవారు. కానీ ఇప్పుడు మార్గం స్పష్టంగా ఉంది. ఈ కార్యాన్ని చేపట్టడంలో నాకన్నా కూడా మీరు అన్ని విధాలుగా తగినవారని నేను భావిస్తున్నాను. మీరు నిరంతరాయంగా మన సంప్రదాయాలు, మన సంస్కృతి, మన ధర్మానికి సంబంధించిన విషయాలను బాగా ఆలోచించి, కార్యాచరణలో పెట్టాలి. ఈ సమాజానికి ఘనమైన చరిత్ర ఉంది. మన పూర్వికుల వారసత్వ సంపద ఉంది. ఈ దేశ నిర్మాతలు చేసిన త్యాగఫలం ఉంది. వారు సాధించిన ఘనతలు, మనం గెలుచుకున్న స్వరాజ్యం ఉంది. దీనికంతటికీ వారసులు మీరే. దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మీ భుజస్కంధాల పైన ఉంది. మీరు పలికే మాటకు ఎంతో ప్రభావం ఉంది. మీకు అండగా వేలాది సంవత్సరాల మన పురాతన సంస్కృతి, ఆధ్యాత్మికతల శక్తి ఉంది. మన కళ్ల ముందు జరుగుతున్న పరివర్తనను తీసుకురావడంలో కూడా మీరు ముందు వరుసలో ఉన్నారు. మీ ఆధ్వర్యం లోనే ఈ మార్పు తాలూకు ఫలితాలు ఉద్భవిస్తాయి. నేను సేవ, త్యాగం, పరిత్యాగాలను ఆదర్శాలుగా స్వీకరించాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను. స్వీయ త్యాగ ప్రవృత్తిని, ఉన్నతమైన ప్రవర్తనను సంతరించుకున్న మీరు ఇప్పటికే ఈ ఆదర్శాలను అనుసరిస్తున్నారని అనడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. మీ కోసం కార్యక్షేత్రంగా విస్తారమైన దేశం ఉంది. మీరు ఎంతగానో సాధించ గలరు. అందుకు భగవంతుడు మీకు శక్తిని ఇవ్వాలని, మీరు అలాంటి అంచనాలకు తగ్గట్టుగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాను.



నిరాడం

ఆర్ఎస్ఎస్ గురించి సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జి, పద్మభూషణ్ పురస్కార గ్రహీత జస్టిస్ జేటీ థామస్ మాటల్లో..

నేను క్రైస్తవుడిగా పుట్టాను. క్రైస్తవాన్ని ఆచరిస్తుంటాను. క్రమం తప్పకుండా చర్చికి వెళుతుంటాను. అదే సమయంలో ఆర్ఎస్ఎస్ గురించి అనేక విషయాలు తెలుసుకున్నాను. ఈ దేశ క్రమశిక్షణకు కేంద్రంగా మారిన ఈ సంస్థ పట్ల అభిమానాన్ని పెంచుకున్నాను. 1979 మొదట్లో కేరళ, కోజికోడ్‌లో అదనపు జిల్లా జడ్జిగా నియమితుడినైన సమయంలో ఈ సంస్థకు చెందిన అనేక సానుకూలమైన అంశాలను తెలుసుకున్నాను. అప్పట్లో ప్రిన్సిపల్ జిల్లా జడ్జిగా అత్యంత నిజాయతీపరులైన ఏఆర్ శ్రీనివాసన్ ఉండేవారు. జీవితంలో ఆయన పాటించే క్రమశిక్షణ ప్రస్తావించదగినదిగా ఉండేది. ఆయన పదవీ విరమణ చేసిన వెంటనే ఆర్ఎస్ఎస్‌లో చేరారు. మా ఇద్దరి మధ్య సంభాషణల్లో అనేక అంశాలు వచ్చేవి. ఆ సందర్భాలు ఆర్ఎస్ఎస్ పట్ల ప్రచారంలో అనేక అపవాదుల వెనుక అవాస్తవాన్ని నాకు తెలిసి వచ్చేలా చేశాయి.

బరతకు నిదర్శనం

నాకు ఆర్ఎస్ఎస్ మాజీ సర్‌సంఘచాలక్ కేఎస్ సుదర్శన్‌జీతో కలిసి చెన్నయ్ నుంచి మా స్వస్థలానికి ప్రయాణించే అవకాశం లభించింది. నిరాడంబరమైన వారి జీవన విధానం నన్ను సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది.

కొన్ని స్వార్థపూరితమైన శక్తులు ఆర్ఎస్ఎస్ గురించి చేసిన దుష్ప్రచారం నా ఆలోచనల్లో నుంచి పూర్తిగా తొలగిపోయింది. తదనుగుణంగా నేను ఆర్ఎస్ఎస్ ఆరాధకుడిగా మారిపోయాను. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆర్ఎస్ఎస్ ఉన్నదంటూ జరిగిన ప్రచారం నాకు అసంబద్ధం గానూ, అన్యాయమైనది గానూ అనిపించింది. దాని గురించి మరిన్ని విషయాలు తెలుసుకున్నాను. నిజానికి గాంధీజీని చంపింది ఒకప్పుడు ఆర్ఎస్ఎస్‌లో సభ్యుడిగా ఉన్న వ్యక్తే కావొచ్చు. నేను మహాత్మాగాంధీ హత్యపై జస్టిస్ ఖోస్లా వెలువరించిన తీర్పును చదివాను. పంజాబ్‌కు చెందిన పేరొందిన జడ్జి గాంధీజీ హత్యతో ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని తన తీర్పులో తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ హత్యకు యావత్ సిక్కు సమాజం బాధ్యత వహించాలా? కనుక ఈ దేశంలో ఈ దుష్ప్రచారం ఇక్కడితో ముగిసిపోవాలని నేను భావిస్తున్నాను.

నాకు ఆర్ఎస్ఎస్ మాజీ సర్‌సంఘచాలక్ కేఎస్ సుదర్శన్‌జీతో కలిసి చెన్నయ్ నుంచి మా స్వస్థలానికి ప్రయాణించే అవకాశం లభించింది. నిరాడంబరమైన వారి జీవన విధానం నన్ను సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. ఈ మహోన్నతమైన సంస్థకు చెందిన సభ్యులకు నిరాడంబరత్వం, లోతైన ఆలోచనా విధానం సర్వసాధారణమైన లక్షణాలుగా నేను గుర్తించాను. వారు బైబిల్ నుంచి భగవద్గీత నుంచి సేకరించిన కొన్ని పంక్తులతో కూడిన క్రిస్‌మస్ గ్రీటింగ్ కార్డులను నాకు ఇచ్చారు. అలాంటి ఒక సౌభ్రాతృత్వం ఆర్ఎస్ఎస్ గురించి మరింత తెలుసుకునే అవకాశాన్ని నాకు ఇచ్చింది.

ఈ సంస్థ గురించి నాకు ఎంతవరకు తెలుసు అని తెలుసుకునేందుకు పెట్టిన పెద్ద పరీక్షగా ఇందిరాగాంధీ దేశంలో విధించిన అత్యవసర పరిస్థితి నిలిచింది. ఆ సమయంలో రాజ్యాంగంలోని కొన్ని కీలకమైన అంశాల అమలును రద్దు చేశారు. యావత్ దేశం నియంతృత్వ పాలనలోకి వెళ్లిపోయింది. అప్పట్లో ఉన్న రాజకీయేతర సంస్థల్లో ఆర్ఎస్ఎస్ మాత్రమే నిర్భయంగా పనిచేసింది. ఫలితంగా యావత్ భారతదేశం నియంతృత్వపు కబంధ హస్తాల నుంచి విముక్తి పొందింది. మన నేతలు ఈ దేశం కోసం సంపాదించినవి తిరిగి దక్కించుకోవడంలో మరీ ముఖ్యంగా ప్రాథమిక హక్కులను తిరిగి సంపాదించి పెట్టడంలో అనేక మంది స్వయం సేవకుల జీవితాలను త్యాగం చేసిన ఆర్ఎస్ఎస్‌కు మనం ఎప్పటికీ రుణపడి ఉంటాము.

రాజ్యాంగంలోని 19వ ఆర్టికల్‌లో భారతీయులకు సంప్రాప్తించిన స్వేచ్ఛ జాబితా ఉంది. కానీ దేశ భద్రత కోసం అలాంటి ప్రతీ స్వేచ్ఛను నియంత్రించడం జరిగింది. మనమంతా సురక్షితంగా ఉండాలి కాబట్టి రాజ్యాంగం దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది.

మైనార్టీలకు వ్యతిరేకం అంటూ ఆర్ఎస్ఎస్‌పై జరుగుతున్న దుష్ప్రచారం ఆధారరహితమైనది. నాకు తెలిసినంతవరకు ఆర్ఎస్ఎస్ ప్రకారం మీరు ఏ మతానికి చెందిన వారైనప్పటికీ తప్పనిసరిగా దేశభక్తులై ఉండాలి. మతానికి అతీతంగా మీరు దేశం పట్ల నిబద్ధతను కలిగి ఉండి, దేశభక్తికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలి. ఒక సామ్యవాద గణతంత్ర దేశంలో మతం అనేది ఒకరి గుర్తింపు కారాదు. భారతీ యుడిగా ఉండటమే అతి పెద్ద గుర్తింపు. రాష్ట్రపతిగా నియమితులైన డాక్టర్ జాకీర్ హుస్సేన్‌ను జర్నలిస్టు, కాలమిస్టు టీవీఆర్ షెనాయ్ అభినందించారు. అందుకు బదులుగా డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ నా మతం ఏమిటో మీకు తెలియనప్పుడే సామ్యవాదం గెలిచినట్టు లెక్క అని అన్నారు.

ఆర్ఎస్ఎస్ నిందలు ఎదుర్కొంటున్న మరొక కీలకమైన విషయంగా యూనిఫామ్ సివిల్ కోడ్ – యూసీసీ – ఉమ్మడి పౌరస్మృతి ఉంది. యూసీసీ ఇప్పటివరకు అమలు కాకపోవడాన్ని చూస్తే మన రాజ్యాంగ రూపకర్తలు నిర్దేశించిన ఆదర్శాలు ఇంకా సాకారం కాలేదనిపిస్తోంది. యూసీసీ అమలులో జాప్యం రాజ్యాంగ నిర్మాతలకు అవమానకరం.

'RSS an Open Book
Less Known Dimenstions' నుంచి



కథ

"ఏదీ శాశ్వతం కాదు. వెలితిగా చావకు. తృప్తిగా సెలవు తీసుకో! బతుకు మూన్నాళ్ల ముచ్చట అని తెలిసిన విజ్ఞుడవు. మరు జన్మలో నువ్వు కోరుకున్న జీవితం నీకు లభించాలని మనస్ఫూర్తిగా ఆ దేవుడ్ని... విశ్వ శక్తిని వేడుకుంటున్నాను. నువ్వు చాలా అదృష్టవంతుడవు!" చేయి అందించి కౌగలించుకుని వదిలేశాను.

అతని కళ్లల్లో తడిని చూసాను. పెదవులపై బలవంతపు చిరునవ్వును గమనించాను. అంతే శ్వాస నిలిచి పోయింది.

నా చుట్టూ నిలుచున్న వాళ్ల ముఖాలలో ఆశ్చర్యం? విభ్రాంతి చూపులు చూసి నవ్వాను.

మా మావ నన్ను దూరంగా లాక్కుపోయి? "అదేవిటి అలా ఆశీర్వదించావు? బతికున్నవాళ్లు దురదృష్టవంతులా? చచ్చినోళ్లంతా అదృష్ట వంతులా!?" చిరాకుగా తప్పు చేసినట్టుగా అడిగాడు.

"అవును. వ్యాధులతో, ఈతి బాధలతో పిల్లల దగ్గర నానా అవమానాలు పడుతూ, ఇంకా కుళ్లి చావా మంటావా? అర్థం చేసుకున్నాడు. మృత్యు కౌగిలిలో స్వర సుఖాలు అనుభవిస్తాడు."

"అదేవిటి? పిల్లలు లేరా?"

''విదేశాలలో ఉన్నారంట. రారు! ఈ సమయంలో విమాన టికెట్లు చాలా జాస్తి అట. వచ్చినా.. నిమిషాల్లో తగలబెట్టి తల్లిని మూలదోసి, ఉన్నది జొరుకుపోతారు."

మావ కాస్సేపు మౌనంగా ఉండి బాధతో "మానవ సంబంధాలు ఇంతగా దిగిజారి పోతాయని అనుకోలేదు. స్నేహం, బంధం, అనుబంధం, వాత్సల్యానురాగాలు డబ్బుతో, స్వార్థంతో బంధించబడి దిక్కులేకుండా బతుకుతాయనుకోలేదు" అన్నాడు.

"మరి చావడంలో సంతోషం లేదంటావేమిటి?"

"నువ్వు మరీ కర్కోటకంగా మాట్లాడుతున్నావు. అయ్యో పాపం అని జాలి కూడా లేదు" అన్నాడు రుసరుసలాడుతూ.

"ఎందుకు? సంసారాన్ని ఆదుకునేవారు చనిపోతే జాలికి అర్థముంది"

"చావకూడని వారు ఎందుకు చస్తున్నారు. చావాల్సిన వారు ఎందుకు బతికి ఉంటున్నారు?" పరుషంగా అడిగాడు.

"ఎక్కువకాలం బతకడం వంశ పారంపర్యం అయిఉండొచ్చు. చావడం వాతావరణ కాలుష్యం అవొచ్చు. మానవ నిర్లక్ష్యం కూడా అయి ఉండవచ్చు"

"దేవుని ప్రమేయం లేదంటావా?"

''ఆయనకెందుకు!! నువ్వు ఉపనిషత్తులు చదవలేదేమో! ముఖ్యమైన ఛాందోగ్య ఉపనిషత్ పదమూడవ అధ్యాయంలో స్వర్గం అంటే మానవ శరీరము. దానికి కావలాగా కళ్లు, ముక్కు, చెవులు,

ఎవ్వనిచే జనించు...

డా. కనుపూరు శ్రీనివాసులు రెడ్డి

భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటలో విశిష్ట బహుమతికి ఎంపికైన రచన



మేధస్సు, ఊపిరి! నీ మేధస్సు అంతులేని, అందుకోలేని ప్రపంచం! వాటి కాంతి రేఖలే మనుషులలో ఉన్న అంతర్గత శక్తి అంటే మనలోని అంతరాత్మ! అందుకే నువ్వే దేవుడవు అంటారు. ఇది అందరూ భగవద్గీతను అనుసరించి లేక వాళ్ల విజ్ఞాన బలంతో మహోన్నతులైన ఆధ్యాత్మిక గురువులు మరీ మరీ చెప్పేది. చావు, దేవుని ఇష్టాఇష్టాలు ప్రకారం జరగదు. అది కాల నిర్ణయం."

"కాలానికి అవసరం ఏవిటి? అతలాకుతలమైన ఈ జన్మ చావడానికేనా? అదృష్టం, దురదృష్టం, విధి, రాత ఎవరో రాస్తే మనం ఎందుకు? జీవితానికి అర్థం ఏవిటి?"

ఇంతలో రోడ్డుమీద ఇద్దరు యువకులు చంపుకునేటట్లు కిందా మీదపడుతూ వినలేని బూతుమాటలు మాట్లాడుకుంటూ ఇనపరాడ్లుతో తలలు పగలగొట్టు కుంటున్నారు. ఇంతలో పోలీసులు వచ్చి...?

తీరా విచారిస్తే ఇద్దరూ ఒకే అమ్మాయిని ప్రేమించి నీదా? నాదా? అని గొడవ.

ఇంతలో మధ్య వయసు మధ్య తరగతి పెద్ద మనిషి ఏడుస్తున్న నాలుగు సంవత్సరాల పిల్లాడ్ని లాక్కుంటూ ఎత్తుకుని ఆ గొడవ చూసి, "ఏం జరిగింది సార్ !" అడిగాడు. మావ. ఏం చెప్పాలో తెలియక నా వైపు చూస్తూ?" అదేదో అమ్మాయిల గొడవ" అని 'బిడ్డ ను ఎక్కడికి తీసుకుపోతున్నావు ఈ ఎండలో !" అడిగాడు మావ. .

రోడ్డు వైపే చూస్తూ, "సెల్‌ఫోన్ కావాలంట" అని చెబుతూ, "చూడండి సార్ ఈ దరిద్రం. ఆ సందులో ఏం జరుగుతుందో" అన్నాడు.

చూస్తే, ఇద్దరు యువతీయువకులు అత్యంత ఆధునిక దుస్తులతో సభ్యతమరచి నాన భంగిమలు ప్రదర్శిస్తున్నారు. ఇద్దరం కళ్లు దించుకున్నాము. పోదామని పిల్లాడు తండ్రిని లాగుతూ పెద్దగా ఏడుస్తూ లాగుతున్నాడు. అదుపు తప్పిన శృంగారాన్ని చూస్తూ పరిసరాలు మరిచిపోయి ఉన్నాడతను.

"సరే! మీరు వెళ్లండి. బిడ్డ చూడకూడదు. ఈ వయస్సులో సెల్‌ఫోన్ ఇవ్వకూడదు"

"నాలుగు నెలలకే అమ్మలు వేగలేక ఇచ్చేస్తున్నారు. వాళ్లమ్మకు వీడు డాక్టరో, ఇంజనీరో కావాలని రెండు లక్షలు పెట్టి పెద్ద స్కూల్లో చేర్పించింది. వాడిని స్కూలుకు పంపేదే గగనమౌతుంది. సైకిలు, చెవిలో పెట్టుకుని పాటలు వినేది కావాలని, లేకుంటే చస్తానని ముందుగానే చెప్పేసి ఉన్నాడు. ఎందుకురా? అంటే స్కూల్లో అందరికి ఉంది మరి నాకు లేకపోతే అవమానం కాదా అని ఇంగ్లీషులో పెడసరపు సమాధానం." అన్నాడు కొంచెం బాధగానే.

"మీరేం పని చేస్తారు?"

"భూములు అమ్మడం కొనడం,అక్కడుండే వాళ్లకు మందు వగైరాలను పంపితే మాకు అదీఇదీ ఇచ్చి, కొనేవాడి దగ్గర ఏవో పత్రాలలో తప్పులు చెప్పి డబ్బు లాగడం. ఖర్చుని గురించి నేనేం అనుకోవడంలే! ఒక్కగాని ఒక్కడు. అతి ముదిగారం. పెండ్లాం వాడి మీద ఒక్కమాట పడనివ్వదు అదురుతో చస్తున్నాను".

అడ్డదిడ్డంగా సంపాదిస్తే అంతేకదా! మావ నా వైపు చూసి చిన్నగా అని లేచి పక్కకు వెళ్లాం. మమ్మల్ని తోసుకుని ఒక యువకుడు గుబురు గడ్డం? అరగొరిగిన జుట్టు మాసిన బట్టలతో పరుగెత్తాడు. ఇంతలో ఒక తల్లి లబోదిబోమంటూ నానా కూతలు కూస్తూ అబ్బాయి వెనుక వీధిలోకి వచ్చింది.

"ఈ వాడు ఇంటినే పట్టించుకోడు. పదో తరగతి తప్పి జులాయిలతో తిరుగుతూ కొత్త సినిమా వచ్చిందని టికెట్టు మూడు వేలు అని ఎత్తుకు పోయాడు. ఇంట్లో ఒక్క వస్తువు లేదు. కొనాలి. ఆయనుంటే పొదస్తమానం తాగి ఎక్కడపడి ఉంటాడో? పెన్షన్ ఒక్క పైసా చేతికి ఈడు. సారాయి అంగళ్లు వీధికొకటి పెట్టి సంసారాలను గుల్ల

చేయడానికి 'సాయం' అనే పేరు ఎందుకంట!" ఏడుస్తూ తిట్టుకుంటూ వెళ్లిపోయింది.

మావా నా వైపు బాధగా చూస్తున్నాడు. నేను నవ్వాను.తలవంచుకున్నాడు.

"నిజంగా సంపారాలు, సమాజం నాశనం గావడానికి తాగుడే ముఖ్య కారణం. పొగతాగడం కాదు. నేటి నవ నాగరికత చలన చిత్రాలు ప్రసార మాధ్యమాలు వాటిని సమర్థిస్తున్నాయి" అన్నాను.

"అవును! ఎవ్వరూ దేన్ని లెక్క చేయడం లేదు. వ్యసనాలకు బానిసలై చదువు మానేసి అమ్మాయిల కోసం కొట్టుకుంటూ గంజాయి, సారాయి మత్తులో అమ్మా, అబ్బలను అల్లాడిస్తూ భవిష్యత్తు ఒకటి ఉందని మరిచిపోయారు. అసాంఘిక కార్యాలకు నాయకులవుతున్నారు మారరు... మార్చలేరు." నిరాశతో అన్నాడు మావ.

"మార్పు, సత్సంఘం, పెంపకం? విద్య మీదనే ఆధారపడి ఉంది. పూర్వం గురుకులాలు ఉండేవి. చిన్నప్పటినుండి సభ్యత, సంస్కారం, మాతృ దేవోభవ, పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ అని రంగరించి పోసేవాళ్లు. సంఘం, సమానత్వం ఎంత అవసరమో తెలియ చెప్పేవాళ్లు. వాళ్లకు ఇష్టమైన కళలో ప్రావీణ్యులను చేసేవాళ్లు. గణితం, గుణింతం, సంగీతం, అర్ధశాస్త్రం, ఖగోళ సాముద్రిక శాస్త్రాలు, నాట్యం... అన్నిటిని నిశితంగా, అనునయంతో, ఓర్పుతో మనసులో హత్తుకు పోయేటట్లు చేసేవారు.

పూర్వం గురుకులాలు ఉండేవి. చిన్నప్పటినుండి సభ్యత, సంస్కారం, మాతృ దేవోభవ, పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ అని రంగరించి పోసేవాళ్లు. సంఘం, సమానత్వం ఎంత అవసరమో తెలియ చెప్పేవాళ్లు. వాళ్లకు ఇష్టమైన కళలో ప్రావీణ్యులను చేసేవాళ్లు. గణితం, గుణింతం, సంగీతం, అర్ధశాస్త్రం, ఖగోళ సాముద్రిక శాస్త్రాలు, నాట్యం... అన్నిటిని నిశితంగా, అనునయంతో, ఓర్పుతో మనసులో హత్తుకు పోయేటట్లు చేసేవారు.



మనసును ఎలా అదుపు చేసుకోవాలి, చెడ్డను ఎలా నియంత్రించుకోవాలి అనే దానిపై యోగ,ధ్యానం తప్పక చేయించేవారు. చదువులో వెనక పడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. ఆర్థిక స్తోమతలో పెద్ద,చిన్న అనే భేదం లేకుండా చూసేవాళ్లు. చదువు పూర్తి అయిన తరువాత గురుదక్షిణ వారికి తగ్గట్టు ఇచ్చేవారు. సమాజం ఎలా ఉందో తెలుసుకునేందుకు రాజవంశస్తులను దేశాటనకు పంపేవారు. చక్రవర్తులు, మహారాజులు, ధనికులు వీటిని పోషించేవారు."

''ఇప్పుడు కూడా ఉన్నాయికదా మావ డబ్బులుంటే! భజగోవింద, అచేతన తల్లి కార్పొరేట్... ఆశ్రమ బడులు! అవికూడా గురుకులాలేకదా!"

"కాదు. నాకు తెలిసీ, మనకున్నవి శాంతినికేతన్, ఋషివాలి! ఇప్పుడున్నవి ఆత్మహత్యలు, మాదక ద్రవ్యాల కార్ఖానాలు. కొంతమంది తల్లిదండ్రులు అప్పులుచేసి, తాకట్లు పెట్టి చదివిస్తున్నారు. సరిగ్గా మార్కులు రాకపోతే నిరాశతో కుంగి పోయి చేయకూడని పనులు చేస్తున్నారు. సృజనాత్మకత నశించి పోయి పైశాచికత్వం వాళ్ల వ్యక్తిత్వం అవుతున్నది. చదువంటే ఒక్క వైద్య వృత్తి, లేకుంటే ఇంజనీరింగ్ అనే తప్పుడు అభిప్రాయం ఏర్పడి పోయింది. పిల్లల్ని మానసిక హింసకు గురి చేస్తున్నారు"

"నిజమే! అయినా ప్రభుత్వ బడులలో అధ్యాపకులు ఉంటున్నారా! పాఠాలు చెపుతున్నారా?"

''ఉంటారు. అక్కడ చదివే ఎంతో మంది గొప్పవారు అయ్యారు. కానీ ఇప్పుడు ఈ చదువును వ్యాపారంగా చేసుకుని కోట్లు సంపాదిస్తున్న విద్యాలయాలు ఈ ప్రభుత్వ బడులను అందులో పని చేసే వాళ్లను కొనేసారు. జీతంకోసమే పని చేస్తారు. బిడ్డలు వృద్ధివృద్ధిలోకి రావాలని కాదు. ఎవరైనా ఒకరు చదువు చెప్పి, క్రమ శిక్షణలో పెట్టబోతే తల్లి తండ్రులు వాళ్లను కొట్టబోతున్నారు. ప్రభుత్వం కూడా ఆంక్షలు విధించింది. ఇంకేం చదువుతారు, యోగ్యులవుతారు!!

మన తరంలోముందు తరాలలో కూడా పెద్దబాలశిక్ష అనే ఒక గ్రంథ ఉండేది. ఇప్పుడుకూడా ఉంది.. అది చదివితేచాలు అన్నీ శాఖలను చదివినట్టే! పూర్వకాలంలో స్త్రీలకు బహిరంగ విద్య నిషేధం. ఆచార్యులను ఇంటికి పిలిపించి చెప్పించే వారు.గురుకులాలే సత్సమాజ నిర్మాణ దీపికలు !!"

"అవి ఎందుకు అంతమై పోయాయి?"

"టర్కీ సుల్తాన్ బక్తియార్ కిల్జీ నలంద గురుకుల విశ్వవిద్యాలయాన్ని నాశనం చేసి తొమ్మిది లక్షలకు పైగా సంస్కృత గ్రంథాలను తగలబెట్టి,గురువులను శిష్యులను చంపేసాడు. తప్పించుకున్న శిష్యులు, గురువులు కొన్నిటిని ఎత్తుకు పోయారు. తక్షశిల, విక్రమార్షి, పుష్పగిరి ఆచార్య, శ్రీ స్వామి నారాయణ సంప్రదాయ విద్య ముఖ్యమైనది. వాటి తరపున దేశమంతా ఎన్నో గురుకులాలు ఉండేవి. ఇంకా సింధూతీరాన ఉన్న వాటి గతి కూడా అంతే!

ఆంగ్లేయులు దేశాన్ని ఆక్రమించుకున్నప్పుడు థామస్ బాబింగ్టోన్ మెకాలే, అందరూ ఇంగ్లిష్ చదవాలని 1883 శాసనం చేసాడు. సంస్కృతం, మాతృభాష, ఆచార వ్యవహారాలు అన్నీ మారిపోయాయి. ఇంగ్లిష్ ప్రపంచ భాషగా మారింది.

వేదాలు ఉపనిషత్తులో నిఘూడ సాంకేతిక రహస్యాలు ఉన్నాయని తెలుసుకున్న జర్మనీ అధినేత హిట్లర్, సంస్కృతంలో అపార పాండిత్యం కలిగిన రాజమహేంద్రవరంలో నివసించే బ్రహ్మశ్రీ ధన్డిబాల విశ్వనాథ శాస్త్రిని పిలిపించుకుని వాటిలో యద్ధాలకు పనికి వచ్చే ఆయుధాల మర్మాలు తెలుసుకున్నారు. అవేగాక సభ్యత సంస్కారపు విలువలు,సుఖమయ జీవితం, సమాజ నిర్మాణ విధుల మర్మాలు మన ఉపనిషత్తులలో, వేదాలలో, పురాణాలలో ఉన్నాయి"

"అవి ఎవ్వరికి కావాలి. ఇప్పుడే చూశావుగా పెంపకం, దౌర్జన్యం, అశ్లీలత. అవి మారణాయుధాలు కావా? బతుకులను బుగ్గి చెయ్యడానికి అవి చాలవా?".

"అదే నేటి దరిద్రం.కొన్ని గుణాలు స్వతహాగా వారసత్వంగా వచ్చేవి, మార్చడం అంత తేలికకాదు. ప్రయత్నిస్తే విద్యతో, ఓర్పుతో, సహనంతో, ప్రేమతో మార్చవచ్చు".

"అవి ఎక్కడ దొరకుతాయి. తల్లిదండ్రి ఇద్దరికీ ఉద్యోగాల పరుగులు. సాయం కాలం అరుపులు, ఆగాలు! వాత్సల్యంతో ప్రేమతో దగ్గరకు తీసుకుని ఆ చిన్న వయసులో తప్పులను నరిదిద్ది అన్యోన్యానురాగాలు చూపించే అవ్వా తాతలు కనుమరుగై పోయారు"

"దీనికంతా కారణం. బాధ్యతానుబంధాల మీద గౌరవం లేకపోవడం. విదేశీయ నాగరికతలోని విచ్చలవిడితనం నిజమైన విమోచనమనే పూర్తి నమ్మకం".

"ఇక సుఖంగా ఎలా ఉంటాం? ఆ దేవుడు ఇలాంటి సృష్టిని ఎందుకు ఇచ్చాడు. ఎందుకంత కసి!"

"తొందరపాటు వరాలిచ్చి దేవుళ్లు భరించలేని కష్టాలు తెచ్చుకున్న సంగతి మరిచిపోతే ఎలా? నువ్వు చేసిన తప్పులకు దేవుడు కర్త ఎలా అవుతాడు? ఏ యుగంలో లేదు ఈ సంఘర్షణ. ఇచ్చినమాట కోసం హరిశ్చంద్ర మహారాజు, నలమహారాజు, బలి చక్రవర్తి, సీతారాములు, పాండవులు, మహర్షులు కష్టాలు, యాతనలు అనుభవించినవారే! తప్పించుకునే మార్గం వాళ్లకు తెలియదా?"

"ఆయన సృష్టించిన భూమిపై ఇన్ని ఘాతకాలు, ఘోరాలు చూస్తూ ఎలా ఉంటాడు. ఏదో ఒక అవతారమెత్తి సరి చెయ్యకూడదా?"

"ఇంకా సమయం రాలేదేమో? ఆయన చేతిలో లేదేమో! సృష్టి, దేవుడు సంగతి ఆలోచించకు. మనకు తెలిసిన పంచ భూతాలను గురించి ఆలోచించు.

నవగ్రహాలు, సూర్యుడు, చంద్రుని అత్యంత శక్తిగల విశ్వ అయస్కాంత కిరణాలు భూమిమీద ఉన్న జీవజాతులపై ఎల్లప్పుడూ పడుతూ ఉంటాయి. అందువలన మన మేధస్సులో కొన్ని మార్పులు జరగొచ్చు. బీజాక్షరాల పూజితమైన శ్రీచక్రాలను నిష్ఠాగరిష్ఠులు ప్రతిష్ఠించిన విగ్రహాలు కోరికలు తీర్చే దేవుళ్లు, దేవతలు అవుతారు. మనకు ముక్కోటి దేవుళ్లున్నారు. సృష్టిలో ఉన్న ప్రతిదానిలోనూ దైవత్వం చూస్తాము. అదే హిందూతత్వ గొప్పతనం. కొందరికి అన్నీ ఉన్నా ప్రయత్నించింది ఒక్కటీ జరగదు. ఎందుకు? ఏవిటి? అదే అదృష్టం దరిద్రం! నమ్మితేనే అన్నీ నమ్మకపోతే ఏమీ ఉండదు!".

"నమ్మేకదా కోట్లాది మంది గొంతెమ్మ కోరికలు తీరాలని ప్రతి చెట్టుకు, పుట్టకు మొక్కుతున్నారు.! మానవత్వం, మన్నన, సద్బుద్ధి, దైవత్వమనేది మరిచి పోయారు"

"ఈ విశ్వం, తరువాత జీవులు, దేవుళ్లు ఎలా ఉద్భవించారు అనే విషయంలో భిన్న అభిప్రాయాలున్నాయి. ఋగ్వేదంలోని వదో మండలంలో నూట ఇరవై తొమ్మిది సూక్తంగా ఉన్న నాసదీయ సూక్తం నిజం అనిపిస్తుంది. ఇయం! విసృష్టి! యథ!... యది! నా! నా! వేద !!"

అంటే!! ఉద్భవించెను దేనినుంచో? ఎవరి ధారణ వలన నిలిచెనో?

ఉన్నతోన్నత వ్యోమమందున! అధిష్ఠించే దేవదేవుడు! సృష్టి మూలం చెప్పగలడో! తానుకూడా

నవగ్రహాలు, సూర్యుడు, చంద్రుని అత్యంత శక్తిగల విశ్వ అయస్కాంత కిరణాలు భూమిమీద ఉన్న జీవజాతులపై ఎల్లప్పుడూ పడుతూ ఉంటాయి. అందువలన మన మేధస్సులో కొన్ని మార్పులు జరగొచ్చు. బీజాక్షరాల పూజితమైన శ్రీచక్రాలను నిష్ఠాగరిష్ఠులు ప్రతిష్ఠించిన విగ్రహాలు కోరికలు తీర్చే దేవుళ్లు, దేవతులు అవుతారు. మనకు ముక్కోటి దేవుళ్లు న్నారు. సృష్టిలోఉన్న ప్రతిదానిలోనూ దైవత్వం చూస్తాము. అదే హిందూతత్వ గొప్పతనం.

చెప్పలేడో?!. అదే మాయ, విశ్వమంతా నిండి ఉన్న నిఘూడ రహస్యం."

సునామీలు, భూకంపాలు, మారణహోమాలు, కొన్ని లక్షల మంది చావులకు దేవుడే కారణమని అనలేం. అంత మందికి దురదృష్టం ఒకేసారి వచ్చిందా? భూమి, నీరు, గాలి, అగ్ని, ఆకాశం అనే పంచ భూతాలను కాలుష్య రహితంగా ఉంచుకోగలిగితే ఇవి కూడా జరగవేమో? ఇవి కోపగిస్తే దేవదేవుడు అనే విశ్వకర్త కూడా ఏం చెయ్యలేడు.

నిజ జీవితంలో కోపాలు, తాపాలు, విసుగులు, విరక్తులు కూడా వీటి చలవతోనే ఏర్పడి ఉంటాయని ఆలోచిస్తే అర్థం అవుతుంది. మనం అడవిలో ఒంటరిగా జీవించడం లేదు. రకరకాల మనస్తత్వాలు, మూర్ఖత్వం, ఈర్ష్య ద్వేషాలు, మూడ నమ్మకాలు, దృఢమైన అభిప్రాయాలతో, మదంతో నిండిన సమాజంలో ఉన్నాం. మనకు ఇష్టం లేని పనులు ఎన్నో జరగొచ్చు. కామం, క్రోధం, లోభం, అహంకారం, అసూయలను అదుపులో పెట్టగల వ్యక్తిత్వం కావాలి. అది చైతన్యవంతమైన విద్య వలన, సభ్యతా సంస్కారాలు నేర్పే పెంపకం వలన మాత్రమే అవుతుంది! సృష్టిలో మనం ఒక భాగం. ధర్మార్థకామాలను నియమబద్ధంగా ఆచరించగలిగితే మోక్షం. జీవితం స్వర్గం. లేకుంటే సృష్టి, సమాజం సర్వ నాశనం.?

"గోవిందా.. గోవిందా! హరహర మహాదేవా!" అంటూ శంఖం ఊదుతున్న శబ్దాలకు ఈ లోకంలోకి వచ్చాం.. ★

జాగృతి యాప్ వినియోగంపై విన్నపం

జాగృతి

ఏడున్నర దశాబ్దాలకు పైబడిన సుదీర్ఘ ప్రస్థానంలో సాంస్కృతిక ఔన్నత్యం, రాజకీయాలు, సామాజిక అంశాలు, వర్తమాన సమస్యలు, కళలు, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, పర్యావరణం వంటి పలు అంశాలను చర్చించే విలువైన ఎన్నో వ్యాసాలను జాగృతి అందిస్తూ వస్తోంది. ఈ సంవత్సరం సంఘ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నాము.

ఈ సందర్భంగా పాఠకులకు మరింత చేరువయ్యేందుకు జాగృతి యాప్‌ని సిద్ధం చేశాం.

యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవడానికి ప్లేస్టోర్‌లో **Jagriti Weekly** అని సర్చ్ చేయండి లేదా పక్కనున్న QR Code స్కాన్ చేయగలరు.

APP Login -ఎడమవైపు Menu మీద క్లిక్ చేసి, Login ఎంపికపై క్లిక్‌చేస్తే Login Screen కనిపిస్తుంది.

1. తెరపై కనిపించే యూజర్ నెమ్, పాస్ వర్డ్‌తో లాగిన్ కావచ్చు.
2. Login Screen కింద **Click here to** login with Phone Number పైన క్లిక్ చేసి ఫోన్ నెం. నమోదు చేస్తే, మీ మొబైల్‌కి OTP వస్తుంది. OTPతో లాగిన్ అవ్వండి.
3. మొదటిసారి Login కాగానే, Password మార్పు చేసుకోమని సందేశంతో Screen వస్తుంది. మార్చుకొని, మరలా Login అవ్వాలి.
4. Dashboard: Profile information – User Id, Name, Profile status, Start, End Date, and Receipt Amount వివరాలు కనిపిస్తాయి.
5. Profile Management : View Profile–మీ వ్యక్తిగత చిరునామా, అమౌంట్ వివరాలు చెక్ చేసుకోండి. చిరునామా మార్పు కోసం పైన ఉన్న **JAGRITI** లోగోకి పక్కనే ఉన్న Edit Profileని క్లిక్ చేయండి. పోస్టల్ అడ్రసు ఇచ్చి, పిన్‌కోడ్ టైప్ చేస్తే రాష్ట్రం, జిల్లా వివరాలు వాటంతట అవే వస్తాయి. మండలం, సబ్ పోస్ట్ ఆఫీసు, సంఘ విభాగ్, జిల్లా, ఖండ/నగరాలను మీరు ఎంపిక చేస్తే సరిపోతుంది.
6. Support ticket: మీకు ఏదైనా సమస్య ఉంటే ఇందులో నమోదు చేయండి. 24 గంటలలో మీకు కాల్ చేస్తాము.
7. మిగితా వివరాలు Subscriber Login Videoలో చూడండి.

– మేనేజర్

భాగం-13

పాశ్చాత్యుల తర్కశాస్త్రం

'ప్రమా' అనే సంస్కృత పదానికి బాగా తెలుసుకున్నది, యదార్థ జ్ఞానము అని అర్థం. 'ప్రమా' ఉన్న కారణంగా దానిని ప్రమాణం అని పిలుస్తారు. తర్కశాస్త్రం కొన్ని ప్రమాణాలపై ఆధారపడి కార్యకారణాలను విశ్లేషించే ప్రయత్నం చేస్తుంది. పాశ్చాత్యుల తార్కిక చింతనలో మనోభావనలకే అధిక ప్రాధాన్యం ఉంది.

సాంఖ్యయోగము, వేదాంతశాస్త్రం ప్రకారం... ఇంద్రియాల ద్వారా శబ్దాది విషయాలనే ధ్యానిస్తున్నప్పుడు.... అంతఃకరణం విషయాకార వృత్తిని ధరిస్తుంది. అప్పుడు అంతఃకరణలో ఒక అసంగ పురుషుని ప్రతిబింబం ఏర్పడుతుంది. ఆ ప్రతిబింబంపై తన ప్రతిబింబంతో సమానంగా తాదాత్మ్యాభిమానం ఏర్పడినప్పుడు విషయోపభోగాలపై అభిమానం పుడుతుంది.

ఇది ఎలాగంటే... స్ఫటికంపై ఎర్రని జపాకుసుమం పడినప్పుడు స్ఫటికం తన స్వనిష్ఠను వదులుకుని... ఎర్రని రూపాన్ని ధరిస్తుంది. అలాగే వృత్తితో కూడిన అంతఃకరణంలోని విషయాకారతయే ప్రతిబింబంలో ద్యోతకం అవుతుంది. అందువల్లనే ప్రతిబింబం కూడా ఎర్రని రంగు పూసుకుంటుంది. దానితో తాదాత్మ్యాభిమానం చేత బింబం కూడా తనను తాను ఎర్రనిదానను అని అనుకుంటుంది.

దర్పణం పైన ఉన్న మకిలి కారణంగా దర్పణంలోని ప్రతిబింబంలో కూడా మలినం ఉన్నట్లుగా కనిపిస్తుంది. ప్రతిబింబంతో ఏర్పడిన తాదాత్మ్యాభి మానం కలిగిన వారైనందువల్ల, 'నా ముఖంపై మాలిన్యం ఉంది' అని భావించి... బింబసమానులైన వారు కూడా చింతాగ్రస్తులవుతారు. అదే విధంగా విషయాలపై ఉపరక్తమై అంతఃకరణంలో పురుషుని ప్రతిబింబం ఉంటుంది. అట్టి ప్రతిబింబంతో తాదాత్మ్యాభ్యాసం (అభేదాభ్యాసం) కారణంగా బింబంలో కూడా విషయపరాగాల పట్ల అభిమానం కలుగుతుంది. ఈ విధంగా అసంగము, స్వయం ప్రకాశము అయిన చైతన్యం నుంచి విషయ పరాగం ద్వారా విషయాల ప్రకాశం కలుగుతుంది.

బర్కిలీ (1685-1753) అభిప్రాయంలో, ఉష్ణతతో సమానంగా రూపం, సంస్థానం, గురుత్వం మొదలైనవన్నీ మనస్సులోని భావాలే. అందువల్ల రూపాదులలో కూడా అవి ఉష్ణత కంటే ఏ మాత్రం భిన్నమైనవి కాకపోవడం వల్ల ఏ విశేషమూ లేదు. ఇదే విధంగా వస్తువు గుణాత్మ కమే. గుణాలలో నిలిచిపోవడం సాధ్యం కాకపోవడం వల్ల వస్తువు వస్తువుగానే ఉండిపోతుంది. అందువల్ల గుణవిజ్ఞానం కంటే అతీతమైనది ఏదీ లేదు. భారతీయమైన వేదాంతం ప్రకారం కూడా వస్తుస్థితి ఇటువంటిదే.

శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం మొదలైన గుణాల అభావం చేత పృథ్వీతత్త్వం కొద్దిగా భావనామాత్రంగానే ఉండిపోతుంది. పరమేశ్వరుడు జ్ఞానమయుడు కావడం చేత వ్యవహారంలో అన్ని వస్తువులకు యథాయోగ్యమైన ఉపయోగం కలుగుతుంది. కానీ విచారము చేత వాటితో బాధితుడు అవుతాడు. అనగా అనేక ఆలోచనలు కలుగుతుంటాయి. అందువల్ల అవిచార, స్పృహణీయం కాని ఆనందం కూడా వేరుగా ఉంది. ఈశ్వరుని కల్పనా విషయాలు 'వ్యావహారికం' అని, 'ధారణావిషయం' అని పిలుస్తారు. మనం కల్పించుకున్న పదార్థాలు 'ప్రాతిభాసికాలు', 'కల్పనామాత్రాలు'గా ఉంటాయి. ఇదే భేదం. బ్రహ్మము కంటే భిన్నమైనవన్నీ దృష్టి-సృష్టి మాత్రమైనవి మాత్రమే.

భౌతికవాదులు పరమేశ్వరుడిని కానీ... చేతనయే స్వతంత్రమైనది అని కానీ అంగీకరించరు. అందువల్ల వారి దృష్టికి ఆస్తికవాదుల దర్శనాలు బాధాకరమైనవి అవుతాయి. వారి అభిప్రాయంలో విజ్ఞాన సిద్ధమైన పదార్థానికి కూడా అస్తిత్వం ఉంది. మనసు లేదా చేతన అనేది పదార్థాలలోని గుణం మాత్రమే.

కాంట్ (సా.శ. 1724-1804) ఒక తాత్వికుడు, గణిత శాస్త్రవేత్త. ఆయన రాసిన 'ప్రకృతి ఇతివృత్తం', 'ఊర్ధ్వలోక సిద్ధాంతం' అనే పుస్తకాలు ప్రసిద్ధమయ్యాయి. హ్యూమ్ ప్రతిపాదించిన అజ్ఞేయతత్వం నుండి విజ్ఞాన శాస్త్రాన్ని రక్షించి, ధర్మాన్ని కూడా కాంట్ కాపాడాడు.

కాంట్ సిద్ధాంతం ప్రకారం అన్ని వస్తువులూ పారమార్థిక -ప్రాతిభాసిక అనే రెండు రూపాల్లో ఉంటాయి. అందువల్ల, సాధారణ వ్యక్తికి వస్తువు తాలూకు అసలు స్వరూపాన్ని తెలుసుకునే అవకాశం లేదు. మనసు ఎప్పుడూ కొన్ని కారణాలతో సంలగ్నమై ఉంటుంది. వాటితో కలిసిన మనసు ద్వారానే మనం వస్తువులను అవి ఉన్నదానికంటే భిన్నమైన రూపాలతో దర్శిస్తున్నాం. ఉదాహరణకు నీలం కళ్లజోడుతో చూసే కళ్లకు అన్ని వస్తువులూ నీలంగా కనిపిస్తాయి. అలాగే ఏవో కొన్ని 'కారణాల'తో అనుసంధానమైన మనస్సు ద్వారా దేశ కాలాదులలో వ్యాపించి ఉన్న వాటిని వస్తువులుగా గుర్తిస్తున్నాం. అనుభూతిలో వాటికి వస్తువులనే ప్రసిద్ధి కలుగుతుంది. కానీ దానికంటే ముందు రూపాదులు లేని వస్తువులే ఉండి ఉంటాయి.

సమస్త కార్యకలాపాలు సంకల్పం మీదనే ఆధారపడి ఉంటాయి. తర్కం, గణితం వంటి శాస్త్రనియమాలు కూడా సంకల్పాత్మకమైనవే. ఉదాహరణకు రెండు, మూడు కలిపితే ఐదు అవుతుంది. ఇది గణిత నియమం. కార్యం ఎప్పుడూ సకారణమే అయి ఉంటుంది. మామిడి పండు మామిడిచెట్టు నుంచే వస్తుంది. తనకంటే భిన్నమైన చెట్టునుంచి మామిడి వచ్చే అవకాశం లేదు అని తర్కశాస్త్రం చెబుతోంది. ఈ భావనలన్నీ మనసుకు సంబంధించినవే... ఎందుకంటే ఎవరికైనా మనసు ఎలా నిర్మాణమై ఉంటే... దాని ప్రకారమే ఆలోచనలు కూడా ఉంటాయి. మనోరీతుల వలెనే విషయాల పట్ల కలిగే ఆలోచనా ధోరణులు కూడా భిన్నంగా ఉంటాయి. మన ధారణల ప్రకారమే మన ప్రపంచం ఉంటుంది. అయితే, మన విచార ధారల వల్ల వస్తు వ్యవహారాలు కూడా ప్రభావితం చెందుతాయని చెప్పడానికి ఎంత మాత్రమూ వీల్లేదు.

(వచ్చేవారం... మార్క్స్ వాదానికి పూర్వరంగం)

హిందీమూలం : కరపాత్రీ స్వామి

అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

మహిళా ఐపీఎల్ నాలుగో సీజన్ వేలం సరికొత్త రికార్డులతో దద్దరిల్లింది. భారత స్టార్ ఆల్ రౌండర్ దీప్తి శర్మ, తెలుగుతేజం శ్రీచరణి కళ్లు చెదిరే ధరతో లంకెలబిందెలు దొరికినంతగా మురిసిపోతున్నారు.

మహిళా ఐపీఎల్ వేలంలో రికార్డుల మోత...!

భారత క్రికెట్ బోర్డు వ్యాపారం ఐపీఎల్ వ్యాపారం కొత్తపుంతలు తొక్కుతోంది. పురుషులు, మహిళలు అన్న తేడా లేకుండా సీజన్ సీజన్‌కూ వేలంవెర్రి స్థాయిని మించిపోతుంది. ఇటీవలే ముగిసిన మహిళా వన్డే ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారతజట్టులోని పలువురు కీలక సభ్యులు కలనైనా ఊహించని కాంట్రాక్టులను సాధించి ఐపీఎల్ సరికొత్త మహాలక్ష్ములుగా చరిత్ర సృష్టించారు.

2.60 కోట్ల నుంచి 3.20 కోట్లకు

జనవరి 9 నుంచి ఫిబ్రవరి 5 వరకూ జరుగనున్న మహిళా ఐపీఎల్ నాలుగో సీజన్ వేలంలో మొత్తం 277 మంది ప్లేయర్లు 73 స్థానాల కోసం పోటీపడితే తమ జట్ల అవసరాలకు తగ్గట్టుగా వివిధ ఫ్రాంచైజీలు 67 మందిని మాత్రం కొనుగోలు చేయగలిగాయి. వేలం బరిలో రెండుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్, మాజీ చాంపియన్ బెంగళూరు రాయల్ చాలెంజర్స్‌తో పాటు యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలు నిలిచాయి.

దీప్తి శర్మకు రికార్డు ధర....

ఇటీవలే ముగిసిన 2025 ఐసీసీ వన్డే ప్రపంచకప్ లో భారత్ విజేతగా నిలవడంలో ప్రధానపాత్ర వహించిన ఉత్తరప్రదేశ్ స్పిన్ ఆల్ రౌండర్ దీప్తి శర్మకు రికార్డు ధర పలికింది. గత సీజన్లో 2.60 కోట్ల ధరకు యూపీ వారియర్స్ జట్టుకు సేవలు అందించిన దీప్తిని..తాజాగా నిర్వహించిన వేలం ద్వారా అదే ఫ్రాంచైజీ 3.20 కోట్ల ధరకు అతి కష్టం మీద సొంతం చేసుకోగలిగింది.

మహిళా ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధర దక్కించుకొన్న ఘనత బెంగళూరు రాయల్ చాలెంజర్స్ కెప్టెన్ స్మృతి మంధన మొదటి స్థానంలో (3.40కోట్లు) నిలవగా దీప్తి శర్మ ఆ తర్వాతి స్థానంలో (3.20 కోట్లు) నిలిచింది. ప్రపంచకప్ ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకోడంతో పాటు అత్యుత్తమంగా రాణించిన కారణంగా 60 లక్షల రూపాయలు అదనంగా దక్కించుకో గలిగింది.

అంచనాలకు మించి ధరను దక్కించుకొన్న వారిలో మీడియం పేస్ ఆల్ రౌండర్ శిఖా పాండే (2.40 కోట్లు), విదేశీ క్రికెటర్లలో అవేలియా కెర్ (3 కోట్లు), న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డివైన్ (2 కోట్లు), ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మెగ్ లానింగ్ (1.90 కోట్లు), కరీబియన్ పవర్ హిట్టర్ షీనెల్ హెన్రీ (1.30 కోట్లు), దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ (1.10 కోట్లు) ఉన్నారు.

భారత ఇతర క్రికెటర్లలో స్నేహ రాణాకు 50 లక్షలు, క్రాంతి గౌడ్ కు 50 లక్షలు, హర్లీన్ డియోల్ కు 50 లక్షలు, రేణుక సింగ్ కు 60 లక్షల రూపాయల ధర పలికింది

తెలుగమ్మాయిలకు జాక్ పాట్....

తెలుగు రాష్ట్రాల స్టార్ ప్లేయర్లు శ్రీచరణి రెడ్డి, అరుంధతి రెడ్డి వేలం ద్వారా భారీమొత్తాలను సంపాదించు కొన్నారు. గతసీజన్లో కేవలం 55 లక్షల రూపాయల ధర మాత్రమే పలికిన కడప స్పిన్నర్ శ్రీచరణిని 1.30 కోట్ల ధరకు ఢిల్లీ క్యాపిటల్స్ తిరిగి కైవసం చేసుకోగలిగింది. శ్రీచరణి కనీసవేలం ధర 30 లక్షల రూపాయలు మాత్రమే కాగా.. ప్రపంచకప్‌లో అంచనాలకు మించి రాణించిన కారణంగా అనూహ్య ధరను దక్కించుకో గలిగింది.

హైదరాబాద్‌కు చెందిన మీడియం పేసర్ అరుంధతి రెడ్డికి 75 లక్షల రూపాయల ధర పలికింది. బెంగళూరు రాయల్ చాలెంజర్స్ జట్టు అరుంధతిని దక్కించుకొంది.

జనవరి 9 నుంచి నాలుగోసీజన్ సమరం...

మహిళా ఐపీఎల్ నాలుగో సీజన్ పోటీలు జనవరి 9 నుంచి ఫిబ్రవరి 5 వరకూ నిర్వహించ నున్నారు. మొత్తం 22 మ్యాచ్‌లను నవీ ముంబై, బరోడా వేదికలుగా మాత్రమే జరుగుతాయి.జనవరి 9న నవీముంబై డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరిగే ప్రారంభ మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన ముంబై ఇండియన్స్‌తో మాజీ చాంపియన్ బెంగళూరు రాయల్ చాలెంజర్స్ తలపడనుంది.

ఎమిలినేటర్, ఫైనల్ రౌండ్ మ్యాచ్ లకు బరోడాను వేదికగా ఎంపిక చేశారు. భారత మహిళా క్రికెటర్ల దశ, దిశను మార్చడంలో ఐపీఎల్ ప్రధానపాత్ర వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాలోని బిగ్ బాష్ లీగ్‌ను మించి భారత మహిళా ఐపీఎల్ ఆదరణ సంపాదించడం విశేషం.

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

హక్కులే కాదు బాధ్యతలు ఆచరించి పటిష్ట భారత్‌ని నిర్మించాలి



భాగ్యనగర్ : భారత రాజ్యాంగ నిర్మాణంలో ముసాయిదా సంఘం అధ్యక్షునిగా బీఆర్ అంబేద్కర్ విలక్షణమైన పాత్రను పోషించారని, సాధారణ భారతీయుడు కూడా ప్రధానిని ప్రశ్నించ గల స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగం ప్రసాదించిందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ అన్నారు. సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న భాగ్యనగర్‌లోని మర్వాడి శిక్షణ సమితి న్యాయశాస్త్ర కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.చేతితో రాసిన మూల భారత రాజ్యాంగ ప్రతిలో 295మంది మేధావులు, రాజ్యాంగ సభ్యుల సంతకాలతో అద్భుత కళాఖండంగా రూపొందించారని ఆయన గుర్తు చేశారు.

సర్దార్ వల్లభభాయ్ పటేల్ సూచన మేరకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ లేఖ ద్వారా బెంగాల్ నుండి అత్యంత విశ్వసనీయ వ్యక్తిగా అంబేద్కర్ ఎన్నికై, రాజ్యాంగ సభలో ప్రవేశించారని జస్టిస్ లక్ష్మణ్ చెప్పారు. బెనగల్ నర్సింగరావ్ రాజ్యాంగ చిత్తుప్రతి తయారు చేయగా, మెరుగులు దిద్ది, 2 వేల వరకు ప్రశ్నలకు సమాధానం చెప్పారని, ఆపై నవంబర్ 25, 1949న రాజ్యంగ పరిషత్‌కు సమర్పించగా 26న ఆమోదం పొందిందని జస్టిస్ లక్ష్మణ్ చెప్పారు. 2015 నుండి రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం. ట్రాన్సజెండర్‌లు కూడా న్యాయవ్యవస్థలో పనిచేస్తున్నారంటే, 39 ఏ సెక్షన్ ఆధారంగా కార్మికులు,హమాలీలు మొదలైన నిరుపేదలకు న్యాయస్థానం ఉచితసేవలు అందిస్తుందంటే దానికి కారణం మన రాజ్యాంగమేనని అన్నారు. సమాచార చట్టం ద్వారా ఏ సమాచారాన్నైనా పొందే అవకాశం, హక్కులే కాదు బాధ్యతలు ఆచరించి బలమైన భారత్‌ని నిర్మించు కోవాలని, భారత స్వాతంత్ర్యాన్ని నాటి ఇంగ్లాండ్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ ఎద్దేవా చేసినా అది అసంబద్ధమని భారత్ తనను తాను నిరూపించుకుందని తెలియజేశారు.

అడిషనల్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ నేటి యువతరం రాజ్యాంగాన్ని సరియైన రీతిలో అధ్యయనం చేసి తర్వాతి తరానికి అర్థమయ్యేందుకు దోహదపడాలని కోరారు. అఖిల భారత సమరసతా కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ ప్రసంగిస్తూ రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ అంబేద్కర్ పాత్రని ఎవరూ తక్కువ చేయలేరని అన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత సమరసతా సంయోజకులు శ్యామ్‌ప్రసాద్ రాసిన 'రాజ్యాంగం ప్రత్యేకతలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. న్యాయవాది మాతంగి రమేష్‌బాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మహేష్ రాజే, ఆర్‌డిఓ (రిటైర్డ్) దేవేందర్ రెడ్డి, శ్రీనాథ్, సమరసతా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో భారత రాజ్యాంగ దినోత్సవం

శ్రీకాళహస్తి : భారత రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26) సందర్భంగా సామాజిక సమరసతవేదిక ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమరసత సంయోజక్ చంద్రశేఖర్, అధ్యక్షులు పసల వీరాస్వామి వేదిక ప్రాంత కార్యకర్త అంజూరు బాలసుబ్రహ్మణ్యం, సభ్యులు శ్రీనివాస్, రంగయ్య, సురేష్, మంగిరెడ్డి, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విద్యావిహార పాఠశాల వార్షికోత్సవం

భాగ్యనగర్: ఘట్‌కేసర్‌లోని శ్రీ విద్యావిహార పాఠశాల క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 29న పాఠశాల ప్రాంగణంలో కన్నుల పండువుగా జరిగింది. వార్షికోత్సవంలో భాగంగా ఇది నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు జిష్ణుదేవ్ వర్మ, గౌరవ అతిథు లుగా అర్జున అవార్డు గ్రహీత వి.రవికాంత్ రెడ్డి, దక్షిణమధ్య క్షేత్ర ప్రచారక్ భరత్ విచ్చేశారు. ఈ కార్య క్రమంలో ప్రాంత సంఘచాలక్ బర్ల సుందర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఉన్నత స్థాయికి ఎదగాలి

తాడేపల్లిగూడెం : సేవలు పొందే స్థితినుండి సేవలు చేసే స్థితికి దివ్యాంగులు చేరుకోవాలని, వారికి గల దివ్యమైన శక్తితో ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలని నవంబర్ 30న తాడేపల్లిగూడెంలోని మహిళా కళాశాలలో జరిగిన పశ్చిమగోదావరి జిల్లా దివ్యాంగుల సమ్మేళనంలో వక్తలు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జున యూనివర్సిటీ సైన్స్- ఆర్ట్స్ కళాశాల పిన్సిపాల్ యమ్.సురేష్, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు బి.రాంకుమార్, ఆర్ఎస్ఎన్ ఆంధ్రప్రదేశ్ సహప్రాంత సంఘచాలక్ సుంకపల్లి రామకృష్ణ, తాడేపల్లిగూడెం ఎస్‌బీఐ మేనేజర్ దసిక శ్రీనివాసు, లయన్స్ క్లబ్, తాడేపల్లిగూడెం రీజనల్ మేనేజర్ సుంకర శ్రీనివాస్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. దివ్యాంగులు స్వయంగా తయారుచేసిన వస్తువులను ప్రదర్శించారు. డా. లక్క సుకుమార్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. వీల్‌చైర్లను అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సక్షమ్ ప్రాంత అధ్యక్షులు శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షులు ఏ. వి. యస్.మూర్తి, జిల్లా సభ్యులు పాల్గొన్నారు.

సంచార జాతులు తమ ఉనికిని చాటుకోవాలి

భాగ్యనగర్: సంచార జాతులు సంఘటితమై తమ హక్కులు సాధించుకునే దిశలో జిల్లా,రాష్ట్ర స్థాయిలో సదస్సులు నిర్వచించి తమ ఉనికిని చాటుకోవాలని, నిరంతరం పొట్ట కూటికి ఊరూరు తిరిగే ఈ జాతులు కూడు,గుడ్డ, నీడ కోసం

తపించిపోతున్నారని తను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు ఎదురైన సంఘటనలు గుర్తు చేసుకుంటూ, కేంద్ర ప్రభుత్వ నిధులు సుమారుగా 9 వేల కోట్లు మురిగి పోకుండా వారి సంక్షేమం కొరకు సద్వినియోగ పడేలాగున రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర మాజీగవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ అన్నారు.

సంచార జాతుల సమూహాలతో ఉస్మానియా యూనివర్సిటీ సెంటినరీ హాల్‌లో నవంబర్ 30న తెలంగాణ సంచారతెగల సంక్షేమసమితి ఆధ్వర్యంలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన డాక్టర్ శ్రీనివాసులు దాసరి మాట్లాడుతూ సమాజం సంచారజాతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. పక్కా ప్రణాళికలతో వచ్చే ఐదేళ్లలో ఈ సమూహాల్ని విద్యా ఉద్యోగపరంగా saturation mode లో అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వాలపై ఉందని గుర్తు చేశారు.

భక్తాగ్రేసరులు

సదాశివ బ్రహ్మేంద్ర సరస్వతి

సదాశివ బ్రహ్మేంద్ర సరస్వతి (శివరామకృష్ణ) తెలుగు దంపతులు మోక్ష సోమసుందర అవధాని, పార్వతి దంపతులకు తమిళనాడులోని తిరువిశైనల్లూర్‌లో జన్మించారు. కుంభకోణంలో ఎక్కువ కాలం నివసించారు. కర్ణాటక సంగీతానికి విశేష సేవలు అందించారు. పదిహేడవ ఏటనే వివాహం కాగా, కొంతకాలానికే సన్యసించారు. సత్యాన్వేషణకై ఇల్లు వదిలారు. సన్యసించిన తరువాత అర్ధనగ్నం సంచరించేవారు. అద్వైతంపై 'ఆత్మ విద్యా విలాసం' అనే గ్రంథం రాశారు. పుదుకొట్టాయ్ రాజు తొండమాన్‌కు దక్షిణామూర్తి సైకత లింగాన్ని బహూకరించి, దక్షిణామూర్తి మంత్రోపదేశం చేశారు. అనేక ఆలయాలలో విగ్రహ ప్రతిష్ఠలు చేయించారు. తంజావూర్ సమీపంలోని పున్నైనల్లూర్‌లో మరియమ్మన్ దేవతను ప్రతిష్ఠించారు. కామాక్షి ఆలయంలో దేవదనపట్టి విగ్రహస్థాపనకు మార్గదర్శకత్వం వహించారు. కుంభకోణం వద్ద తిరునాగేశ్వరం రాహుస్థలంలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, గణపతి యంత్రాన్ని నిక్షిప్తం చేశారు. నెరూర్, మన్‌మదురైలో సదాశివబ్రహ్మేంద్ర పేరిట ఏటా సంగీత ఉత్సవాలు జరుగుతాయి.

కథ | పాలధర పాలకు - నీళ్లధర నీళ్లకు!



ఒక ఊర్లో ఒక పాలవర్తకుడు ఉండేవాడు. అతడు ప్రతిరోజూ పాలల్లో సగానికి పైగా నీళ్లు కలిపి అమ్మేవాడు. ప్రజలకు అతని పాలు నచ్చేవికావు. అయినా, ఇంకెక్కడా దొరక్కపోవడంతో తప్పనిసరై అతని వద్దే కొనేవారు.

ఒక రోజున అతనికి పాలు అమ్మితే ఒక వంద రూపాయి నాణాలు వచ్చాయి. వాటినొక సంచీలో వేసుకొని సంతోషంగా ఇంటికి తిరిగిపోతున్నాడు.

మధ్యాహ్నం ఎండ చాలా ఎక్కువగా ఉంది. "కాసేపు విశ్రాంతి తీసుకొని వెళ్తే బాగుంటుంది" అనుకొని చెరువు గట్టుపైనున్న ఒక చెట్టు నీడలో పడుకున్నాడు.

చల్లని గాలికి అతనికి హాయిగా నిద్రపట్టింది. కాసేపైన తర్వాత అతనికి ఏవో రూపాయి కాసులు పడ్డ చప్పుడు విన్పిస్తోంది.

ఉలిక్కిపడి లేచి చూశాడు. తలక్రింద మూటలేదు. చెట్టుపైన ఒక కోతి చేతిలో ఆ సంచీ ఉంది.

ఆ కోతి ఒక్కొక్క రూపాయినీ తీసి కొరికినట్లే కొరికి క్రిందకు విసిరివేస్తోంది.

పద్యం

పూజకన్న నెంచ బుద్ధి నిదానంబు
మాటకన్న నెంచ మనసు ద్రుఢము
కులముకన్న మిగులు గుణము ప్రధానంబు
విశ్వధాభిరామ వినురవేమ

భావం : రోజూ పూజా పునస్కారాలు చేస్తూ నేను మంచి వాడిని అనుకుంటే సరిపోదు. ఎన్ని పూజలు చేసిన బుద్ధి వంకరగా ఉంటే లాభం లేదు. మాటకంటే మనసు గట్టిది కావాలి. కులం కంటే గుణం ప్రధానంగా ఉండాలి.

శ్లోకం

ధనాని జీవితం చైవ
పరార్థే ప్రాజ్ఞ ఉత్సృజేత్
సన్నిమిత్తే వరం త్యాగ
వినాశే నియతే సతి

భావం : బుద్ధిమంతులు తమ సంపదను, జీవితాన్ని పరుల కోసం వినియోగించాలి. ఎప్పుడో ఒకప్పుడు నశించే అశాశ్వత వస్తువులను మంచి ప్రయోజనాల కోసం సకాలంలో త్యాగం చేయడం మంచిది కదా!

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

గజం	అద్దం
ముకురం	ఆకాశం
యుక్తి	ఏనుగు
అంబరం	సమూహం
నికరం	ఉపాయం

జవాబులు : గజం-ఏనుగు, ముకురం-అద్దం, యుక్తి-ఉపాయం, అంబరం-ఆకాశం, నికరం-సమూహం

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు

డాక్టర్ వి. నారాయణన్

ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త. 1964లో తమిళనాడులో జన్మించారు. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) 11వ చైర్మన్‌గా సేవలు అందించారు. తిరువనంతపురంలోని వలయమాలలో లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్ డైరెక్టర్‌గానూ వ్యవహరించారు. ఇస్రోలో రాకెట్, చంద్రయాన్ మిషన్ కొరకు క్రయోజెనిక్ ప్రొపల్షన్ సిస్టమ్స్ అభివృద్ధి కోసం సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఎనలేని కృషి చేశారు.

జనరల్ నాలెడ్జ్

1. బిహార్ ముఖ్యమంత్రిగా ఇటీవల ఎవరు ప్రమాణ స్వీకారం చేశారు?
2. ఘనా దేశపు రాజధాని ఏది?
3. ప్రపంచంలోనే అతిపెద్ద జంతువు ఏది?

సమాధానాలు : 1. నితీశ్ కుమార్, 2. అక్రా 3. బ్లూ వేల్.

మెదడుకు మేత

చెట్టుకు కాయని
కాయ..
కరకరలాడే
కాయ?

జవాబు : కజ్జికాయ

ఒక రూపాయిని చెరువులోను, ఒక రూపాయిని గట్టు మీద పడేస్తోంది. చివరకు ఖాళీ సంచిని కూడా నేలపైకి విసిరికొట్టింది.

ఆ పాలవాడు ఏమీ చేయలేక అలా చూస్తూ ఉండిపోయాడు. మెల్లగా వెళ్లి గట్టుపైబడ్డ నాణాల్ని ఏరుకొని సంచీలో వేసుకొని గబగబా ఇంటికి చేరుకొన్నాడు.

ఉన్న సొమ్మును లెక్కబెడితే యాభై నాణాలు మాత్రమే ఉన్నాయి. అంటే తాను కలిపిన సగం నీళ్ల ధర నీళ్లలోకే పోయిందన్నమాట.

అక్రమంగా సంపాదించిన సొమ్ము ఎప్పటికీ నిలవదని ఆ పాలవాడు అర్థం చేసుకున్నాడు. ★

మంచిమాట

కనిపించే దాన్ని
చూడటానికి కళ్లు చాలు,
కనిపించని దాన్ని
చూడటానికి వివేకం కావాలి

విందు.. వినోదం... పెండ్లి.. పేరంటం...
అన్నింటా మీ నేస్తం.
క్రేన్
వక్క పలుకులు
వీటికి సాటి మరేవి లేవు
www.craneindia.net
శ్రీ గ్రంధి సుబ్బారావు మరియు శ్రీమతి గ్రంధి లక్ష్మీనరసమ్మ
ఇప్పుడు మీ కోసం సరికొత్త ప్యాకింగ్‌లో సరికొత్త రుచులతో
Taste of India
CRANE
BETEL NUT PIECES
Since 60 Years
₹10/-
CRANE
SWEET BETEL NUT PIECES
Since 60 Years
PREMIUM
CRANE
BETEL NUT PIECES
₹5
CRANE
₹5
TARA ◆ 9044

వారఫలాలు

8 - 14 డిసెంబర్ 2025

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసు కుంటారు. ఇంటి నిర్మాణయత్నాలు సానుకూలమవు తాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు సజావుగా సాగి లాభాలు దక్కుతాయి. ఉద్యోగాలలో సమస్యలు తీరి ఒడ్డున పడతారు. రాజకీయవేత్తలు, కళాకారుల కృషి ఫలించే సమయం. రచయితలకు శుభవార్తలు. 9,10 తేదీల్లో దూరప్రయాణాలు. ధన నష్టం, చికాకులు. విష్ణు ధ్యానం చేయండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

బంధువులు,స్నేహితులు ఒత్తి పెంచి ఉక్కిరిబిక్కిరి చేస్తారు. మనోనిబ్బరంతో ముందడుగు వేయడం మంచిది. తీర్థయాత్రలు చేస్తారు. ఆరోగ్యం కొంత ఇబ్బంది పెడుతుంది. వ్యాపారాలు ముందుకు సాగక ఇబ్బంది కలిగిస్తాయి. ఉద్యోగాలలో ఒడుదుడుకులు ఎదుర్కొంటారు. పారిశ్రామికవేత్తలు, వ్యవసాయదారు లకు శ్రమే మిగులుతుంది. 13,14 తేదీల్లో శుభ వార్తలు. వాహనయోగం. కీలక నిర్ణయాలు. శ్రీకృష్ణస్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

గతంలో జరిగిన ముఖ్యమైన సంఘ టనలు గుర్తుకు వస్తాయి. ఇంటి నిర్మాణంలో ఇబ్బందులు తొలగుతాయి. నిరుద్యోగులకు ముఖ్య సమాచారం. వ్యాపారాలు ప్రగతిపథంలో కొనసాగి ఉత్సాహంతో గడుపుతారు. ఉద్యోగస్తులకు కృషి ఫలిస్తుంది. కళాకారులు, వైద్యులు అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. క్రీడాకారుల ఆశలు ఫలిస్తాయి. 10,11 తేదీల్లో ఖర్చులు అధికం. ఆరోగ్య సమస్యలు. ప్రయాణాలు వాయిదా. గణేశాష్టకం పఠించండి.



కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

కాంట్రాక్టులు పొందడానికి యత్నాలు కలసి వస్తాయి. అనుకున్న రాబడి పొంది ఉత్సాహంగా గడుపుతారు. ముఖ్య కార్యక్రమాలలో ఆటంకాలు తొలగుతాయి. ఉద్యోగులు మరింత గుర్తింపు పొందు తారు. పరిశోధకులు, డాక్టర్లు అనుకున్న లక్ష్యాల వైపు సాగి విజయాలు సాధిస్తారు. కళాకారులకు కొత్త అవకాశాలు. 8,9 తేదీల్లో మానసిక సంఘర్షణ. దూరప్రయాణాలు. ఇంటా బయటా ఒత్తిడులు. నృసింహస్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

కుటుంబసభ్యులతో సత్సంబంధాలు మెరుగు పడతాయి. మీ సహనమే రక్షగా నిలుస్తుంది. ఆస్తి విషయంలో ఒప్పందాలు చేసుకుంటారు. విద్యార్థులు కోరుకున్న విధంగా అవకాశాలు పొందుతారు. వాహన సౌఖ్యం. కళాకారులు, రచయితలకు చెప్పుకో తగ్గ అభివృద్ధి కనిపిస్తుంది. 13,14 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. కొన్ని ఒత్తిడులు ఎదురవుతాయి. రాఘవేంద్రస్తోత్రాలు పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

బంధువుల విమర్శలతో మనస్తాపం కలుగు తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయత, అనురాగం పంచుకుంటారు. ఉద్యోగుల కృషి ఫలించి ఉత్సాహంగా సాగుతారు. రాజకీయ, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. రచయితలు, వైద్యులకు అత్యంత ముఖ్య సమాచారం. 12,13 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. గణేశాష్టకం పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

భూ సంబంధిత వివాదాలు కొలిక్కి వస్తాయి. వాహన, గృహయోగాలు కలుగుతాయి. వ్యాపారాలలో ఇబ్బందులు తొలగి ఉత్సాహంగా గడుపుతారు. ఉద్యోగులకు పైఅధికారుల ఆదరణ. వైద్యులు, పారిశ్రామికవేత్తలకు ఒత్తిడులు తొలగుతాయి. 8,9 తేదీల్లో దుబారా వ్యయం. ఇంటా బయటా చికాకులు. ఆప్తులతో విభేదాలు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆర్థిక పరిస్థితి ఊహించని రీతిలో మెరుగు పడు తుంది. వాహనాలు కొనుగోలు చేస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి. ఉద్యోగులకు కొత్త హోదాలు దక్కే సూచనలు. కళాకారులు, టెక్నాలజీ రంగం వారికి అనుకున్న అవకాశాలు దక్కుతాయి. 9,10 తేదీల్లో దూర ప్రయాణాలు. కొన్ని ఒప్పందాలు వాయిదా. శ్రమ తప్పదు. దుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. అదనపు ఆదాయం సమకూరుతుంది. వ్యాపారాలలో అవరోధాలను పట్టుదలతో అధిగమిస్తారు. స్థిరాస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. ఉద్యోగులకు కొత్త బాధ్యతలు. 12,13 తేదీల్లో మానసిక ఆందోళన. కొన్ని సమస్యలు ఎదురుకావచ్చు. అనారోగ్యం. కాలభైరవాష్టకం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

భూములు కొనుగోలు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగయత్నాలలో అడుగు ముందుకు పడుతుంది. వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది, ఉద్యోగులకు హోదాలు దక్కుతాయి. నాయకులు, కళాకారులకు ప్రయత్నాలు సఫలమవుతాయి. పారిశ్రామికవేత్తల కృషి ఫలిస్తుంది. 13,14 తేదీల్లో ప్రయాణాలలో మార్పులు. విష్ణు సహస్రనామ పారాయణ చేయండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

కొన్ని ఒప్పందాలు కుదుర్చుకుని సమర్థతను చాటుకుంటారు. ఇంటి నిర్మాణాలలో అవాంతరాలు తొలగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు మరింతగా కలసివస్తాయి. ఉద్యోగులకు ఉన్నతస్థితి కలుగుతుంది. పారిశ్రామివేత్తలు, వైద్యులకు విజయాలు వరిస్తాయి. 10,11 తేదీల్లో వృథా ఖర్చులు. ప్రయాణాలలో మార్పులు. ఆరోగ్యం కొంత ఇబ్బందిపెడుతుంది. గణేశుణ్ణి పూజించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

కొన్ని సమస్యలు తీరి ఊరట చెందుతారు. పుణ్య క్షేత్రాలు సందర్శిస్తారు. కొత్త కాంట్రాక్టులు పొందు తారు. నిరుద్యోగులు, విద్యార్థులకు శుభవార్తలు. వ్యాపారాలలో మీదే పైచేయిగా ఉంటుంది. ఉద్యోగు లకు ఒక సమాచారం సంతోషం కలిగిస్తాయి. కళాకారులు, రాజకీయవేత్తలకు విజయాలు చేకూర తాయి. 11,12 తేదీల్లో కుటుంబంలో ఒత్తిడులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ధనవ్యయం. శ్రీరామరక్షా స్తోత్రాలు పఠించండి.

పదరసం-541



ఆధారాలు

అడ్డం

1. మాట... వచనం (3)
3. ప్రయాణమే...వికృతి (3)
6. ఆభరణం (2)
8. చిలుక (2)
9. మహిళకు పర్యాయపదం (3)
11. గడచిన సంవత్సరం (3)
13. మంచికాదు (2)
14. మహాదాత... ప్రహ్లాదుడి మనవడు (2)
15. దూత... (4)
18. త్రాసు.. ఒక రాశి (2)
19. స్వర్గం (2)
20. రంగస్థలమే (2)
21. ఆధారం, అండ (3)
23. సర్పం (3)
25. వృథా చేయడం (3)
27. అంజనం (3)
28. రెండు పక్షాలు (2)
30. రక్షణ, అభయం (3)
31. అమ్మ, తల్లి (3)
33. వర్తకం (3)

నిలువు

1. తమిళనాడులో మురుగన్ క్షేత్రం (3)
2. లవుడి సోదరుడు (3)
4. దక్షిణ దిక్పాలకుడు (3)
5. గౌరీపతి వాహనం (2)
7. ఘటికుడు (4)
10. మూడవ తిథి (3)
12. ఆకలి ఇది ఎరుగదట (2)
13. స్నేహితురాలు (2)
14. సైన్యం... (3)
15. అశ్వత్థం (2)
16. అస్వతంత్రుడు, సేవకుడు (3)
17. అనంతరం (3)
18. వేగంగా వెళ్లేది... గుర్రం (3)
19. గురజాడ వారి ప్రముఖ కథ (4)
22. దర్పం, గర్వం (3)
24. నవనీతం కింద నుంచి (2)
25. అంగడి, కొట్టు (3)
26. చేదు శాకం తిరగబడింది (3)
28. పల్లపు భూమి (3)
29. మేషం, ఆచూకి (2)
30. గాంధారి సోదురుడిలో ఒక వారం (2)
32. ఆంగ్ల క్యాలెండర్‌లో అయిదో నెల (1)

పదరసం - 540 సమాధానాలు



కుడి ఎడమైన 'ఆంధ్ర కింగ్ తాలూకా'

అభిమానులు కష్టాల్లో ఉంటే హీరోలు సాయం చేస్తుండటాన్ని మనం చూస్తుంటాం. కానీ హీరోనే కష్టాల పాలైతే అభిమాని సాయం చేసిన కథతో తెరకెక్కింది 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రం. ఉపేంద్ర, రామ్ పోతినేని హీరో ఫ్యాన్‌గా నటించిన ఈ సినిమాను 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేమ్ మహేశ్ బాబు తెరకెక్కించాడు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి దీన్ని నిర్మించారు. విడుదల పలుమార్లు వాయిదా పడి 'ఆంధ్ర కింగ్ తాలూకా' మొత్తానికి నవంబర్ 27న జనం ముందుకు వచ్చింది.

వాస్తవం మాట్లాడుకోవాలంటే హీరో రామ్ పోతినేనికి సక్సెస్ వచ్చి చాలా కాలమైంది. 'మిస్టర్ బచ్చన్' మూవీతో తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన భాగ్యశ్రీ బోర్సేకు ఆ తర్వాత వచ్చిన 'కింగ్ డమ్', మొన్నటి 'కాంత' సినిమాలు విజయాన్ని అందించలేదు. అలానే కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర సక్సెస్ చూసి కూడా చాలా కాలమైంది. మైత్రీ మూవీ మేకర్స్‌తోనూ విజయలక్ష్మి దోబూచులాడుతోంది. ఇలాంటి సమయంలో వచ్చిన 'ఆంధ్ర కింగ్ తాలూకా' వీరంతా చాలా ఆశలు పెట్టుకున్నారు.

కథ గురించి సింపుల్‌గా చెప్పుకోవాలంటే... సాగర్ (రామ్ పోతినేని) చిన్నప్పటి నుండి హీరో సూర్యకుమార్ (ఉపేంద్ర)కు అభిమాని. సూర్య తెర మీద పోషించిన పాత్రలను తనకు తాను అన్వయించుకుంటూ, తనలోని లోపాలను అధిగమించి ముందుకు సాగుతుంటాడు. సూర్య కుమార్‌ను ఎవరైనా ఏమైనా అంటే చాలు వారితో గొడవ పడిపోతాడు. తన హీరోకు అచ్చి వచ్చిన మహాలక్ష్మీ థియేటర్ ఓనర్ కూతురు మహాలక్ష్మీ (భాగ్యశ్రీ బోర్సే)ని సాగర్ ప్రేమిస్తాడు. అతడిని, అతను ఉండే గోదారి లంక గ్రామాన్ని, అక్కడి మట్టిని అవమానించాడనే కోపంతో మహాలక్ష్మీ తండ్రి (మురళీ శర్మ)కు సాగర్ సవాల్ విసురుతాడు. తన లంక గ్రామంలో మహాలక్ష్మీ పేరుతోనే ఓ కొత్త డీటీఎస్ థియేటర్ కట్టి, అందులో సూర్యకుమార్ నటించిన వందో సినిమాను ప్రదర్శిస్తానని చెబుతాడు.

మరోవైపు వరుస పరాజయాల కారణంగా సూర్యకుమార్ వందో సినిమా మధ్యలో ఆగిపోతుంది. మరి సాగర్ అభిమానించే సూర్య వందో సినిమా పూర్తి చేశాడా? దిగువ మధ్య తరగతికి చెందిన సాగర్ తన లంక గ్రామంలో సినిమా థియేటర్ కట్టాడా? సాగర్ ముక్కు ముఖం కూడా తెలియని సూర్యకుమార్ అతన్ని వెతుక్కుంటూ ఆ లంక గ్రామానికి ఎందుకెళ్లాడు? సాగర్, మహాలక్ష్మి పెళ్ళికి అతను శుభం కార్డు ఎలా వేశాడు? అనేది ఈ సినిమా కథ.

హీరోలు, వారిని పిచ్చిగా అభిమానించే యువకులు కథలతో చాలానే సినిమాలు వచ్చాయి. వాటన్నింటిలో అభిమానుల పిచ్చి అభిమానం, హీరోలు వారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం, చివరకు ఆ అభిమాని నిస్వార్థ ప్రేమకు వారు పొంగిపోవడం నేపథ్యంలోనే ఆ సినిమాలు సాగాయి. కానీ వాటితో పోల్చితే ఇది పూర్తిగా భిన్నమైన కథ. కష్టాల్లో ఉన్న హీరోకు తన ప్రేమను, భవిష్యత్తును పణంగా పెట్టి సహాయం చేయాలనుకునే అభిమాని కథ ఇది. ఒక రకంగా ఇది కుడి ఎడమ అయిన కథ. అయితే వంద సినిమాల్లో నటించిన ఓ స్టార్ హీరోకు వరుసగా ఏడెనిమిది ఫ్లాప్స్ వచ్చే సరికీ ఆయన ఆస్తులన్నీ కరిగిపోయినట్టు, ఉన్న బంగ్లా, కార్లను అమ్ముకోవడానికి అతని ఫాల్స్ ప్రెస్టేజ్ అడ్డం వచ్చినట్టుగా ఇందులో చూపించారు. ఆ పాయింట్ అంత కన్వెన్సింగ్‌గా లేదు. పైగా ఇది పాతికేళ్ల క్రితం కథే అయినా... కేవలం మూడు కోట్లు లేక హీరో జీవితమే తలకిందులై పోయినట్టుగా, అతనికి ఆ మాత్రం సాయం చేసే వారు ఎవరూ లేనట్టుగా చూపించడం కూడా వాస్తవ విరుద్ధంగా ఉంది. ఇక హీరో అభిమాని థియేటర్ కట్టడం కోసం చేసే ప్రయత్నాల్లో భాగంగా కొంతకాలం టూరింగ్ టాకీస్ నడపడం, ఆ తర్వాత గ్రామస్తులతో కలిసి, వారి సాయంతో నదిలోని ఇసుకను అమ్ముతూ కోట్లు గడించడం అనేది కూడా అంతగా ఆకట్టుకునే విషయం కాదు. ఇక అత్యంత కీలకమైన హీరో, అభిమాని కలుసుకునే సన్నివేశాలు సైతం హృదయానికి హత్తుకునేలా దర్శకుడు తీయలేక పోయాడు. అయితే సినిమాలో కొన్ని సన్నివేశాలు, అక్కడక్కడ సంభాషణలు బాగున్నాయి. తన అభిమానిని వెతుక్కుంటూ వెళ్లే క్రమంలో హీరో తనను తాను తెలుసుకోవడం అనేది బాగుంది.

స్టార్ హీరో అభిమాని పాత్రలో రామ్ పోతినేని ఒదిగిపోయాడు. చాలా చక్కగా ఆ పాత్రను చేశాడు. అలానే పల్లెటూరి అమ్మాయిగా భాగ్యశ్రీ బోర్సే సైతం చక్కగా నటించింది. విశాలమైన కళ్లు ఆమెకు గొప్ప అసెట్. స్టార్ హీరో పాత్రలో ఉపేంద్ర బాగా చేశాడు. కానీ ఆయన పాత్ర మీద మరింత ఫోకస్ చేసి ఉండాల్సింది. అతని భార్యగా సింధూ తులానీ, రామ్ తల్లిదండ్రులుగా తులసీ, రావు రమేశ్, హీరోయిన్ తండ్రిగా మురళీ శర్మ బాగా నటించారు. ఇతర ప్రధాన పాత్రలను రాజీవ్ కనకాల, రాహుల్ రామకృష్ణ, రఘుబాబు, శివారెడ్డి, సత్య, నాగమహేశ్, యజుర్వేద్ గుర్రం తదితరులు పోషించారు. రాజ్ మాదిరాజు, అనంత శ్రీరామ్, వడ్లమాని సాయి శ్రీనివాస్, హర్షవర్ధన్, వీటీవీ గణేశ్ అతిథి పాత్రల్లో మెరుపులా మెరిశారు.

'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమా కథకు బాగా కనెక్ట్ అయిన రామ్ ఓ పాటను రాయడమే కాదు, మరో పాటను పాడాడు కూడా. రామ్ రాసిన 'నువ్వుంటే చాలే' పాట చిత్రీకరణ పరంగా బాగుంది. ఇక రామ్ పాడిన పాటను ఫైనల్ ఎడిటింగ్‌లో కథాగమనానికి అడ్డు వస్తోందని తీసేశారు. మరి ఓటీటీ స్ట్రీమింగ్ టైమ్‌లో జత చేస్తారేమో చూడాలి. ఈ మధ్య కాలంలో ఇలా చిత్రీకరించిన పాటలను తొలగించడం సర్వ సాధారణం అయిపోయింది. దానివల్ల నిర్మాతలకు వచ్చే నష్టం గురించి దర్శకులు ఆలోచించక పోవడం దారుణం. నిర్మాతలు నవీన్, రవిశంకర్ కథను నమ్మి బాగానే ఖర్చు పెట్టినా, ఫలితం ఆశించిన స్థాయిలో లేదు. సినిమా నేపథ్యంలో వచ్చిన సినిమాలు తెలుగు ప్రేక్షకులు పెద్దగా ఆదరించిన దాఖలాలు ఇంతవరకు లేవు. ఇది కూడా ఆ కేటగిరిలోకి చేరిపోయే సినిమానే!

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.300/-



వెల : ₹.100/-



వెల : ₹.400/-

వెల : ₹.300/-



వెల : ₹.60/-



వెల : ₹.250/-



వెల : ₹.50/-



వెల : ₹.200/-



వెల : ₹.45/-



వెల : ₹.500/-



వెల : ₹.899/-



వెల:₹.350/-



వెల :₹.450/-



వెల : ₹.500/-



వెల : ₹.125/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 08

MITS MADANAPALLE

MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

DEEMED TO BE UNIVERSITY

(under section 3 of UGC Act, 1956 by Govt. of India - MoE)

CELEBRATING 27 Years ACADEMIC EXCELLENCE

www.mits.ac.in

Madanapalle-517325, Annamayya Dist., Andhra Pradesh, India.

Estd: 1998

AICTE Approved INSTITUTE

NBA NATIONAL BOARD OF ACCREDITATION CIVIL, CSE, CST, ECE, EEE, MECH, MBA & MCA

nirf MITS ranked in the band 201-300 - NIRF 2025

ज्ञान-विज्ञान विमुक्तये UGC 2(f) & 12 (B)

Accredited By NAAC A+ Grade

TÜV SÜD ISO 21001: 2018 Certified

COURSES OFFERED

UG Programs

B.Tech - Civil Engineering (CIV)
B.Tech - Computer Science & Engineering (CSE)
B.Tech - Computer Science & Engineering (Artificial Intelligence)
B.Tech - Computer Science & Engineering (AI & ML)
B.Tech - Computer Science & Engineering (Data Science)
B.Tech - Computer Science & Engineering (Cyber Security)
B.Tech - Electronics & Communication Engineering (ECE)
B.Tech - Electrical & Electronics Engineering (EEE)
B.Tech - Mechanical Engineering (MEC)

PG Programs

M.Tech-Computer Science & Engineering
M.Tech-VLSI Design & Embedded Systems

Master of Business Administration (MBA) (Eligibility: 10+2+3/4)

Master of Computer Applications (MCA) (Eligibility: 10+2+3)

MoUs with Foreign Universities

European Universities: University of Applied Sciences Upper Austria; Brno University of Technology

Japan Universities: AIZU The University of Aizu; 一関工業高等専門学校; 岩手県立大学 Iwate Prefectural University

South Korea Universities: 부산대학교 Pusan National University; KMU 국민대학교 Kookmin University

Taiwan Universities: 靜宜大學 Providence University; 亞洲大學 Asia University

US Universities: BGSU Bowling Green State University

The Journey So far

- "Rated as 'GOLD' Category by AICTE - CII Survey of Industry - Linked Technical Institutes."
- "206+ faculty members with PhDs from foreign universities and Indian premier Institutes."
- "Most of the faculty members have industry experience."
- "Graded as 'AAAA' by Careers 360."
- "MoUs with industries for Academic and Scientific Collaboration."
- "State-of-the-art Learning Management System through Moodle."
- "MOOCs aligned with Curriculum."
- "Siemens "Technical Skill Development Institution" sanctioned by Govt. of AP."
- "Foreign Language Training by experts in Japanese, German, French & Spanish."
- "Consistently achieving "AAA" Grade from NPTEL during the years 2015, 2016, 2017, 2018, 2019, 2022, 2023, 2024 & 2025 for the academic excellence."
- "Member in several professional bodies like IEEE, ISTE, CII, IUCEE, AIMA etc.,"
- "MITS is a Cambridge exams Preparation center."
- "DST-funded" incubation centre for startups under Section 8 of the Companies Act, 2013."
- "60 Students selected from MITS for "UIF Program" of Stanford University, USA."
- "Exemplary assistance to students to receive scholarship grants from various government and private authorities."
- "2,345 SCI/Scopus reputed research Publications."
- "Total Patents: 212, Published: 139, Granted:73, Copyright :06, Trademark: 03."

Dr. N. Vijaya Bhaskar Choudary
Founder & Chancellor

Follow Us:

2962 Placement Offers

CAMPUS PLACEMENTS
2023 - 24 & 2024 - 25 Passed Out Batch

2124 Students Placed Till Date....

accenture Cognizant TCS TATA CONSULTANCY SERVICES LTIMindtree FinBox KEWAUNEE wipro Infosys YASH SBI general Broadridge Tech Mahindra HEXAWARE ZEN Capsitech IBM KnQwledge Lens AKKODiS Vingsfire Deloitte. JLL LUMEN Regami solutions recruit crm arth Zoho Infobell WILEY EDGE UTS MC Technologies Pvt. Ltd PEOPLE TECH GROUP

For Admissions Contact:
+91 8712655132, +91 8712655134, +91 8712655138, +91 9100601116

Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01